RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 05.04.2025 | సంపుటి : 11 సంచిక : 256 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698

రేషన్‌కార్డు చాలు

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులపై బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు క్లారిటీ

హైదరాబాద్(జనంసాక్షి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు తెలిపారు. దరఖాస్తు ముద్రణ కాపీలను ఎంపీడీవో కార్యాలయాల్లో ఇవ్వాలన్నారు. ఈ పథకానికి

మిగతా 2లో..

తెలంగాణ గ్రూప్ 1 నియామకాలకు లైన్‌క్లియర్

జీవో 29పై సవాల్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం

న్యూఢిల్లీ(జనంసాక్షి):తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగినట్లైంది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది.

ఉత్తమ విద్యావిధానం అమలు చేస్తాం

నూతన పాలసీ ఏర్పాటు చేయండి
క్షేత్రస్థాయి పరిశీలన చేసి రూపొందించండి

తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి

మేధావులు, అధికారులు, ఎన్జీవోలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారింది. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.

మిగతా 2లో..

బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డా. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆ యన చేసిన సేవలు చిరస్మరణీయమని

మిగతా 2లో..

సన్నబియ్యం పంపిణీలో తేడావస్తే జాగ్రత్త!

సహించేదిలేదు : మంత్రి ఉత్తమ్

పథకానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది

రేషన్ షాపులకు రవాణా వేగవంతం చేయాలని ఆదేశం

శ్రీరామనవమి రోజు భద్రాచలంలో ఓ లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భోజనం చేస్తారని వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పేదలను ఆదుకునేలా దీనిని ప్రవేశపెట్టామని అన్నారు. ఏర్పాట్లం కూడా ఇలాంటి నినర్ణయం తీసుకోలేదన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు లబ్ధి పొందనున్నట్లు- తెలిపారు. కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సన్నబియ్యం పంపిణీపై సమీక్షించారు. లబ్ధిదారుల ఇళ్లల్లో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలన్నారు. శ్రీరామనవమి భద్రాచలంలో ఓ లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భో జనం చేయనున్నట్లు- తెలిపారు. పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండొద్దని, తేడా జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులంతా రేషన్ దుకాణాలను సందర్శించాలని కోరారు. రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా చేస్తున్నామని,

మిగతా 2లో..

జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

గతంలో ఇలాంటి ఘటనలు చూడలేదు: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన

మిగతా 2లో..

కంచ గచ్చిబౌలి భూవివాదంపై మంత్రుల కమిటీ భేటీ

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సమస్య పరిష్కారం దిశగా కార్యాచరణ

రెండు రోజుల్లో విద్యార్థి, పౌర సంఘాలు, పర్యావరణవేత్తలతో సమావేశం

హైదరాబాద్(జనంసాక్షి):హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్

మిగతా 2లో..



మావోయిస్టులతో చర్చలు జరపండి

కేంద్రప్రభుత్వానికి జస్టిస్ చంద్రకుమార్ వినతి

హైదరాబాద్(జనంసాక్షి): కేంద్రప్రభుత్వంతో మావోస్టులు చర్చలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో వారితో శాంతి చర్చలు జరపాలని కేంద్రప్రభుత్వానికి జస్టిస్ చంద్రకుమార్ విన్నవించారు. ఆయన మాట్లాడుతూ చర్చలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తే మావోయిస్టు పార్టీ చర్చలకు సంసిద్ధత వ్యక్తం చేయడం పట్ల శాంతి-చర్చల కమిటీ హర్షం వ్యక్తం చేసిందన్నారు మార్చి 24 న జరిపిన శాంతి చర్చల కమిటీ రౌండ్ టేబుల్ నుంచి మధ్య భారతంలో జరుగుతున్న మానవ హాననంను ఆపడానికి కేంద్ర ప్రభుత్వం భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) శాంతి కోసం ఇరు పక్షాలు వెంటనే సాయుధ ఘర్షణకు వెంటనే ఆపి కాల్పుల విరమణ ప్రకటించాలని శాంతి చర్చల కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ(మావోయిస్టు) సానుకూలంగా తమ చొరవను ఆహ్వానిస్తూ చర్చలకు సంసిద్ధత వ్యక్తం చేసినందుకు ఇది ఒక మంచి పరిణామంగా ప్రజలకు శాంతి లబించే దిశగా ఒక అడుగు ముందు పడినట్టు పీస్‌డైలాగ్ కమిటీ(శాంతి-చర్చల కమిటీ) భావిస్తోందన్నారు. ఈ అంశం పై మావోయిస్టు పార్టీ స్పష్టంగా పత్రికా ముఖంగా వారి కేంద్ర కమిటీ స్పష్టంగా ముందుకు వచ్చినందున వల్ల మేం రౌండ్ టేబుల్ సమావేశం నుంచి సూచించి నట్టుగా చర్చలకు అనువైన వాతావరణం ఏర్పరచడం కోసం ప్రధానంగా మధ్య

మిగతా 2లో..

వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టులో సవాల్

ఇందులో నిబంధనలు ముస్లిం సమాజ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఉన్నాయి

కాంగ్రెస్, ఎంఐఎం పిటిషన్

బిల్లుపై పలు నగరాల్లో ముస్లింల నిరసనలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన వక్ఫ్ (సవరణ) బిల్లు-2025పై కాంగ్రెస్, ఎంఐఎం సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటు అంశాన్ని సర్వోన్నత న్యాయస్థానంలో అసదుద్దీన్ సవాల్ చేశారు. ఈ బిల్లులో నిబంధనలు ముస్లిం సమాజ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఉన్నాయని

మిగతా 2లో..

ముగిసిన లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు

గందరగోళాల నడుమ 16 బిల్లులకు ఆమోదం

స్పీకర్ ఓం బిర్లా ప్రకటన

వార్త 2లో

'యాదాద్రి' భూ నిర్వాసితులకు టీఎస్ జెన్‌కోలో ఉద్యోగాలు

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి): ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత పోరాటం చేసిందని, వారి ఆశలను నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 53 వేల మందికి నియామకపత్రాలు ఇచ్చిందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలోని 112 మంది భూ నిర్వాసితులకు టీఎస్ జెన్‌కో ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించింది. సంబంధిత నియామక పత్రాలను మాదాపూర్ సైబర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో భట్టి విక్రమార్క అందజేశారు. దామచర్ల మండలం వీర్లపాలెంకు చెందిన 112 మందికి జూనియర్ అసిస్టెంట్లు, ప్లాంట్ అటెండర్లు, ఆఫీస్ సబార్డినేట్ల ఉద్యోగాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలిస్తామని గత ప్రభుత్వ నేతలు చెప్పారని, భూ నిర్వాసితులు వృద్ధులై పోయారు కానీ, ఉద్యోగాలివ్వలేదని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అలా జరగకుండా భూమి కోల్పోయిన వారికి వెంటనే ఉపాధి కల్పిస్తున్నామన్నారు.''ప్రభుత్వ

మిగతా 2లో..

బిమ్‌స్టెక్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటుచేయాలి

బిమ్‌స్టెక్ సదస్సులో ప్రధాని మోదీ ప్రతిపాదన

బ్యాంకాక్(జనంసాక్షి):బిమ్‌స్టెక్ సదస్సు కోసం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ కీలక ప్రతిపాదన చేశారు. ఈ దేశాల మధ్య చెల్లింపు వ్యవస్థలతో యూపీఐ అనుసంధానం కోసం పిలుపునిచ్చారు. ఈ చర్యతో సభ్యదేశాల మధ్య వ్యాపారం, వాణిజ్యం, పర్యటకం వృద్ధి చెందుతాయని వ్యాఖ్యానించారు. అలాగే బిమ్‌స్టెక్

మిగతా 9లో..

అక్రమ వలసలను నియంత్రించండి

యూనస్‌కు ప్రధాని మోదీ సూచన

వార్త 2లో

మొదలైన వాణిజ్య యుద్ధం

ట్రంప్ టారీఫ్‌లపై చైనా ప్రతిచర్య
అమెరికాపై 34 % సుంకాలు విధింపు
10నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటన

బీజింగ్(జనంసాక్షి):అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో తాము ఏమాత్రం తగ్గేదే లేదని చైనా బలమైన సంకేతాలు పంపింది. తాజాగా వాషింగ్టన్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం టారిఫ్‌లను విధిస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై ఇది వర్తిస్తుందని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఏప్రిల్ 10వ తేదీ ఇది అమల్లోకి రానున్నట్లు చెప్పింది. వాషింగ్టన్ చర్యలు అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు విరుద్ధమని ఆరోపించింది. ఏకపక్షంగా ఆర్థిక బెదిరింపులకు పాల్పడుతోందని వెల్లడించింది."చైనాలోని టారిఫ్ చట్టం, కస్టమ్స్ చట్టం, విదేశీ వ్యాపార చట్టం, అంతర్జాతీయ వాణిజ్య నిబంధనల ప్రకారం స్టేట్ కౌన్సిల్ ఆమోదంతో అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై ఏప్రిల్ 10 మొదలు అదనపు సుంకాలు విధిస్తున్నాం" అని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఈ కొత్త నిర్ణయంతో ప్రస్తుతం అమెరికా నుంచి దిగుమతులపై ఉన్న పన్నులకు అదనంగా ఈ టారిఫ్‌లు కూడా విధించనున్నారు. కానీ, ఇప్పటికే అమల్లో ఉన్న పన్ను, ఇతర మినహాయింపు పాలసీలు కూడా కొనసాగనున్నాయి. మార్గం మధ్యలో ఉన్న సరకులు మే 13లోపు చేరుకొంటే.. వాటికి మాత్రం మినహాయింపు లభించనుంది.నిన్న ట్రంప్ 34శాతం అదనపు సుంకాలను విధించడంపై బీజింగ్ తీవ్రంగా స్పందించింది. తాము తగిన విధంగా ప్రతిస్పందిస్తామని పేర్కొంది. చైనా నుంచి అమెరికాకు ఏటా సుమారు 438 బిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి అవుతుంటాయి.ఇక అమెరికాతో వాణిజ్య చర్చలపై చైనా స్పందిస్తూ.. తాము వాణిజ్య ఆందోళనలపై

మిగతా 2లో..

హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

రజతోత్సవ సభ ఏర్పాటు కార్యక్రమాలపై దిశానిర్దేశం

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు

మిగతా 2లో..

దిగ్గజ బాలీవుడ్ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ కన్నుమూత

సంతాపం తెలిపిన మోడీ

సినీ, రాజకీయ ప్రముఖుల నివాళి

ముంబై(జనంసాక్షి): మరోతరం అంతరించింది. ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో దేశభక్తిని చాటిన దిగ్గజ బాలీవుడ్ నటుడు, డైరెక్టర్ మనోజ్‌కుమార్(87) కన్నుమూశారు. ఆరోగ్య సమస్యలు, వయోభారంతో ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ ఆస్పత్రిలో

మిగతా 2లో..



జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
05.04.2025

మావోయిస్టులతో చర్చలు జరపండి

భారతంలో, మొత్తం దేశంలో ఎక్కడైన ఎన్‌కౌంటర్లను, గాలింపు చర్యలను నిలిపివేస్తామని భారత కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా స్పష్టంగా ప్రకటించాలని జస్టిస్ చంద్రకుమార్ కోరారు

వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టులో సవాల్

పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందని, ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని కాంగ్రెస్ ఎంపీ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.కాగా వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన నేపథ్యంలో కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లలోని పలు చోట్ల ముస్లింలు నిరసనలు తెలిపారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ఆందోళనకు దిగారు. తమిళనాడులో సినీనటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం పార్టీ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. దీంతో చెన్నై, కోయంబత్తూర్ వంటి ప్రధాన నగరాల్లో టీవీకే కార్యకర్తలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఇదిలా ఉండగా.. శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా చూసేందుకు దిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. పారామిలటరీ బలగాలతో కలిసి శుక్రవారం జామియానగర్, జామియా మిలియా ఇస్లామియాతో పాటు నగరంలోని పలు సున్నితమైన ప్రాంతాల్లో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. పలుచోట్ల పరిస్థితిని సమీక్షించేందుకు డ్రోన్‌లను సైతం రంగంలోకి దించారు.

మొదలైన వాణిజ్య యుద్ధం

వాషింగ్టన్‌తో టచ్‌లో ఉన్నామని చెప్పారు. సమ హోదాలో చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకొంటామని బీజింగ్ వెల్లడించింది.''చైనా సహా పలు దేశాలపై అమెరికా పరస్పర సుంకాలను విధించింది. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. అంతేకాదు.. నిబంధనల ఆధారంగా పనిచేసే బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పట్టించుకోలేదు. మా ప్రయోజనాలను రక్షించుకొనేందుకు స్పందించే హక్కు మాకుంది" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు.ఆసియాన్, ఐరోపా సమాఖ్యల తర్వాత అత్యధికంగా చైనా వస్తువులు అమెరికాకే ఎగుమతి అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2024లో అమెరికా–చైనాల మొత్తం వాణిజ్యం విలువ 582.4 బిలియన్ డాలర్లు. అమెరికా నుంచి చైనా దిగుమతి చేసుకొనే వస్తువుల విలువ 143.5 బిలియన్ డాలర్లుగా ఉంది.

'యాదాద్రి' భూ నిర్వాసితులకు

టీఎస్ జెన్‌కోలో ఉద్యోగాలు

ఉద్యో గాలు పొందలేని వారికి ఉపాధి కల్పించే కార్యక్రమం చేపట్టాం. రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పించనున్నాం. ఈ పథకానికి రూ.9 వేల కోట్లు కేటాయించాం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు చేసుకున్నాం. రాజీవ్‌గాంధీ సూచన మేరకు హైటెక్ సిటీకి నేదురమల్లి జనార్దన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రాజీవ్ గాంధీ కృషితో నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోంది. ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాట య్యేలా కృషి చేస్తాం. హైదరాబాద్‌ను విస్తరిస్తే.. మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఉపాధి కూడా పెరుగుతుంది" అని భట్టి విక్రమార్క తెలిపారు.

హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్టు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.

దిగ్గజ బాలీవుడ్ నటుడు, దర్శకుడు

మనోజ్ కుమార్ కన్నుమూత

చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఉపకార్, రోటీ కపడా ఔర్ మకాన్, జై హింద్ సినిమాలకు మనోజ్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఆయన ఎక్కువగా దేశభక్తి చిత్రాలను రూపొందించారు. మనోజ్ కుమార్‌కు భరత్ కుమార్‌గాను చిత్ర పరిశ్రమలో పేరుంది. తన విలక్షణ నటన, దర్శకత్వంతో బాలీవుడ్ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. మనోజ్‌కుమార్ మృతితో భారతీయ సినిమా ఒక యుగాన్ని కోల్పోయిందని పలువురు సినీ ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేశారు. మనోజ్ కుమార్ పూర్తి పేరు హరికృష్ణ గిరి గోస్వామి. 1937 జులై 24వ తేదీన బ్రిటిష్ ఇండియాలోని ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న అబాటాబాద్‌లో జన్మించారు. 1947లో దేశ విభజన సమయంలో ఆయన కుటుంబం భారతదేశానికి వలస వచ్చింది. 1992లో భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. 2016లో ఆయనకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చింది, ఇది భారతీయ సినిమాకు అత్యున్నత పురస్కారం. మనోజ్ కుమార్ దేశభక్తి చిత్రాల ద్వారా యువతలో జాతీయ భావాన్ని పెంపొందించారు. మనోజ్ కుమార్‌ది చిరస్థాయిగా గుర్తుండిపోయే వ్యక్తిత్వం. 1999లో నటనకు ఆయన వీడ్కోలు పలికారు. మనోజ్ కుమార్ చిత్రాలు ఈనాటి యువతలోనూ ప్రభావాన్ని చూపిస్తున్నాయి . మనోజ్ కుమార్ సినిమాలు సందేశాలు, దేశ ప్రేమ, స్ఫూర్తితో వచ్చాయి. ఈ చిత్రాలు ఎన్నో తరాలను ఆకట్టుకున్నాయి. ఆయన అభిమానులు, సినీ ప్రియులు ముంబైలోని ఆయన నివాసం వద్దకు చేరుకుని చివరి వీడ్కోలు పలుకుతున్నారు. మనోజ్ కుమార్ మృతి చెందారనే వార్త తెలిసిన వెంటనే బాలీవుడ్‌తో పాటు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో స్పందించారు. మనోజ్ కుమార్ మృతి దేశానికి చాలా నష్టమని అన్నారు. ఆయన చిత్రాలు భారతీయ విలువలను, సంస్కృతిని ప్రపంచానికి చాటాయని కొనియాడారు. మనోజ్ కుమార్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. నటుడు అక్షయ్ కుమార్ మనోజ్ కుమార్ తనకు దేశభక్తి చిత్రాల్లో స్ఫూర్తి అని.. ఆయన వారసత్వం ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

ఈనెల 23న పోలింగ్..25 ఫలితాలు

హైదరాబాద్(జనంసాక్షి):హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

ఉత్తమ విద్యావిధానం అమలుచేస్తాం

విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతోపాటు–, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరిగేలా ఈ పాలసీ ఉండాలన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాల్రు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ పలు కీలక సూచనలు చేశారు. విద్యా వ్యవస్థలో 1960 నుంచి చోటు– చేసుకున్న మార్పులు ఏవిధంగా నష్టం కలిగించాయో వివరించారు. బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు.

కంచ గచ్చిబౌలి భూవివాదంపై మంత్రుల కమిటీ భేటీ

ండ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఏస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఏస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఏస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఏస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండీఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఏస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఏస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది.

బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని బాబూజీ సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. పేదరికంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. జాతీయోద్యమంలో పాల్గొన్న బాబూజీ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో మంత్రిగా సేవలు అందించారని.. కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్నతికి పాటుపడ్డారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. బాబూజీ స్ఫూర్తితో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే ప్రజా ప్రభుత్వం కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణను అమలు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు.

రేషన్‌కార్డు చాలు

రేషన్ కార్డు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేనివారు ఆదాయ ధ్రువీకరణపత్రం జతచేయాలని అన్నారు. ఈ పథకంపై ఉన్న వివిధ సందేహాలను నివృత్తి చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాయితీ రుణాల పథకం నాలుగు కేటగిరీలుగా ఉన్నట్లు చెప్పారు.రూ.50 వేల స్కీమ్‌కు ప్రభుత్వం వందశాతం రాయితీ ఇవ్వగా.. రూ.లక్ష స్కీమ్‌కు 90శాతం రాయితీ ఇస్తుందని చెప్పారు. వివిధ జిల్లాల నుంచి ప్రజలు ఫోన్ చేసి.. తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ముగిసిన లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):లోక్‌సభలో బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. సభను నిరవధికంగా వాయిదా వేసినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. జనవరి 31 నుంచి శుక్రవారం వరకు జరిగిన సమావేశాల్లో మొత్తం 16 బిల్లులను ఆమోదించినట్లు ఆయన తెలిపారు. వక్ఫ్(సవరణ) బిల్లు– 2025తో సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు భాజపా ప్రయత్నిస్తోందంటూ కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ చేసిన విమర్శలపై దుమారం రేగింది. ఇవాళ ఉదయం సభ ప్రారంభమైన వెంటనే ప్రజాస్వామ్యంపై సోనియా చేసిన వ్యాఖ్యలకుగానూ క్షమాపణ చెప్పాలని అధికారపక్ష నాయకులు డిమాండ్ చేశారు.గందరగోళ పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో తొలుత సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం తిరిగి ప్రారంభమైన వెంటనే స్పీకర్ ఓం బిర్లా బడ్జెట్ సమావేశాల ముగింపు ప్రసంగాన్ని చదివి వినిపించారు. సభను నిరవధికంగా వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో సభ ఉత్పాదకత 118 శాతం కంటే ఎక్కువ ఉందన్నారు. స్పీకర్ ప్రసంగ సమయంలోనూ ప్రతిపక్షనేతలు ఆందోళన కొనసాగించారు.ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని సభలో మాట్లాడనివ్వకుండా వివక్షచూపించారంటూ నినాదాలు చేశారు. ఎలాంటి చర్చ చేపట్టకుండానే బలవంతంగా వక్ఫ్ బిల్లుకు ఆమోదం తెలిపారని విమర్శించారు. వివిధ శాఖలకు సంబంధించిన గ్రాంట్లు, ఆర్థిక బిల్లులు కూడా లోక్‌సభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో బడ్జెట్ ప్రక్రియ ముగినట్లు సభాపతి ప్రకటించారు.

జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు..

సయోధ్యకు ముందుకొచ్చిన దేశాలపై సుంకాలపై చర్చకు సిద్ధం

వారి టారిఫ్‌లలో మార్పులపై ఆలోచిస్తాం : ట్రంప్

వాషింగ్టన్(జనంసాక్షి):అంచనాలకు మించి ప్రపంచవ్యాప్తంగా భారత్ సహా పలు దేశాలపై సుంకాల మోత మోగించి వాణిజ్య యుద్ధానికి తెరలేపారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దీనివల్ల ఆర్థికవ్యవస్థకు పెద్ద దెబ్బేనని, మాంద్యం కూడా తప్పదేమోనని పలు దేశాలు ధ్వజమెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో తాజాగా ట్రంప్ దీనిపై కీలక వ్యాఖ్యలు చేశారు. సుంకాలపై చర్చకు తాను సిద్ధమేనని సంకేతాలిచ్చారు. "అమెరికా నుంచి ఇతర దేశాలు వసూలు చేస్తున్న దాని ఆధారంగానే మేం కూడా వారిపై టారిఫ్‌లు విధించాం. ఇదంతా పరస్పర చర్యే. ఇప్పుడు ఈ సుంకాలు అమల్లోకి రాగానే.. చాలా దేశాలు మా గురించి ఆలోచించడం మొదలుపెట్టాయి. మేం చేసిన పనిలో అద్భుతమైన విషయం ఇదే. మా నిర్ణయంతో అమెరికా మళ్లీ చోదక స్థానంలోకి వస్తుంది. ఇప్పుడు ఇందులోని చాలా దేశాలు మాకోసం ఏదైనా చేస్తామని అంటున్నాయి. అలా ఏ దేశమైనా ముందుకొచ్చి మాకు అద్భుతమైన ఆఫర్ ఇస్తే.. వారితో సుంకాలపై చర్చించేందుకు సిద్ధమే" అని ట్రంప్ వెల్లడించారు. అయితే ట్రంప్ ప్రకటన.. ఆయన పాలకవర్గం చేస్తున్న వ్యాఖ్యలకు భిన్నంగా ఉండటం గమనార్హం. సుంకాల విషయంలో ఏ దేశాలతోనూ అధ్యక్షుడు డీల్ కుదుర్చుకునే అవకాశం లేదని అమెరికా వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్, ట్రంప్ సన్నిహితుడు పీటర్ నవరో అన్నారు. ఇప్పుడే తాను చర్చలకు సుముఖంగానే ఉన్నట్లు అధ్యక్షుడు చెప్పడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికాకు దిగుమతయ్యే ప్రతి వస్తువుపైనా కనిష్ఠంగా 10% నుంచి గరిష్ఠంగా 49శాతందాకా సుంకాలను విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

సన్నబియ్యం పంపిణీలో తేడావస్తే జాగ్రత్త!

నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని రూ.40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి తెలిపారు.మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలోని 578 రేషన్ దుకాణాలకు 5571.80 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరాకు గాను, 5,527.04 (99.2%) మెట్రిక్ టన్నుల సన్న బియ్యం జిల్లాలోని చౌక ధరల దుకాణాలకు సరఫరా చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపంపిణీ నిరుపేద లబ్దిదారుని ఇంటిలో భోజనం చేయడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజాపంపిణీ ద్వారా పంప

ఫార్మాసిటీ రైతుల భూములపైకి వెళ్లొద్దు

- రైతు పోరాటాలకు మద్దతు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : ఫార్మాసిటీ రైతుల భూములపైకి వెళ్లొద్దని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మేడిపల్లి తదితర గ్రామాల్లోని దాదాపు 800 మంది రైతులు 2000 ఎకరాల భూములను ఫార్మాసిటీకి ఇవ్వబోమని సుప్రీంకోర్టును ఆశ్రయించారని, కోర్టు కూడా రైతులకు అనుకూలంగానే తీర్పునిచ్చిందని తెలిపారు. అయినా గురువారం వందలాది మంది పోలీసులు, రెవెన్యూ అధికారులు ఈ భూముల్లోకి ప్రవేశించి బలవంతంగా కంచె వేసి, అడ్డుకున్న రైతులను అరెస్టు చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, రైతుల పోరాటాలకు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఫార్మాసిటీ కోసం భూమి కోల్పోయిన రైతులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని, రైతుల సమస్యలు పరిష్కరించకుండా, రైతులతో చర్చించలేదని, కోట్ల రూపాయలు విలువ చేసే ఈ భూములకు ఎకరాకు కేవలం రు. 8లక్షల నుండి 16 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నదని తెలిపారు. ఈ భూములన్ని రైతుల నుంచి లాక్కుని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే పనికి పూనుకున్నదని, ఎకరాకు 120 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని నమ్మించి కేవలం పట్టాలిచ్చి, నేటికీ స్థలాలు చూపించలేదని, పరిహారం పెంచాలని, ఇంటి స్థలాలు వెంటనే చూపాలని బాధితులు ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. ఫార్మాసిటీని రద్దుచేసి, సేకరించిన భూములను కూడా తిరిగి రైతులకే ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీనిచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ భూములను మళ్ళీ లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని, అయినా ఈ భూములను గుంజుకోవడానికి రికార్డుల్లో రైతుల పేర్లు లేకుండా చేసి, వారికి ఎలాంటి రాయితీలు రాకుండా, వారి భూములను అమ్ముకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నదని తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం ఇదే పద్ధతిలో నియంతృత్వ ధోరణికి పూనుకుంటే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

త్వరలో వైద్యారోగ్య శాఖలో నూతన పాలసీ

- రహదారులపై ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తాం
- రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం
- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నర్సాపూర్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : త్వరలో వైద్యారోగ్య శాఖలో నూతన పాలసీని తీసుకురాబోతున్నట్టు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్లో శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తామని ఆయన అన్నారు రాష్ట్ర వైద్య ఆరోగ్యంలో నూతన పాలసీని తీసుకొస్తామని రహదారుల పై ప్రతి 35 నుంచి 40 కిలోమీటర్ల దూరం లోపు ట్రామా కేంద్రాలను నెలకొల్పుతామని రాష్ట్రంలో 7500 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో అంబులెన్స్ ను ఏర్పాటు చేసే విధంగా ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది మార్పును కోరుకుంటూ తెలంగాణ సమాజానికి జవాబిదారీ తనంతో సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు రాజకీయాల్లో గెలుపు ఓటములతోపాటు క్యారెక్టర్ కూడా ముఖ్యమేనని ఆయన అన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు విమర్శలు సహజమేనని మన క్యారెక్టర్ మాత్రం చివరి స్థాయిగా నిలిచిపోతుందన్నారు. గెలుపోటములు సహజం మన ప్రాంతం మన గ్రామం అభివృద్ధి పథంలో నడవాలంటే అందరి సమన్వయంతో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం చాలా అవసరం అన్నారు. బాలికలు నైపుణ్యం అభివృద్ధి చెంది మహిళా సాధికారత సాధించాలన్నారు. మహిళ సాధికారతే ధ్యేయంగా బాలిక విద్యను ప్రోత్సహిస్తూ తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ ఉన్నత చదువులు చదువుకొని స్వతహాగా బ్రతికే విధంగా బాలికలను తీర్చిదిద్దాలన్నారు రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క విద్యార్థి విద్యావంతులు కావాలని ఆయన గుర్తు చేశారు అదేవిధంగా నర్సాపూర్ కు ట్రామా సిటీ స్కూల్ సెంటర్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను త్వరలో ప్రారంభిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేద బిడ్డలకు అండగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సన్నబియ్యం అందిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నాగేష్ ఆర్డీవో మైపాల్ తహసిల్దార్ శ్రీనివాస్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి పిఎసిఎస్ చైర్మన్లు వెంకటరామిరెడ్డి మాచునూరి రాజు యాదవ్ బిఆర్ఎస్ నాయకులు చంద్ర గౌడ్, నయీముద్దీన్, సత్యం గౌడ్, మన్సూర్ హైమాద్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గడ్డం వినోద్‌పై
అసత్య ప్రచారం

- వ్యక్తిపై కేసు

బెల్లంపల్లి, ఏప్రిల్ 4, (జనంసాక్షి) : బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తాళ్ల గురిజాల ఎస్సై రమేష్ తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గం పొలిటికల్ వాట్సాప్ గ్రూపులో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు డబుల్ బెడ్రూమ్ ఇండ్ల ముందు ఉన్న ఖాళీ స్థలం కబ్జా చేస్తున్నారని అసత్య ప్రచారం చేసిన బెల్లంపల్లి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నూనెటి సత్యనారాయణపై బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచర్ల మల్లయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. అసత్య ప్రచారం చేసి ప్రజా శాంతికి భంగం కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మెమోరాండంలో ప్రధాన అంశాలు మిస్?

(ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి)

అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ కొత్త ఆఫీస్ బేరర్లతో కలిసి లక్ష్మా రెడ్డి కోల్ ఇండియా చైర్మన్ మరియు బొగ్గు శాఖ కార్యదర్శిని కలిశారు. బొగ్గు రంగానికి చెందిన ఈ ఇద్దరు ఉన్నతాధికారులకు ఒక మెమోరాండం కూడా సమర్పించారు. ఆశ్చర్యకరంగా, ఈ మెమోరాండంలో ప్రస్తుతం ప్రతిధ్వనిస్తున్న కొన్ని మండుతున్న సమస్యలు లేవు. 9.4.0 గురించి బొగ్గు శాఖ మంత్రి. శాశ్వతంగా వైకల్యం ఉన్న ఉద్యోగిపై ఆధారపడిన వారికి ఉపాధి కల్పించడానికి వేజ్ బోర్డ్ ఒప్పందం సెక్షన్ 9.4.0ని తిరిగి అమలు చేయడం సాధ్యం కాదని అప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ లేఖకు కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. బొగ్గు శాఖ మంత్రి ప్రకారం, యూనియన్ దీనిపై ఏకీభవిస్తోంది. మరోవైపు, మార్చి 28న, న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, పని చేయలేని కార్మికుల కుటుంబాలు 9.4.0ని తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు.ఇటీవల, బి ఎం ఎస్ బొగ్గు ఇంచార్జ్ రెడ్డి కోర్బా పర్యటనలో., మీడియాతో మాట్లాడుతూ, గనుల ప్రైవేటీకరణ కార్మికుల ప్రయోజనాలకు ముప్పుగా ఉందని ఆయన నొక్కి చెప్పారు.బొగ్గు కార్యదర్శితో జరిగిన సమావేశంలో బొగ్గు విశ్రాంత కార్మికులకు, గ్రాట్యుటీ చెల్లింపు జనవరి 1,2017 నుంచి అమలు,దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సీఎంపిఎఫ్ పెట్టుబడుల కుంభకోణం పెన్షన్ సవరణ వంటి తీవ్రమైన అంశాలను కూడా మెమోరాండంలో చేర్చలేదు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం బట్టబయలు

- డీలిమిటేషన్ పేరుతో ఒక్కటయ్యారు.. వక్ఫ్ బోర్డు బిల్లుపై వ్యతిరేకంగా ఓటేశారు
- మజ్లిస్‌ను గెలిపించేందుకు రెండు పార్టీలు పోటీకి దూరమమయ్యాయి
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయంటూ భారతీయ జనతా పార్టీ చేస్తున్న ఆరోపణలు నిజమేనని తేలిపోయిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఆ రెండు పార్టీల మధ్య ఫెవికాల్ బంధం కొనసాగుతోందని, డీలిమిటేషన్ పేరుతో మొన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని, త్వరలో తెలంగాణలో కలిసే బహిరంగ సభను నిర్వహించబోతున్నాయని, ఈ బహిరంగ సభ ఏర్పాట్లు రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, ఎవరిని పిలవాలో కలిసే డిసైడ్ చేస్తున్నాయని, పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై నిర్వహించిన ఓటింగ్ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశాయని తెలిపారు. జీహెచ్ఎంసీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్‌కు చివరి రోజు అయినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నిలబెట్టకుండా మజ్లిస్ అభ్యర్థికి మద్దతుగా నిలిచాయని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు అవినీతికి పాల్పడ్డారని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా కాంగ్రెస్ నాయకులంతా కోడైకూశారని, విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం, ధరణి పోర్టల్ లో వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఫార్ములా ఈ రేసులో కేటీఆర్ అవినీతి చేశారని పదేపదే ప్రచారం చేశారు. అధికారంలోకి రాగానే కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపుతామని కాంగ్రెస్ నేతలు... తీరా గెలిచాక డబ్బు సంచులకు అమ్ముడుపోయి బీఆర్ఎస్ తో కుమ్మకై అవినీతి కేసులన్నీ నీరుగారుస్తున్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అని ప్రశ్నించారు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడంవల్ల గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలు పోటీ చేయాల్సిన 30 చోట్ల మజ్లిస్ పోటీ చేసి గెలిచిందని, ఇప్పుడు బీసీ జాబితా ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడంవల్ల విద్య, ఉద్యోగాల్లో బీసీలకు తీరని అన్యాయం జరగబోతోందని, ఈ రెండు పార్టీలు కలిసి హైదరాబాద్ ను మజ్లిస్ పార్టీ చేతుల్లో పెట్టడానికి సిద్ధమయ్యాయని, కాంగ్రెస్, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు, కుమ్మక్కు రాజకీయాలపై తెలంగాణ సమాజం ఆలోచించాలని కోరారు.

14న షూట్ల బూట్ల ర్యాలీ

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న బషీర్బాగ్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ మీ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు "సూట్ల బూట్ల బ్లూ షర్ట్స్ జై భీమ్ ర్యాలీ" నిర్వహిస్తున్నామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు . ఎస్సీ,ఎస్టి ,బి సి ,మైనారిటీ ప్రజా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో సూటు బూటు బ్లూ షర్ట్స్ జై భీమ్ ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. భారత రాజ్యాంగ రక్షనే లక్ష్యంగా ఈ ర్యాలీ ఉంటుందని ఈ దేశానికి ఏకైక రక్షణ భారత రాజ్యాంగం మాత్రమే అని అలాంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ దేశంలోనూ ఉండే సబ్బండ వర్గాల ప్రజలది అనే ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పీడపర్తి రవి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సూటు బూటు ఈ ర్యాలీలో పాల్గొనాలని అన్నారు. అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ గా డాక్టర్ మీసాల మల్లేశం ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సూట్లు బూట్లు బ్లూ షర్ట్స్ జై భీమ్ ర్యాలీ చైర్మన్ గా డాక్టర్ మీసాల మల్లేశం గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్లుగా గజ్జల్లి మల్లికార్జున్, డాక్టర్ బొమ్మెర స్టాలిన్, రింగు రాంబాబు, బోరెల్లి సురేష్, నక్క మహేష్, ఎర్రమల్ల మొగులయ్య, చాగంటి చంద్రశేఖర్, మారపాక సాయిలు, వరలక్ష్మి, వీరమనీజి, చిరుమర్తి రాజు, కోటగిరి ఉషారాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూటు బూటు జై భీమ్ బ్లూ షర్ట్స్ ర్యాలీకి రాష్ట్ర కోఆర్డినేటర్ గా అంబేద్కర్ సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రాపోలు రాములు గారిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నరేష్, జోగు గణేష్, గుర్రం కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం

- ఆదిలాబాద్ జిల్లాలో 300 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

చింతలమానపల్లి, ఏప్రిల్ 4(జనం సాక్షి) : ఆదిలాబాద్ జిల్లాలో కల్తీ విత్తనాల విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. 300 కిలోల నకిలీ పత్తి విత్తనాలను టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారన్న పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు చింతలమానేపల్లిలోలో 300 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణ ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. చింతలమానేపల్లిలో నకిలీ బీటీ 3 పత్తి విత్తనాలు రైతులకు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాయని నమ్మదగిన సమాచారం మేరకు లోకండే భిక్షపతిను పట్టుకొని విచారించారు. అతడు తన సొంత గ్రామ బురుగూడ అని, తాను గుంటూరుకు చెందిన సురేష్ వద్ద నకిలీ బీటీ పత్తి విత్తనాలను తీసుకున్నానని తెలిపారు. అప్పుడు టాస్క్ ఫోర్స్ పోలీసులు చింతలమానేపల్లె గ్రామ శివారులో తనిఖీ చేశారు. ఆరు సంచులలో 300 కిలోల నకిలీ బీటీ 3 పత్తి విత్తనాలు దొరికాయి. అతనిని చింతలమానపల్లి పోలీస్ స్టేషన్లో అప్పగించి కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ తెలిపారు. వారి వద్ద నుండి 300 కిలోల నకిలీ పత్తి విత్తనాలు వాటి విలువ దాదాపుగా పది లక్షల యాభై వేల రూపాయలు ఉంటుందని వాటిని సీజ్ చేసి చింతలమనపల్లీ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ రాణాప్రతాప్ తెలిపారు. అమాయక రైతులను మోసం చేసే వారిని, జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ టాస్క్‌లో సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్ వీ.మధు, పీ. రమేష్,సంజీవ్, దేవేందర్ స్పెషల్ పార్టి సిబ్బంది షాదక్ , శభాస్ లు పాల్గొన్నారు.

పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

- ఒక్కొక్కటిగా 6 గ్యారంటీలను అమలు చేసి చూపిస్తున్నాం
- దేశ చరిత్రలో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- మహిళల కోసం త్వరలో మినీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు
- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) : పది రోజుల్లో మంథని నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాహకంతో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయినప్పటికీని ఆర్థిక క్రమశిక్షణ తీసుకువచ్చి ఒక్కొక్కటిగా 6 గ్యారంటీలను అమలు చేసి చూపిస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రధానంగా 6 గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలను అమలు చేశామన్నారు. శుక్రవారం సాయంత్రం పెద్దపల్లి జిల్లా మంథని లోని శివ కిరణ్ గార్డెన్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. సన్న బియ్యంతో ఒక్కో కుటుంబానికి నెలకు 1500 రూపాయల వరకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. దేశ చరిత్రలో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని స్పష్టం చేశారు. మంథని నియోజకవర్గంలో మహిళల కోసం త్వరలో మినీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెరుగైన విద్య అందించడం కోసం మంథని మండలం అడవి సోమనపల్లి వద్ద 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. చదువుకున్న నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కొరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద సబ్సిడీ లోన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే రైతులను సాంకేతికంగా ప్రోత్సహించడం కోసం త్వరలోనే డ్రోన్లను సబ్సిడీపై అందించే యోచన ప్రభుత్వం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు, డీఎస్ఓ బి. రాజేందర్, సింగిల్ విండో చైర్మన్లు కొత్త శ్రీనివాస్, ఇనగంటి భాస్కరరావు, మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రు రమ, మంథని డివిజన్ పరిధిలోని మంథని ముత్తారం కమాన్పూర్ రామగిరి మండలాల తాసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి, ఏప్రిల్ 4, (జనంసాక్షి) : పేదలకే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం ఆయన బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న పేదోడికి ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కన్నాల గ్రామపంచాయతీని పైలెట్ విలేజ్ గా సెలెక్ట్ చేయడం జరిగిందని, అందులో భాగంగా కన్నాల గ్రామపంచాయతీలోని లబ్ధిదారులు దోనేటి లావణ్య రాజమౌళి ఇంటికి ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఈ పథకాన్ని ప్రజలకు అమలు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి పేద ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ పథకాన్ని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని సరైన సమయంలో అందరూ గృహాలు నిర్మించుకోవాలని, ఇంకా ఎవరికైనా రాకుంటే మళ్లీ దరఖాస్తు పెట్టుకోవాలని, అందరికీ ఇండ్లు మంజూరు అయ్యే విధంగా చూస్తానని అన్నారు. ఎవరు నిరాశ చెందకూడదని, ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పేదోడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడురూమ్ పథకం పెట్టినా పదేళ్లలో నియోజకవర్గంలో ఏఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన ఏడాదిలోనే ఇండ్లు మంజూరు చేసిన ఘనత సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, మండల జనరల్ సెక్రెటరీ జాడి మహేష్, కాంగ్రెస్ నాయకులు మునిమంద రమేష్, దూడం మహేష్, ఆసంపెల్లి నర్సయ్య, భామలపెల్లి భరత్, తోకల మల్లేష్, అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
5 ఏప్రిల్ 2025
తెలంగాణ

మాట తప్పిన బాబు, నితీష్‌లు



మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడతామని పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో కలిసి ముస్లింలకు హామీ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీష్ కుమార్ మాట తప్పారు. పార్లమెంట్లో వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ఆమోదానికి వీరిద్దరే ప్రధాన కారకులయ్యారు. ఇది ద్రోహమా? లేక మోసమా? రాజకీయ ప్రయోజనమా? తెలుసుకోవాల్సింది మైనారిటీలే!

బిజెపికి మైనారిటీలంటే కోపం

బిజెపికి మైనారిటీలు అంటేనే కోపం ఎందుకు? భారతదేశం స్వతంత్ర పోరాటంలో మిగతా కమ్యూనిటీల మాదిరే, హిందూ, సిక్కు ఈసాయిలతో పాటు ముస్లింల పాత్ర కూడా అత్యంత కీలకమే. అందుకు ఎందరో త్యాగాలు చేశారు. దేశ సమగ్రత కోసం పాటుపడ్డారు. దేశం నిర్మాణంలోనూ వారి కృషి ఉన్నది. స్వతంత్ర ఉద్యమంలో శాంతి యుతంగా దేశం స్వాతంత్ర్యము కోసం పాటు పడ్డ మన జాతి పిత మహాత్మా గాంధీజీ ని చంపిన గాడ్సే వారసులు ఇప్పుడు గత 11 ఏండ్లుగా అధికారం లో ఉన్నారు. 2014 నుంచి హిందూ ముస్లిం రాజకీయాలు చేస్తూ ప్రజల్ని ప్రభావితం చేసే దుష్ట బుద్ధితో మైనారిటీ వల్ల మెజారిటీ హిందువులకు ప్రమాదం ఉందని, ఎన్ని స్థాయిలలో వీలు అయితే అన్ని రంగాల్లోనూ దుష్ప్రచారం చేస్తూ తమ సొంత ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్, బజ్రంగ్ దళ్ ల ఎజెండా ను బీజేపీ రూపం లో అమలు చేస్తున్నారు. ముస్లింలను, క్రిస్టియన్ లను అడుగడుగునా అవమానాలకు గురి చేసే కార్యక్రమాన్ని తీసుకుని అమలు చేస్తున్నారు. మణిపూర్ లో కూడా ఒక వర్గం మీద, మరో వర్గం జులుం, చిచ్చు, సంఘటన లు దేశం చూసింది. దేశంలోని చాలా చోట్ల గోమాంసం తిన్నార ని, గోవులను తస్కరించారు, అని ముస్లిం మైనార్టీలమీదే కాదు, ఆదివాసీలు, దళితులను సైతం వదుల కుండా దాడులు చేయడం,చంపడం చేశారు. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొన్నటి పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటమికి ఓటు వేస్తే మంగళ సూత్రాలను లాక్కెళ్లి పోతారని, గేదెలను తీసుకెళ్లి ముస్లింలకు ఇస్తారని, ఇలా రక రకాలుగా కించపరుస్తూ మాట్లాడడం జరిగింది. ఇక యూపి సిఎం యోగీ అదిత్యనాథ్, అసోం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వ శర్మ, ఇలా ఎందరో బీజేపీ ఎంపీలు ముస్లిం మైనార్టీలకు వ్యతిరేక ముగా విషం కక్కుతున్న పరిస్థితి ఉంది. బిజెపి కి 400 ఎంపీ స్థానాలు ఇస్తే రాజ్యాంగం మార్చేస్తము అన్న వారు కూడా ఉన్నా రు. మూడో సారి బీజేపీ కి 240 స్థానాలు మాత్రమే వచ్చాయి. టిడిపి, జేడీయూ, చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీ ల మద్దతు తో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. మోడీ మూడో సారి పీఎం అయ్యారు.

బిజేపీకి 36 శాతం ఓట్లే కదా వచ్చింది.

నిజానికి పోల్ అయిన ఓట్లలో బీజేపీకి 36 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. 64 శాతం ఓట్లు మిగతా పార్టీలకు వచ్చాయి. ఇక అసలు విషయానికి వద్దాం. 2009 పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కూడా వక్ఫ్ బోర్డులో తాము అధికారం కి వస్తే మార్పులు ఉంటాయి కబ్జా భూములను స్వాధీనం చేసుకుంటాము అన్నారు. అప్పుడు బీజేపీ అధికారం లోకి రాలేదు. 2014 లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. 2020 లో వక్ఫ్ భూములు అన్నీ డిజిటలైజ్ చేయడం జరిగింది అని అప్పటి బీజేపీ మంత్రి నఖ్వీ చెప్పాడు. అయినా ఇప్పుడు సవరణ బిల్లును తెచ్చి ఆమోదింప చేసుకోవడంలో అంతర్యం ఏమిటి. కేవలం కుట్ర, ఏదో ఒక పద్ధతిలో మైనారిటీల సంక్షేమానికి గండి కొట్టడమే. హక్కులను హరించడం కాక ఏముంటుంది. ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివారం ఎజెండా ను బీజేపీ రూపంలో అమలు చేస్తున్నారు. ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకముగా మాట్లాడిన మాటలు మాట్లాడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ఇదేదో ఘన కార్యం సాధించినట్లు టూల్ కిట్ ప్రచారం చేస్తూ ఉన్నారు. సమాజం లో ఒక సామాజిక వర్గం మీద కక్ష సాధింపు చర్యలు కాకుంటే మరేమి అంటారు మోడీ జీ!

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏవి?

దేశంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు, మీ 11 ఏండ్ల పాలనలో కనీసం కోటి ఉద్యోగాలు ఇవ్వలేదు! 22 కోట్ల ఉద్యోగాలు ముస్లింలు తీసుకున్నారా? 94 కోట్ల మంది హిందువుల డబ్బు స్టాక్ మార్కెట్ లో మునిగింది, దీనికి కారణం ముస్లింలేనా? దేశంలో అధిక ధరలు రైతుల ఆత్మ హత్యలు, రైతులకు గిట్టు బాటు ధర లభించక పంటలు నష్టపోయి అగమవుతున్న పట్టించుకోరు,అసమానతలు, పెరిగాయి. సామాన్యుడి ఆదాయం తగ్గింది మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఆదాయం తగ్గింది. కొనుగోలు శక్తి లేకుండా పోయింది. అటు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విచ్చల విడిగా మాట్లాడుతున్నాడు. 26 శాతం సుంకం భారత్ మీద వేస్తున్నట్లు ప్రకటించారు, అయినా పట్టింపు లేదు. వీళ్ళకు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముఖ్యం అయిపోయింది.

క్రెడిట్ గోస్ టు

టిడిపి అధినేత ఏపి సిఎం చంద్రబాబు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, కేంద్రమంత్రి చీరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరి తదితరుల మైనారిటీ హక్కులను కాపాడుతము అని ఇచ్చిన హామీనీ మరచి బిల్లుకు మద్దతు ఇచ్చిన తీరు ఆందోళనకరం. రాజకీయాలలో నీతి నిజాయితీ ఉండదు. ఏ పూటకు ఆ గొడుగు కిందకు వెళ్లి పోయే వారిని తాజాగా మరో సారి చూస్తున్నాము. చంద్రబాబు, నితీష్ కుమార్ లు నో అంటే ఆగిపోయే బిల్లు ఆమోదం పొందే అవకాశం వారే ఇచ్చారు. ఇది ద్రోహం.. పీఎం నరేంద్ర మోడి కంటే ఎక్కువ శాతం ఈ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం క్రెడిట్ చంద్రబాబు, నితీష్ కుమార్, చిరాఫ్ పాశ్వాన్, జయంత్ చౌదరిలకు దక్కింది. ఐక్యంగా ఉండి ఓడినా కాంగ్రెస్ ఇండియా కూటమి జిందాబాద్. హక్కుల పరిరక్షణ కోసం నేల మీద పోరాడాల్సిందే!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223.

ఆంటోనియో గ్రామ్సీ

పోరాట జీవనం, ఆలోచనలు



ప్రపంచ విప్లవాత్మక ఆలోచనల చరిత్రలో ఆంటోనియో గ్రామ్సీ అనే పేరు ప్రత్యేక స్థానం కలిగి ఉంది. 1891లో ఇటలీలోని సార్డినియా దీవిలో జన్మించిన గ్రామ్సీ ...జీవితం పట్టుదల, తెలివితేటలు, న్యాయం పట్ల నిబద్ధతలకు నిదర్శనం. శరీరంలో వెన్నెముక సమస్య వల్ల గూనిగా మారిన అతని బాల్యం, పేదరికంతో కూడిన జీవనం అతన్ని మూలకు నెట్టివేసి ఉండవచ్చు. కానీ, అవే అతన్ని 1937లో మరణించిన ఎనిమిది దశాబ్దాల తర్వాత కూడా రాజకీయ సిద్ధాంతం, సాంస్కృతిక విమర్శ, విద్యలో ప్రభావం చూపే ఆలోచనాపరుడిగా మార్చాయి.

సార్డినియాలోని తీవ్రమైన తరగతి విభజనల మధ్య గ్రామ్సీ బాల్యం గడిచింది. చిన్న ఉద్యోగి కుమారుడైన అతను, రైతులు, కార్మికులపై దూరంగా ఉండే ధనిక వర్గం ఆధిపత్యాన్ని స్వయంగా చూశాడు. ఇది అతనిలో ఒక జ్వాలను రగిలించింది. 1911లో 'టురిన్' విశ్వవిద్యాలయంలో స్కాలర్‌షిప్ సంపాదించినప్పుడు ఆ జ్వాల మరింత ప్రకాశించింది. అక్కడ, ఇటలీ ఉత్తర ప్రాంతంలోని పారిశ్రామిక అలజడి మధ్య, అతను భాషాశాస్త్రాన్ని వదిలి సోషలిజంను స్వీకరించాడు. ఇటాలియన్ సోషలిస్ట్ పార్టీలో చేరి, పత్రికా రచయితగా తన గొంతును పదును పెట్టాడు. 1919లో "లార్డిన్ నుయోవో" (ది న్యూ ఆర్డర్) అనే వార్తాపత్రికను స్థాపించాడు. ఈ పత్రిక కేవలం కార్మికుల సమస్యలను వివరించడమే కాక, వారిని ఒక శక్తిగా మార్చడానికి ప్రయత్నించింది. 1921లో ఇటాలియన్ కమ్యూనిస్ట్ పార్టీ స్థాపనలో కీలక పాత్ర పోషించాడు.

అతని అత్యంత శాశ్వతమైన వారసత్వం, అతని జీవితంలోని చీకటి అధ్యాయంలో జన్మించింది. 1926లో ముస్సోలినీ ఫాసిస్ట్ పాలనలో ఖైదీగా మారిన గ్రామ్సీ, ఒక దశాబ్దం పాటు జైలులో గడిపాడు. శరీరం క్షీణించినా, మనసు ఉత్తేజంగా ఉంది. అక్కడే అతను "ప్రిజన్ నోట్‌బుక్స్" రాశాడురాజకీయ తత్వశాస్త్రంలో ఒక అద్భుత రచన. ఈ రచనలు తరగతి పోరాటం నుంచి సాంస్కృతిక ఆధిపత్యం వరకు విస్తరించాయి. ఆధిపత్యం అనేది అతని సృష్టిఇది ఆలోచనల సూక్ష్మ ఆధిక్యత, దీనిలో పాలక వర్గం బలవంతంతో కాక, పాలితుల సమ్మతితో శాసిస్తుంది. ఈ భావన ఈ రోజు మన మీడియా ఆధారిత యుగంలో కూడా సందేహాస్పదంగా ఉంది.

గ్రామ్సీ విద్యా ఆలోచనలు ఈ రోజు మరింత గట్టిగా వినిపించాలి. అతను విద్యను తటస్థంగా చూడలేదు. అది ఆలోచనల యుద్ధభూమి. సాంప్రదాయ విద్యా వ్యవస్థ ధనిక వర్గ సాధనంగా, విధేయ కార్మికులను, నమ్మకమైన పౌరులను తయారు చేస్తుందని భావించాడు. కానీ దాన్ని పూర్తిగా తిరస్కరించలేదు. బదులుగా, కార్మిక వర్గానికి ఆలోచనాత్మక ఆయుధాలను అందించే విద్యను కోరాడు. లాటిన్, తత్వశాస్త్రం వంటి సాంప్రదాయ విద్య ధనికుల సొత్తు కాక, అందరి హక్కుగా ఉండాలని వాదించాడు. ఇది వారిని విమర్శనాత్మకంగా ఆలోచించేలా చేస్తుందని నమ్మాడు.

ఇది కేవలం ఆదర్శవాదం కాదు. గ్రామ్సీ "సేంద్రియ బుద్ధిజీవుల" (ఆర్గానిక్ ఇంటలెక్చువల్) ఆవిర్భావాన్ని కోరాడు. కార్మిక వర్గం నుంచి ఉద్భవించే ఆలోచనాపరులు, వారి సమాజ ఆకాంక్షలను వ్యక్తీకరించగలరు. ఈ రోజు యాంత్రిక విద్య, ప్రామాణిక పరీక్షల యుగంలో, అతని విద్యా దృష్టి తాజాగా, అత్యవసరంగా అనిపిస్తుంది. సాహిత్యం, చరిత్ర, కళలు మనసులను విముక్తి చేయాలని భావించాడు.

46 ఏళ్ల వయసులో గ్రామ్సీ జైలులో మరణించాడు. అతని శరీరం బలహీనపడినా, అతని మనస్సు (మేధా) ధైర్యంగా ఉంది. "ప్రిజన్ నోట్‌బుక్స్" అతని మరణానంతరం ప్రచురితమై, ఆలోచనలే అణచివేతకు వ్యతిరేక ఆయుధమని నిరూపించాయి. ఈ రోజు అసమానతలు పెరిగి, అధికారం మారువేషంలో ఉన్నప్పుడు, గ్రామ్సీ జీవితం, రచనలు ఆలోచనల ప్రాముఖ్యతను గుర్తు చేస్తాయి. అతని విద్యా దృష్టి మనల్ని ప్రశ్నించమని కోరుతుంది: మనం విముక్తి కోసం బోధిస్తున్నామా, లేక బంధించడానికా? ఆలోచనాపరులను తయారు చేస్తున్నామా, లేక యంత్రాలనా? అతని వారసత్వంలో, సమాధానాలు అస్పష్టంగా, పాతాళం ఎక్కువగా ఉన్నాయి. గ్రామ్సీ ప్రపంచాన్ని విశ్లేషించడమే కాక, దాన్ని మార్చమని ఒక్కో మనసును ప్రేరేపించాడు.

దండెబోయిన అశోక్ యాదవ్,
గెజిటెడ్ హెడ్మాస్టర్,
పెద్దమడూర్,జనగాం.
9440521990

నిజమైన దేశ ప్రేమికుడు మనోజ్ కుమార్

మనోజ్ కుమార్ ఆన్ స్క్రీన్ భారత్ నిజమైన దేశ ప్రేమికుడు, ఆయన ప్రతి సినిమా లోసమాజానికి సందేశం ఉండేది. జీవితమంతా ఫ్యాషన్కు దూరంగా ఉన్నా మనోజ్ కుమార్ మొదటి సినిమా ఫ్యాషన్ కావడం విశేషం.

దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం గ్రహీత మనోజ్ కుమార్ సినీ పరిశ్రమలో అందించిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనను 1992లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. 2016లో దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం ఆయనను వరించింది. దేశభక్తి చిత్రాల ద్వారా యువతలో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు మనోజ్ కుమార్ ప్రయత్నించారు. పురబ్ ఔర్ పశ్చిమ్ లోని మేరే దేశ్ కీ దర్తీ సోనా ఉగ్లె హీరా మోతి, ఉపకార్ లోని కస్మే వాదే ప్యార్ వఫా సబ్ బాతే హై.. కోయి కి సీకా నహి హై! షోర్‌లో ఏక్ ప్యార్ కా నగ్మా హై! పెహచాన్ సినిమా లోని పైసెకి పేహ్ చాన్ యహాన్, క్రాంతి లోని జిందగీ కినా టూటే లడి, ప్యార్ కర్లె గడి గడి, ఆద్మీ హూన్ ఆద్మీ సే ప్యార్ కర్తా హున్, రోటీ కప్డ ఔర్ మకాన్ లోని జీవన్ కే హై తీన్ నిషాన్ రోటి కపడ ఔర్ మకాన్ లాంటి ఎన్నో పదుల సంఖ్యలో పాటలు ఇప్పటికీ ప్రేక్షకుల హృదయాల్లో ఉంటాయి. మనోజ్ కుమార్ తమకు స్ఫూర్తి ప్రధాత అని చిత్రపరిశ్రమలో ఆయన సహచరుడైన దర్శకుడు అశోక్ పండిత్ పేర్కొన్నారు. మనోజ్ కుమార్ మరణం చిత్ర పరిశ్రమకు తీరనిలోటుగా పేర్కొనక తప్పదు మనోజ్ కుమార్ కుమార్ హిందీ సినీ ఇండస్ట్రీ లో ఆన్ స్క్రీన్ మొదటి భగత్ సింగ్ పాత్రను షహీద్ సినిమాలో జీవించిన నటునిగా పేర్కొనవచ్చు. హేవతన్ హే వతన్ తుజ్కో మేరీ కసం' మేర రంగ్ దే బసంతి చోళ..అనే పాట అప్పట్లోనే కాదు ఇప్పుడు కూడా వినిపిస్తూ ఉంటుంది. ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో విధించిన ఎమర్జెన్సీని బహిరంగంగా వ్యతిరేకించి మనోజ్ కుమార్ ఇరకాటంలో పడ్డారు ఇలాంటి ఆయన చిత్రాలు నిషేధానికి గురయ్యాయి భారీగా నష్టపోయాడు కూడా, అయినా ఆయన వెనుకడుగు వేయలేదు మనోజ్ కుమార్ నిజం చెప్పడానికి నిజం వెంట ఉండడానికి ఎన్నడు వెనుకాడ లేదు. అమితాబచ్చన్ దిలీప్ కుమార్, శశికపూర్, అశోక్ కుమార్, ప్రేమ్ నాథ్, ధర్మేంద్ర లాంటి ఎందరో నటులతో కలిసి పని చేశారు. తన

సినిమాల్లో అవకాశం ఇచ్చారు.తన అభిమాన నటుడైన దిలీప్ కుమార్ తో క్రాంతి సినిమా డైరెక్ట్ చేశారు. అందులో దిలీప్ కుమార్ కొడుకుగా మనోజ్ కుమార్ నటించారు మనోజ్ కుమార్ తీవ్రంగా గాయపడి తన భార్య పాత్రను పోషించిన హేమమాల్ని వద్దకు వచ్చి అప్పుడే ప్రసవించిన బాబును దిలీప్ కుమార్ చూయిస్తూ మేరే మున్నా, మేరే సర్దార్ అఫ్నే బెటేకా చాంద్ సా ముఖ్డా నహీ దేఖో గే..అనే డైలాగ్ కూడా సీన్ క్రాంతి సినిమాకి హైలెట్ గా పేర్కొనవచ్చు! పూరబ్ ఔర్ పచ్చిమ్ సినిమా చూసిన తర్వాత భారతదేశం నుంచి యూరోప్ వెళ్లిన ఎందరో తిరిగి ఇండియాకు వచ్చేసారని చెబుతూ ఉంటారు. దశాబ్దాల క్రితం వచ్చిన రోటి కప్డా ఔర్ మకాన్ సినిమా లో ఇప్పటి ధరల పెరుగుదల పరిస్థితిని అప్పుడే తన ఒక్క పాటలో చూపించాడు మనోజ్ కుమార్! మానవ సంబంధాలు దేశభక్తి ప్రధానంగా ఆయన సినిమాలు ఉండేవి ఉపకార్, రోటి కప్డ ఔర్ మకాన్, ఆద్మీ, సన్యాసి, షోర్, పథర్ కే సనం, హిమాలయి కే గోద్ మే, ఇలా మొత్తం 47 వరకు చిత్రాలలో మనోజ్ కుమార్ నటించారు. డైరెక్టర్, హీరో, రచయిత, నిర్మాతగా అయన రాణించాడు. మనోజ్ కుమార్ పూర్తిపేరు హరికృష్ణ గిరి గోస్వామి. ఆయన 1937 జులై 24వ తేదీన అబాటాబాద్ (ప్రస్తుతం పాకిస్తాన్)లో జన్మించారు. 1947 దేశ విభజన సమయంలో ఆయన కుటుం బం భారతదేశానికి వలసవచ్చింది. డిల్లిలోనే చదువు పూర్తి అయ్యింది.

ఫ్యాషన్ సినిమాతో ప్రవేశం.

1957లో ఫ్యాషన్ చిత్రంతో సినీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. హరియాలీ ఔర్ రాస్తా (1962), షహీద్ (1965) వంటి చిత్రాలతో గుర్తింపు పొందారు. 1967లో విడుదలైన 'ఉపకార్' చిత్రంతో ఆయనకు భారత్ కుమార్ అనే బిరుదు వచ్చింది. ఈ సినిమా తర్వాత ఎక్కువగా దేశభక్తి ఆధారిత చిత్రాలకు మనోజ్ కుమార్ దర్శకత్వం వహించారు. దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం మనోజ్ కుమార్ సినీ పరిశ్రమలో అందించిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనను సత్కరించింది. మనోజ్ కుమార్ తమకు స్ఫూర్తి ప్రధాత అని చిత్రపరిశ్రమలో అంటూ ఉంటారు. మనోజ్ కుమార్ మృతిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు మనోజ్ కుమార్ మృతి తీరని లోటని పేర్కొన్నారు. మనోజ్ కుమార్ చిత్రాలు భారతీయ విలువలు, సంస్కృతిని ప్రపంచానికి చాటాయని మోదీ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. అతడి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు మోదీ తెలిపారు.

వారసులు: కొడుకులు కునాల్ గోస్వామి, విశాల్ గోస్వామి, లు ఉన్నారు. మనోజ్ కుమార్ నటించిన ఆఖరి చిత్రం మైదా నిజం 'మైదానె జంగ్' కాగా తన కొడుకు కునాల్ గోస్వామి నటించిన జై హింద్ చిత్రం అయన డైరెక్ట్ చేసిన ఆఖరి చిత్రం. శ్రీదేవి హీరోయిన్‌గా కునాల్ గోస్వామి తో ఒక చిత్రం తీశారు. కునాల్ గోస్వామి సక్సెస్ కాలేదు. కొడుకు టీవీ సీరియల్స్ ద్వారా వచ్చిన తర్వాత ఇప్పుడు బిజినెస్‌లో ఉన్నాడు. మనోజ్ కుమార్ లాంటి నటులు అరుదు. ఆయన మాదిరి సినిమాలు తీయడం దుస్సాహసంగా ఇప్పుడు భావిస్తారు.

వల్గారిటీ లేని చిత్రాలు!

ఎలాంటి వల్గారిటీ అయన చిత్రాల్లో ఉండేది కాదు! మనోజ్ కుమార్ 87 ఏండ్ల వయసు లో అనారోగ్యం తో కన్ను మూశారు. మనోజ్ కుమార్ షహీద్ నుంచి మొదలు క్రాంతి దాక దాదాపు అన్ని చిత్రాలు నేను చూసాను.అయన భౌతికముగా లేకున్నా అయన సినిమాలు, పాటలు, సజీవం. మనోజ్ జీ అల్విదా.

ఎండి మునీర్ సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషకులు 99 51 865 223

సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్‌రామ్

(బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఏప్రిల్ 5)

అధ్యయనము, సంకల్పబలం, ఆత్మస్థైర్యం, ధైర్యం, చర్చించే తత్వం విధేయత వంటి లక్షణాలు ఉండటం వల్లనే 78 ఏళ్ల జీవితంలో 52 ఏళ్లు రాజకీయ రంగంలో గడిపి వర్తమాన రాజకీయాలను, చరిత్ర గతిని శాసించ గలిగిన బాబు జగ్జీవన్ రాం భారత దేశంలో పొలిటికల్ కింగ్ మేకర్ అని అనిపించుకున్నాడు. 33 ఏళ్లు కేంద్రమంత్రిగా కొనసాగితే 52 సంవత్సరాలు పార్లమెంటును ఏలిన అనుభవం ఉంది. కాంగ్రెస్‌కు, నెహ్రూకు నమ్మినబంటుగా ఉన్నప్పటికీ 1975లో ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన అత్యవసర పరిస్థితిని వ్యతిరేకించి కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ అనే పార్టీని పెట్టినప్పటికీ తర్వాత జనతా పార్టీలో విలీనం చేసినాడు. దళిత కులంలో జన్మించిన కారణంగా పాఠశాల స్థాయిలో కుల వివక్షత బలంగా ఉండేది. తను చదువుతున్న పాఠశాలలో రెండు కుండల పద్ధతి" హిందూ పానీ", "ముస్లిం పానీ" పేరుతో మంచినీటి సౌకర్యం ఉండేది. జగ్జీవన్ రామ్ హిందూ పాని కుండలోని నీరు తాగడంతో హిందూ పిల్లలు నీరు త్రాగడం మానేసి నిరసన తెలిపారు. ఆయన అప్పుడు హిందూ పాని కుండను రాయితో పగలగొడితే హరిజన్ పానీ అనే పేరుతో మరో కొండను ప్రధానోపాధ్యాయుడు ఏర్పాటు చేయగా దానిని కూడా పగలగొట్టాడు. జరిగిన పొరపాటుకు చింతించి ప్రధానోపాధ్యాయుడు అప్పటినుండి ఓకే కొండలు నీళ్లు పెట్టాడు. ఈ సంఘటన ఆయనను దళితుల జాగృతికై సాగడానికి సామాజిక సంస్కరణకు పూనుకోవడానికి వేదిక అయ్యింది.

తొలిసారిగా నెహ్రూ మంత్రివర్గంలో కార్మిక మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ ఆ తర్వాత వ్యవసాయం, రక్షణ, ఆరోగ్య, రైల్వే మంత్రిత్వ శాఖలతో పాటు 97 7 నుండి 79 వరకు మురార్జీ దేశాయ్ మంత్రివర్గంలో ఉపప్రధానిగా పనిచేసి అత్యున్నత పదవిలో అత్యంత విలువైన సేవలందించిన జగ్జీవన్ రామ్. అత్యంత కీలకమైన 1971లో ఇండో-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా సేవలందించి తన విజ్ఞతను, దార్శనికతను ప్రదర్శించారు. వెనుకబడిన వర్గాలకు, మహిళలకు, ప్రత్యేకంగా దళితులకు హక్కులను రాజ్యాంగంలో పొందుపరచడం, అవకాశాలను కల్పించడం ద్వారా అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అయితే ఆ రాజ్యాంగాన్ని అనుసరించి ఆయా వర్గాలకు సంబంధించిన చట్టాలను తయారు చేయడం, చట్టాల అమలుకు సంబంధించి బహుగా కృషి చేసినవారు జగ్జీవన్ రామ్. అవమానాలు, అటంకాలు, వివక్షతలను విజయాలుగా మలచుకుని జగ్జీవన్ రామ్ విద్యార్థి దశలోనే సామాజిక ఉద్యమాలను చేపట్టాడు. బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. ఏప్రిల్ 5వ తేదీ ఆయన జయంతి.

కుడుతాడి బాపురావు
9553307006

సునీతమ్మకు వందనం

మహికే....
చారిత్రాత్మకమైనది మహిళ
సృష్టికర్త మహిళే
సుజనాత్మక శక్తి గలది మహిళే
అనంత దిగంతాల వరకు చైతన్యం మహిళే
భారతదేశ ముద్దుబిడ్డ సునీత
విలియమ్స్ మన ఆభరణం
9 నెలలు అంతరిక్షంలో తొణకక
బెణకక భూమికి చేరిన మన వజ్రం
విశ్వ కళ్యాణానికై పోరిన అకుంఠిత
దీక్షాదక్షురాలికి వందనం
సెన్స్ తో సైన్స్ కు శాస్త్రీయ
వన్నెతెచ్చిన మన మాణిక్యం
అచంచలమైన ఆమె ధైర్య స్థైర్య
సాహసాలకు అబ్బురపడిన విశ్వం
తన స్వదేశ భారత్ లోని స్వగ్రామ
ప్రజల నిరీక్షణ అనన్యం
గుండెలను పిండేస్తున్న ఆవేదన
సునీత గారి ధరణి చేరిన వార్త
తెలిసిన వారల ఆనందం ఒక మధుర ఘట్టం
ఆమె క్షేమంగా ఆరోగ్యంగా మరిన్ని
ప్రయోగాల శ్రీ కారానికై స్వాగతిస్తూ.....
శతాయుషులను పొందాలనే ఆకాంక్షతో
నమస్సుమాలు

రచన.. నమిలకొండ. నాగేశ్వర్ రావు
8688553470 మేడ్చెల్

కాంగ్రెస్‌లో కాక పుట్టించనున్న క్యాబినెట్ విస్తరణ



రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ త్వరలో ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారపార్టీలో ఆశావహుల సంఖ్య భారీగానే ఉన్నది. సామాజిక సమీక రణ ఆధారంగా విస్తరణ ఉంటుందని ఏఐసీసీ వర్గాలు, పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఉద్యమంలో జేఏసీకి నాయకత్వం వహించిన ఎమ్మెల్సీ కోదండరామ్‌కు, ఉద్యమంలో కీలకంగా పనిచేసిన మరో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని వారి అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇటీవల అనూహ్యంగా తెరపైకి వచ్చి ఎమ్మెల్సీ అయిన విజయశాంతి కూడా తాను ఏద పదవి కోరుకోలేదు అంటూనే ఎవరికి ఏ బాధ్యతలు అప్పగించాలోపార్టీ అధిష్టా నికి తెలుసు అని వ్యాఖ్యానించారు. ఇప్పుడున్నపరిస్థితుల్లో కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఉద్యమం, ఉద్యమకారులు కంటే పార్టీ దీర్ఘకాలిక ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తుందని సమాచారం. ఎందుకంటే రాష్ట్రంలో అధికారపార్టీపై అన్నివర్గాల్లో అసంతృప్తి ఉన్నది. దీనికి కారణం ఎన్నికలకు ముందు వారు ఇచ్చిన హామీలు ఒక కారణమైతే.. కరెంటు కోతలు, సాగునీటి, తాగు నీటి కష్టాల వంటివి ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రధానంగా కనిపిస్తున్నాయి.

వీటికితోడు మాకు మంత్రి పదవి కావాలని కోరుతున్న వారు ఎక్కువే ఉన్నారు. ఉన్న ఆరు బెర్తుల్లో ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అవకాశం కల్పించాలని యోచిస్తున్నది. ఎన్నికల సమయంలో ఘర్ వాపసీలో భాగంగా బీజేపీ నుంచి కాంగ్రెస్ గూటికి చేరిన వివేక్ వెంకట స్వామికి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు ప్రచారంలో ఉన్నది. ఇక బీసీ కోటాలో ముదిరాజ్ సామాజికవర్గ నేత శ్రీహరి పేరు ఖరారైనట్టు చాలాకాలంగా వార్తలు వస్తున్నాయి. ఎస్టీ కోటాలో బాలు నాయక్‌తో పాటు మరికొందరి పేర్లు వినిపిస్తున్నాయి. ఇట్లా లెక్కలు వేసుకుంటే ఆరు బెర్తుల్లో అందరికి న్యాయం చేయడం సాధ్యం కాదు. ప్రస్తుత ప్రభుత్వంలో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం దక్కలేదు. నిజామాబాద్ నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తనకు మంత్రి పదవి కావాలని కోరుతున్నారు. ఇక పార్టీ ఫిరాయించిన వారు భయపడాల్సిన పనిలేదని, రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ వేదికగా సీఎం ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అభయ హస్తం ఇచ్చారు. వారిలో దానం నాగేందర్, కడియం శ్రీహరి లాంటి వాళ్లు మంత్రి పదవులు ఆశిస్తున్నట్టు వార్తలు వచ్చాయి.

ఇలా చాలా చిక్కుముడులతో ముడిపడిన మంత్రివర్గం విస్తరణ అంశం ప్రస్తుతం పార్టీ హైకమాండ్ కోర్టులో ఉన్నప్పటికీ అందరినీ సంతృప్తిపరిచే నిర్ణయం తీసుకోవడం సాధ్యంకాకపోవచ్చు. అధికారంలో ఉన్నా సొంతపార్టీలోనే భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. హామీలు, సమస్యల గురించి విపక

ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్‌ను రాకుండా చూడాలి

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : రాబోయే వర్ష కాలంలో ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ జిల్లా లోకి రాకుండా నియంత్రించాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు హై వే అథారిటీ , రవాణా శాఖ వారితో సమన్వయం చేసుకుంటూ ప్రివెంటివ్ చర్యలు చేపట్టాలని డిజిపి జితేందర్ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు.ధరూర్ పోలీస్ స్టేషన్ నూతన భవనం కు శంకుస్థాపన చేసిన అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు డీజీపి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పోలీసు యంత్రాంగంపై సమీక్ష జరిగింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రాధాన్యమైన కేసులు, నేరాల పరిశీలన, ప్రజలకు అందించిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ప్రజెంటేషన్ లో జిల్లాలో ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు, పోలీసు బలగాల ప్రదర్శించిన ప్రతిభలను ప్రస్తావించారు.డీజీపీ ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లతో ప్రత్యేకంగా చర్చించారు.

ముఖ్యమైన కేసుల వివరాలు, వాటి పురోగతి.నేరాల నివారణకు చేపట్టిన చర్యలు.శాంతి భద్రతల పరిరక్షణలో ఎదురవుతున్న సవాళ్లు.ప్రజలతో పోలీసుల సంబంధాల మెరుగుదల.ప్రతి అధికారి నుండి స్థానిక స్థాయి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారాలకు మార్గదర్శకాలు అందించారు.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో సరిహద్దు రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టి నియంత్రించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హై వే అథారిటీ, రవాణ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చోట తగిన ఏర్పాట్లు చేయించి రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కృషి చెయ్యాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ నియమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఏదైనా నేరం జరిగాక చర్యలు తీసుకునే కంటే జరుగక ముందే ముందస్తు సమాచారం తో నేరాలను ప్రివెంటివ్ చెయ్యాలని, తరచు ప్రాపర్టీ నేరాలకు పాల్పడే వారిపై రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయలని అలాగే జిల్లా లో ఉన్న రౌడి షీటర్స్ పై నిరంతర నిఘా ఉండాలనీ అన్నారు. జిల్లాలో ప్రాపర్టీ నేరాలు జరగకుండా చూడటంతో పాటు జిల్లా కు చెందినా వారు ఇతర జిల్లాల్లో నేరాలు చెయ్యకుండా చూడాలని అన్నారు.ప్రజలతో నేరుగా సంబంధాలను మెరుగుపరచడం. నేరాల పరిశోధనను సత్వరంగా పూర్తి చేయడం.ఆధునిక టెక్నాలజీ వినియోగంతో సేవలను వేగవంతం చేయడం ద్వారా పోలీస్ శాఖను మరింత పారదర్శకంగా మార్చేందుకు శ్రమించాలని అన్నారు. పోలీస్ వెల్ఫేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్య భద్రత, ఇతర వాటిలో సమస్యలు లేకుండా చూడటం జరుగుతుందని అన్నారు. పోలీసు అధికారులకు ప్రోత్సాహం అందిస్తూ, కఠిన పరిస్థితుల్లోనూ పట్టుదలగా పని చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏం.రమేష్ ,మల్టీ జోన్ ఐజి వి. సత్యనారాయణ, జోగులాంబ జోన్-7 డిఐజి, పిఐజి ఎల్.ఏస్.చౌహాన్,జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు,డి.ఎస్పి వై.మొగులయ్య, సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, కార్యాలయ ఏ.ఒ .సతిష్ కుమార్, జిల్లా లోని సీఐ లు రవి బాబు , టంగుటూరి శ్రీను,టాటాబాబు, నాగేశ్వర్ రెడ్డి, అర్. ఐ లు, వెంకటేష్, హరీఫ్ , జిల్లా లోని అందరు ఎస్సైలు పాల్గొన్నారు.

పూలే, అంబేద్కర్ జన జాతరలను జయప్రదం చేయండి

- **కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిఉప్పలి మల్కయ్య**

తాండూరు, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : తాండూరు పట్టణంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర కరపత్ర విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హోటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడం లేదన్నారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు వికారాబాద్ జిల్లా వ్యాపితంగా నిర్వహిస్తున్నామన్నారు.కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు.కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు,రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు..సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు. వికారాబాద్ జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు. జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు.కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారుఈ కార్యక్రమం లో కేవీపీస్ ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్ మెట్లి నర్సిములు,బ్యాగారి శేఖర్, బందెప్ప,గురు తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ యాక్సిలరేటర్ ఐ కొలాబ్ ప్రారంభం

ఖైరతాబాద్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : దేశంలో మొట్ట మొదటి బి2జి(వ్యాపారం-నుండి-ప్రభు త్వం) రెవెన్యూ యాక్సిలరేటర్, స్టార్టప్‌లు పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ల్యాండ్‌స్కేప్ యొక్క చిక్కులను అధిగమించటంలో సహాయపడుతున్న రామిన్ఫో కార్యక్రమం అయిన ఐకొలాబ్ హబ్ ఫౌండేషన్ నగరంలో తమ కార్యకలాపాలను ప్రారంభించిం దని ఐకొలాబ్ హబ్ ఫౌండేషన్ చైర్మన్ మరియు రామిన్ఫో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.శ్రీనాథ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐకొ లాబ్ వినూత్న పరిష్కారాలతో స్టార్టప్‌లను, ప్రజా సంక్షేమం, పరిపాలన కోసం నిరంతరం వైవిధ్యత ను తీసుకువచ్చే పరిష్కారాల అవసరం ఉన్న ప్రభు త్వ సంస్థలను, వ్యూహాత్మక ఎనేబులర్స్‌ను కలిపి, ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన ప్రభుత్వ రంగంలోని అవకాశాల నుండి ప్రయోజనం పొందే లా ఒక పర్యావరణ వ్యవస్థను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఐకొలాబ్ ప్రతిపాదన అభివృద్ధి, విధాన మార్గదర్శకత్వం, అర్హత ప్రమాణాలలో ఆచరణాత్మక మద్దతును అందిస్తుందన్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యాలు, సేకరణ సంసిద్ధత కార్యక్రమాలు, ప్రజా సేకరణ అవకాశాలను ఉప యోగించుకోవడం ద్వారా స్టార్టప్‌లు తమ ఆదా యాలను పెంచుకునేలా చేస్తుందన్నారు. ఈ కార్య క్రమానికి మంత్రి డి.శ్రీధర్ బాబు హాజరయ్యారు. ప్రముఖ వక్తలు, ఆలోచనా నాయకులు,ఐఎస్ఎఫ్ వ్యవస్థాపకుడు, జెఏ.చౌదరి, అలోరియా జిఆర్, గుజరాత్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐఏ ఎస్ (రిటైర్డ్), సుజిత్ జాగిర్దార్(సిఐఓ, టి-హబ్), ఐకొలాబ్ హబ్ ఫౌండేషన్ బోర్డు సభ్యుడు, భాగ స్వామి గ్రోత్ అండ్ స్ట్రాటజీ డైరెక్టర్, ఫ్లూరల్ టెక్నా లజీ ప్రైవేట్ లిమిటెడ్ భాను ప్రకాష్ రెడ్డి వర్లా ఇత ర నాయకులు, పరిశ్రమ దిగ్గజాలు ప్రభుత్వ సహ కారం ద్వారా ఆవిష్కరణలను పెంపొందించడంపై పరిజ్ఞానం పంచుకున్నారు.

ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

తాండూరు, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు. శుక్రవారం తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట, లగచర్లకు సంబంధించిన స్వంత పట్టా భూములు కలిగిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తహశీల్దార్ కిషన్ లతో కలిసి రైతులకు నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఓకే దఫాలో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. భూములు కోల్పోయిన రైతులందరికీ ఎకరాకు 150 గజాల చొప్పున ఇంటి స్థలం, అర్హత మేరకు ఇంటికి ఒక ఉద్యోగం, ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఎకరంలోపు ఎంత తక్కువ భూమి కలిగి ఉన్నప్పటికీ 75 గజాల ఇంటి స్థలానికి కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.దుద్యాల మండలం, హకీంపేట, లగచర్లలో 25 మంది రైతులు 31.08 ఎకరాల భూమిని బహుళార్థసాధక పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద 6.20 కోట్ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు.

పేద ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్, బీజేపీ పోటీ

- **రెండు పార్టీలను నమ్మి మోసపోవద్దు**
- **బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**

నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : పేద ప్రజలను పథకాల పేరుతో నిరంతరం మోసం చేయడంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలు పోటీ పడుతున్నాయని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ పేదల జీవితాలను ఎందుకు మార్చలేదని ప్రశ్నించారు.కేవలం పథకాల పేరుతో ప్రజల్ని మభ్యపెడుతూ అధికారం చెలాయిస్తున్నాయని మండిపడ్డారు.పేదల సొమ్ముతో పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పేరుతో బీజేపీ,కాంగ్రెస్ డ్రామాలడుతున్నాయన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని,నల్లధనం తెచ్చి పేదల బ్యాంకు ఖాతాలో 15లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పిన వాగ్దానం గురించి బీజేపీ,మోడీ ఎందుకు మాట్లాడటం లేదన్నారు.ప్రజా సమస్యల్ని,పేదల జీవితాలను ఆగం చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న బీజేపీ,కాంగ్రెస్ పార్టీలను ఇంకెంత మాత్రం నమ్మవద్దని బహుజన ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు ధానపోల్ల రమేష్,నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్,బీఎస్పీ నాయకులు గౌతం,రమేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

జుంటుపల్లి జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు

- **భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలి**
- **ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

యాలాల, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : జుంటుపల్లి జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం యాలాల్ మండలం జుంటుపల్లి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు .అనంతరం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం మరియు జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

బసవేశ్వర విగ్రహావిష్కరణకు స్థలం కేటాయించండి

బషీరాబాద్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : బషీరాబాద్ మండల కేంద్రంలో లింగాయత్ బసవేశ్వర విగ్రహావిష్కరణ కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వై.వెంకటేష్ తో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కోరడం జరిగింది.తహశీల్దార్ సానుకూలంగా స్పందించి మీ దరఖాస్తును పై అధికారులకు పంపిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరసేవ లింగాయత్ మండల అధ్యక్షులు శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీకాంత్ గౌలి, రమేష్ గౌలి,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,లింగాయత్ బలిజ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **ఆర్టీసీ హయత్ నగర్ డిపో ముందు ధర్నా**
- **సీఐటీయూ డిమాండ్**

హయత్‌నగర్, ఏప్రిల్ 5 (జనం సాక్షి) : హయత్ నగర్ ఆర్టీసీ డిపో ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో దశాబ్దాల కాలం సమస్త అభివృద్ధి కోసం రక్తం చెమటగా మార్చి పనిచేసి వయసు పరిమితుల రిత్యా సమస్త నుండి ఉద్యోగ విరమణ చేసి జీవనం సాగిస్తున్న వారు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 24 వేల మంది ఉన్నారు. పనిచేసిన కాలంలో చాలీచాలని జీతాలతో సమస్త అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేశారు కానీ వారు ఉద్యోగ విరమణ చేసిన అనంతరము ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ పెన్షన్ స్కీం లేదు. ఈపీఎస్ ద్వారానే పెన్షన్ పొందాలి, వారికి వెయ్యి రూపాయల పెన్షన్ ఇచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని దానికి డి ఏ కలపాలని కోరుచున్నాము. 2022 లో నవంబర్ నాలుగున సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి అర్హులైన అందరికీ అయ్యర్ పెన్షన్ చెల్లించాలి. చట్ట విరుద్ధంగా అమలు చేస్తున్న అయ్యర్ పెన్షన్ లో దామాషా పద్ధతిని రద్దు చేయాలి. చట్టం ప్రకారం రావలసిన పెన్షన్ చెల్లించాలి. అయ్యర్ పెన్షన్ కోసం రికవరీ చేసి రిజెక్ట్ చేయబడ్డ 1637 మంది కి రావాల్సిన డబ్బులు చక్ర వడ్డీతో చెల్లించాలని డిమాండ్. 2017 పే స్కేలును అమలు చేసి అరియర్స్ ని వెంటనే చెల్లించాలి. 2013, 2017 పే స్కేల్ కు సంబంధించి ఈపీఎస్ కంట్రిబ్యూషన్ చెల్లించి రివైజ్డ్ పి పి ఓ ల కోసం కృషి చేయాలి, 2021 పే స్కేల్ ప్రకటించి ఆరియర్స్ తో సహా వెంటనే చెల్లించాలి. మెడికల్ అటెండెన్స్ సంబంధించి సర్కులర్ 15 2024, 20: 27: 2024 పేరా నెంబర్ 5 6 7 8 లను తొలగించి రిటైర్ ఉద్యోగులకు వైద్య సదుపాయాల కల్పించాలి (సర్కులర్ లోనిది 14:2015 ప్రమాణికంగా తీసుకోవాలి). రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ ఫెసిలిటీ స్కీమ్ ఉద్యోగి 10 లక్షల పెంచాలి ఉమ్మడిగా (20 లక్షలు) ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బి జె యం రెడ్డి, దానయ్య, పిఎస్ నారాయణ, జనార్దన్, జయరాం, సామెల్, సౌరయ్య, రాజ్యం, రిటైర్డ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి ఫార్మసిటీ భూముల్లో రెండో రోజు ఫెన్సింగ్

- **భారీగా పోలీసుల మోహరింపు భారీ ఖేడ్లు ఏర్పాటు**
- **వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతుల చెకప్**
- **కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీసు యంత్రాంగం**

యాచారం, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామ ఫార్మాసిటీ భూముల్లో అధికారులు రెండో రోజు పెన్సింగ్ పనులు కొనసాగాయి. ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు, గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు, ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మేడిపల్లి గ్రామానికి వచ్చే ప్రధాన రహదారుల్లో భారీ తేలు ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు నిర్వహించారు. చరికొండ కు వెళ్లే దారిపై భారీకేడ్లు ఏర్పాటుచేసి వచ్చిపోయేవారిని తనిఖీలు చేశారు. ఇద్దరూ ముగ్గురు రైతులు కలిసి వెళ్లకుండా ఆంక్షలు విధించారు. ఐదుగురు ఉంటే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసులు నిర్ణయించారు. ఏక్కడ చూసిన పోలీసులు పెద్ద ఎత్తున ఉండడంతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మొదటిరోజు కంటే రెండో రోజు పెద్ద ఎత్తున పోలీసులు మేడిపల్లికి చేరుకున్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు అక్కడికి చేరుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. గురువారం మేడిపల్లి గ్రామంలో రైతులందరూ పెన్షన్ పనులను అడ్డుకోవాలని చాటింపు ఇవ్వడంతో పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు కట్టుదితమైన ఏర్పాటు చేసి దేగ కళ్ళతో పోలీస్ పహారా నిర్వహించారు పోలీసులను చూసి రైతులు భయపడి అక్కడికి వెళ్లలేదు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సంఘం నాయకులు జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తాసిల్దార్, ఏసిపి, సిఐలకు వినతిపత్రం అందజేసినట్టు తెలిసింది

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
05 ఏప్రిల్ 2025

నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

● తెలంగాణ డిజిపి డా. జితేందర్

వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలంగాణ రాష్ట్ర డిజిపి డా జితేందర్ అన్నారు.అమరచింత మండలం మస్తిపూర్ గ్రామంలో మస్తీపూర్ గ్రామస్తుడైన ఐజిపి రమేష్ రెడ్డి,గ్రామస్తులు సహకారంతో ఏర్పాటు చేసినతో 46 అధునాతన సీసీ కెమెరాలను అమరచింత మండలం మస్తిపూరు గ్రామంలో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తెలంగాణ డిజిపి డాజితేందర్ తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్, గుర్నాథ్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి, మల్టీజోన్ -2 ఐజి, సత్యనారాయణ, జోగులాంబ జోన్ డిఐజి,ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్, వనపర్తి ఎస్పీ, రావుల గిరిధర్ తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి డా జితేందర్ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలంగాణ డిజిపి డా జితేందర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను డిజిపి కోరారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల కొత్త వ్యక్తులు ఎవరైనా

వచ్చిన తెలుస్తుందని, ఎక్కడ ఎలాంటి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సిసి కెమెరాలకు జిపిఎస్ కనెక్ట్ చేయడం వల్ల అమరచింత మస్తీపూర్ నుండి జిల్లా కమాండ్ కంట్రోల్ కు హైదరాబాద్ కమాండ్ కంట్రోల్‌కి అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నేరాలు నియంత్రించవచ్చని తద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం, అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మస్తీపూర్ గ్రామంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఐజి, రమేష్ రెడ్డి,గ్రామస్తులను డీజిపి అభినందించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ ఆర్, గుర్నాథ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి,మల్టీజోన్ -2 ఐజి, శ్రీ సత్యనారాయణ, జోగులాంబ జోన్ డిఐజి, ఎల్ ఎస్ చౌహన్ , వనపర్తి ఎస్పీ, రావుల గిరిధర్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన ఆకాష్‌ను అభినందించిన కలెక్టర్

వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం వై శాఖాపూర్ గ్రామం ప్రగతి విద్యాలయం స్కూల్ విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచారు. వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రగతి విద్యాలయంలో చదువుతున్న ఈర్లదిన్నె ఆకాష్ అనే విద్యార్థి గురుకుల ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో మొదటిర్యాంక్ సాధించారు. ఆకాష్ తన ప్రతిభతో ప్రగతి విద్యాలయం కీర్తిని ఆకాశాన్నంటించాడు. విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకాష్ ను అభినందించారు కలెక్టర్ కార్యాలయంలో ఆకాష్‌ను ఉన్నత చదువుల్లో మరింత రానించాలని ఆకాంక్షించారు.

ప్రగతి విద్యాలయంలో ఇదేవిధంగా మంచి ఫలితాలు రావాలని ఆయన కోరారు ఆ తర్వాత ప్రగతి విద్యాలయం కరస్పాండెంట్ మోడల భీమ్ సాగర్ కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భీంసాగర్, ప్రిన్సిపల్ రిజోబాబు, ఉపాధ్యాయురాలు అస్మత్ పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాల కోసం కృషి చేద్దాం

● కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య

జడ్చర్ల, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : మహనీయుల జయంతి సందర్భంగా దండలేసి దండం పెట్టడం కాకుండా వారి ఆశయాల అమలు కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య అన్నారు. జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్ లో శుక్రవారం కెవిపిఎస్ మండల కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి హాజరైన కురుమయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 5 నుంచి 14 వరకు మహనీయుల జయంతి సందర్భంగా గ్రామాలలో కుల వివక్షత, అంటరానితనంపై సర్వేలు నిర్వహించి వివక్షత కొనసాగుతున్న గ్రామాలలో ప్రతిఘటన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లాల్లో నేటికీ ఏదో ఒక గ్రామంలో కుల వివక్షత కొనసాగుతుందని వాటిని రూపుమాపడానికి ప్రతి నెల నిర్వహించే సివిల్ రైట్స్ డే తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లా యంత్రాంగం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 అమలు జరిపేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఏప్రిల్ 5 నుంచి 14 వరకు జరిగే మహనీయుల జయంతులను గ్రామ గ్రామాన నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, నాయకులు సత్యం, నాగయ్య, రమేష్, నర్సింలు, పాండు తదితరులు ఉన్నారు.

బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం

● నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో పాదయాత్ర
● జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

చేర్యాల, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లు చరిత్రాత్మక నిర్ణయమని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ, టిపిసిసి ఆదేశానుసారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి గడపలోని ప్రతి వ్యక్తి దగ్గరికి తీసుకవెళ్లేందుకు ఈ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్ర చేయాలని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చేర్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కొమ్మూరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజలు ఎప్పుడు క్షమించరు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం

ఉందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం, ప్రజా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఈ పాదయాత్రలో ప్రజలకు వివరించాలన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో కలిసి కట్టుగా నాయకులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

ఉపాధిహామీ పనులను పరిశీలించిన కలెక్టర్

నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో కూలీలు చేస్తున్న కమతాల పనులను చూసి, ఎన్ని రోజుల నుంచి పని చేస్తున్నారని, రోజుకు ఎంత కూలీ పడుతుందని కూలీల ను అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎన్ని గంటలకు పనికి వస్తున్నారని, ఎన్ని సార్లు హాజరు తీసుకుంటున్నారని ఫీల్డ్ అసిస్టెంట్‌ను అడిగారు. అయితే ఉదయం 7 గంట లకు వచ్చి మధ్యాహ్నం 12 వరకు పని చేస్తామని కూలీలు కలెక్టర్‌కు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

కూలీలకు వందరోజుల పని కల్పించాలి

ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు వందరోజుల పని కల్పించి, రోజుకు రూ.300 లకు పైగా కూలీ డబ్బు వచ్చేలా పనులు చేయించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశిం చారు. శుక్రవారం ధన్వాడ మండలం మంది పల్లి శివా రులోని ఓ గుట్టపై కొనసా గుతున్న ట్రెంచెస్ పనులను పరిశీలించారు. ధన్వాడ మండల కేంద్రంలో రూఫ్ లెవెల్ నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం నెలరోజుల లోపు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు ఎన్ని వచ్చాయని ఎంపీడీవో సాయి ప్రకాష్, అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, ధన్వాడ తహసిల్దార్ సింధుజ, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నష్టాల్లో బొప్పాయి రైతులు

ఝరాసంగం, మార్చి 4 (జనం సాక్షి) : ఈదురు గాలులు, అకాల వర్షలతో మండల పరిధిలోని గ్రామాల్లో బొప్పాయి తోటలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం కాత దశలో ఉండడంతో అపార నష్టం వాటిల్లిందని వాపోయారు.బొప్పాయి తోటల్లో కాయలు రాలి రైతన్నలను కంటతడి పెట్టిస్తున్నాయి. కుప్పానగర్ పంచాయతీ పరిధిలోని బొప్పాయి చెట్లు ఈదురు గాలులకు విరిగిపోయాయి. చేతికొచ్చిన పంట నేల రాలటంతో రైతులు బాగా నష్టపోయారు. బొప్పాయి పంటను చెన్నై, ఢిల్లీ, ఆగ్రా, మధురై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ తదితర నగరాలకు ఎగుమతి చేస్తుంటారు. సాధారణంగా ప్రతి యేడాది జూలై మాసం నుంచి బొప్పాయి దిగుబడి వస్తుంది. ఒక ఎకరా సాగుకు సుమారు లక్ష ఖర్చు అవుతుంది. ఒక బొప్పాయి మొలక కొనాలంటే 20 రూపాయాల ధర పలుకుతుంది. ఎరువులు, సాగు ఖర్చులు ఇతరత్రా అన్ని ఖర్చులు కలిపి ఒక్కొ చెట్టుకు వంద రూపాయల వరకు ఖర్చవుతుంది. ఆ విధంగా ఎకరాకు వెయ్యి చెట్లు నాటితే, ప్రతి చెట్టు 200 తక్కువ లేకుండా ఆదాయం ఇచ్చే కాయలు కాస్తుంది. దీంతో ఎకరాకు లక్ష ఖర్చు పెడితే సుమారు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష వరకు ఆదాయం వస్తుంది.అయితే ఈ యేడాది అకాల వర్షాలు పడటంతో పెద్ద ఎత్తున కాయలు నేల రాలిపోయాయి. చాలా చెట్లు

నేలకొరిగిపోయాయి. దీంతో ఆదిలోనే రైతాంగానికి నష్టాల పోటు తప్పలేదు. దీంతో మిగిలున్న చెట్లను కాపాడుకుంటే పెట్టుబడులైన వస్తాయని రైతులు ఆశించారు. కానీ ఇప్పుడు మాత్రం దళారులు చేస్తున్న మాయాజాలం రైతాంగాన్ని దారుణంగా దెబ్బతీస్తాంది. పంట బాగా దిగుబడి వస్తే అకాల వర్షాల వల్ల కలిగిన నష్టాల నుంచి గట్టెక్కుదామనుకున్నారు రైతులు. అప్పో సప్పో చేసైనా రైతలు ఎకరాకు లక్ష దాకా ఖర్చు పెట్టారు. గతేడాది కొంత మేరా మంచి ధరలే రావడంతో రైతులు సంబరపడ్డారు. ఐతే ఈ ఏడాది పెట్టిన ఖర్చులు కూడా వచ్చేలా లేవని లబోదిబోమంటున్నారు.దెబ్బతిన్న పంటలను సంబంధిత అధికారులు పరిశీలించి పరిహారం అందేలా చూడాలని కోరారు.

బీసీ కులాల ఐక్యతను చాటాలి

బిజినేపల్లి ఏప్రిల్ 4 (జనం సాక్షి) : మహత్మా జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి స్వచ్ఛందంగా బీసీలు వేలాదిగా తరలివచ్చి ఐక్యతను చాటాలని బీసీ సంఘం నాయకులు గంగనమోని రాములు, బైకాని శ్రీనివాస్ యాదవ్లు కోరారు. మండలంలోని మం గనూర్లో శు క్రవారం గ్రామంలోని బీసీ కుల సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 9న మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణలో ప్రతి గ్రామం నుంచి వెయ్యి మందికి తగ్గకుండా పాల్గొని బీసీల సత్తా చూపాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా బీసీలు ఏకతాటిపైకి వచ్చినప్పుడే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మన హక్కులను సాదించుకోవచ్చని అన్నారు. బీసీలు ఏకమవుతున్నారని గ్రహించిన పలు రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. మరింత ఐక్యంగా పోరాడితే ప్రతి డిమాండ్లను నెరవేర్చుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సాగర సంఘం నాయకులు జి.శివసాగర్, సత్యశీల సాగర్, వేముల సత్యం, వేముల తిరుపతయ్య, మత్స్యకార సహకార సంఘం నాయకులు బోల కృష్ణయ్య, సిద్ధుల శివ, మైనార్టీ సంఘం నాయకులు జహంగీర్, దళిత సంఘం నాయకులు బొట్క శేఖర్ లతో పాటు యాదవ, కురువ, రజక, నాయి బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, శాలివాహన కుల సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

చెరువులో ఈతకు వెళ్లి ఇద్దరు వ్యక్తులు గల్లంతు

హత్నూర, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి ఇద్దరు వ్యక్తులు గల్లంతైన సంఘటన హత్నూర మండలం బోర్పట్ల గ్రామ శివారులో గల భీముని చెరువులో శుక్రవారం చోటు చేసుకుంది.విశ్వసనీయ సమాచారం ప్రకారం బోర్పట్ల గ్రామంలో గత రెండు రోజులుగా జాతర ఉత్సవాలు జరుగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కొత్తగడికి చెందిన ప్రేమ్ కుమార్ (35) బోర్పట్ల లో జరుగుతున్న జాతర ఉత్సవాల్లో పాల్గొనేందుకు దప్పు నవీన్ కుమార్(25) ఇంటికి బంధువుగా వచ్చాడు.అయితే వీరిద్దరూ స్నానం చేసేందుకు గ్రామ సమీపంలోని భీముని చెరువుకు వెళ్ళారు.చెరువులో దిగి స్నానం చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఇద్దరు నీటి మునిగి గల్లంతయ్యారు. ఎంతో సేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్లి చూడగా గట్టు మీద వారి దుస్తులు కనిపించాయి. చెరువులో నీట

మునిగి ఉంటారని కుటుంబీకులు బోరున విలపించారు.స్థానిక తహసీల్దార్ ఫర్వీన్ షేక్, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. చీకటి పడే దాకా మృతదేల కోసం ముమ్మరంగా గాలించారు అయినప్పటికీ వారి మృత దేహాలు లభ్యం కాలేదు.

ఆకునూరులో జోరుగా అక్రమ ఇసుక రవాణా

● ఇసుక డంపును సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

చేర్యాల, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో ఉన్న పెద్ద వాగు నుండి యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. ఇటీవల అర్ధరాత్రి గ్రామ యువకులు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని అధికారులకు సమాచారం ఇచ్చి వాహనాలను సీజ్ చేయించిన విషయం తెలిసిందే.. అయినా ఇసుక అక్రమ రవాణా ఆగకుండా అడ్డు అదుపు లేకుండా పట్టపగలే ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు.దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వగా శు క్రవారం ఆకునూరు నుండి సుందరయ్య నగర్ కి ట్రాక్టర్ల ద్వారా తరలించి సుందరయ్య నగర్ లో డంపింగ్ చేసిన ఇసుకను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ.. అక్రమంగా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

● ఎస్ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణ పేట జిల్లా కేంద్రంలో శు క్రవారం వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిం చని వాహనాదారులకు వాహ నాలకు సంబంధించిన పత్రా లు లేనియెడల ఎలాంటి సమస్యలు ఎదురౌతాయి, సైబర్ నేరాలు, బ్యాంకులలో అమౌంట్ డ్రా చేసుకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధన తప్పకుండా పాటిం చాలని, మరియు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని, రహదారులపై షాపుల ముందల రోడ్లపై వాహనాలను నిల్పరాదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. వన్ వే రోడ్డు ఉన్న కానీ, వాహనాలను రాంగ్ రూట్లో, ఆపోజిట్ రూట్లో నడిపిస్తున్నారని అలా వెళ్లడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, అలాగే టౌన్‌లో సౌండ్ పొల్యూషన్ వచ్చే బైక్ లకు పెద్ద పెద్ద సౌండ్ వచ్చే సైలెన్సర్స్‌ని ఉపయోగించి ర్యాష్‌గా డ్రైవింగ్ చేయడం జరుగుతుంది అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ముఖ్యంగా వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగితే ఇంట్లో పెద్ద దిక్కు కోల్పోవడం జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరు వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండి, వాహనాలకు సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్లను తప్పకుండా కలిగి ఉండాలని ఒక వాహనానికి సంబంధించిన నెంబర్ ప్లేట్‌ను ఇంకో వాహనానికి ఉపయోగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్ల ఆధాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదు అని కోరారు. చిన్న చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని మైనర్లకు వాహనాలను ఇస్తే వాళ్ల తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని

హెచ్చరించారు. అలాగే ట్రిబుల్ రైడింగ్ వాహనాలు నడిపితే, మద్యపానం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్సై రేవతి, పోలీస్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ, రెవెన్యూ భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

నిర్మల్ బ్యూరో, ఏప్రిల్04 (జనంసాక్షి) :

అటవీ, రెవెన్యూ భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ, రెవెన్యూ భూ వివాదాల పరిష్కారంపై అధికారులతో ఆమె జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ, రెవెన్యూ శాఖల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఎకరా భూమి విలువైనదని, అటవీ, రెవెన్యూ భూముల హద్దులను తక్షణమే గుర్తించి, రెగ్యులర్ సర్వేలు నిర్వహించాలన్నారు. అక్రమంగా ఆక్రమించిన ప్రాంతాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా సర్వే అధికారులు మ్యాప్ లను తయారు చేయాలని, అటవీ, రెవెన్యూ శాఖలలో ప్రజల భూ సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. కోర్టు కేసులతో ముడిపడి ఉన్న భూ సమస్యలకు సంబంధించి కోర్టుల ఆదేశాల ప్రకారం అటవీ, రెవెన్యూ భూవివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నాగిని భాను, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, తహసీల్దార్ లు, పాల్గొన్నారు.

తడిసిన మిర్చి బస్తాలను కొనుగోలు చేయాలి

మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 04 (జనంసాక్షి) :

వ్యవసాయ మార్కెట్ ఎదురుగా జాతీయ ప్రధాన రహదారిపై భారీ రాస్తారోకో

రాత్రి అకాల వర్షం కారణంగా మహబూబాబాద్ జిల్లాలో తడిసిన మిర్చి బస్తాలను తక్షణమే కొనుగోలు చేసి వాటికి మద్దతు ధర కల్పించాలని మార్కెట్ ఎదురుగా ఉన్న నేషనల్ హైవే రోడ్డు మీద ధర్నా రాస్తారోకో నిర్వహించారు. బహుజన మేధావి డాక్టర్ వివేక్ మీడియాతో మాట్లాడుతూ దేశానికి వెన్నెముకగా ఉన్న రైతులను పట్టించుకోని ప్రభుత్వం వున్న ఒక్కటే లేకున్న ఒక్కటే అని, రైతులను ఏడిపించిన ప్రభుత్వాలు ఎక్కడ ఏనాడు కూడా ప్రభుత్వాలు నిలువలేదని గుర్తు చేశారు. జోరు వర్షంలో రైతుల మిర్చి బస్తాలు తడిసి ముద్దయితున్న తరుణంలో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్న కూడా వాళ్ల బాధలు చూడకుండా, మార్కెట్లో కనీస వసతులు కల్పించని అధికారులు సిగ్గుతో తల దించుకునేలా వ్యవహరించడంపై మండిపడ్డారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని తక్షణమే మిర్చి రైతులకు గిట్టుబాటు ధర 26వేల రూపాయలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్ చైర్మన్ సుధాకర్ వచ్చి మద్దతు ధర కల్పిస్తాం మిర్చి రైతులకు ప్రభుత్వం తప్పకుండా ఆదుకునే హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమణ చేశారు. శనివారం, ఆదివారం సెలవు ఉన్నా సరే మిర్చి రైతులకు కాంటలు చేసి ఇంటికి పంపించాలని వివేక్ డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ తో ఫోన్ లో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్. విష్ణు నాయక్, డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు కెలోత్ సాయి కుమార్,భూక్యా శ్రీకాంత్,గుగులోత్ సూర్య ప్రకాష్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం

సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం

హైదరాబాద్, శుక్రవారం 4 : (జనంసాక్షి)

ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజా భవన్ లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను లచ్చిరెడ్డి డిప్యూటీ సీఎం కు వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తో పాటు రాష్ట్ర స్థాయిలో మా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అనివార్యత ను వివరించారు. ఉద్యోగుల జేఏసీ చైర్మన్, నాయకుల వినతిపై సానుకూలంగా స్పందించిన బట్టి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని, త్వరలోనే పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేస్తామని హామీనిచ్చారు. డిప్యూటీ సీఎం ను కలిసిన వారిలో డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, జనరల్ సెక్రటరీ రమేష్ పాక తదితరులు ఉన్నారు.

షరతుల్లేకుండా సర్వీస్ కొనసాగిస్తూ జిపిఓగా తీసుకోవాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (జనంసాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం జిపిఓ తీసుకోవడం ఆహ్వానిస్తున్నాం కానీ ఎలాంటి షరతులు లేకుండా సర్వీస్ ను కొనసాగిస్తూ జిపిఓగా తీసుకోవాలని పూర్వ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లారం అర్జున్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం, భూభారతి చట్టం ద్వారా జీవో నెంబర్ 41 ద్వారా రాష్ట్రంలో 10,954 గ్రామ పరిపాలన అధికారులుగా పోస్టులను క్రియేట్ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామన్నారు. రెండురోజుల కిందట రాష్ట్ర ప్రభుత్వం సీసీఎల్ఏ అధికారులు, గ్రామ పరిపాలన అధికారులు తీసుకునే విషయంలో మార్గదర్శకాలను జారీ చేశారన్నారు.అందులో పూర్వ వీఆర్వో, వీఆర్ఏలుగా పనిచేసిన వారిని తిరిగి అప్షన్స్ ఇవ్వాలని కోరడం, ఈ జిపిఓ కొత్తగా వచ్చే పూర్వ విఆర్ఏ వీఆర్వోలకు ఏలాంటి సర్వీసును కూడా ఇవ్వబోమని ప్రభుత్వ స్పష్టం చేయడం బాధాకరమన్నారు. ప్రస్తుతం ఏదైతే జీతం తీసుకున్నారోఆ జీతం కొనసాగుతుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం మా మొర ఆలకించాలి

రాష్ట్ర ప్రభుత్వం రైతుల హక్కుల రక్షణ కోసం భూభారతి చట్టం 2024 తీసుకురావడం మేము ఆహ్వానిస్తున్నామని,ఈ చట్టం ద్వారా గ్రామస్థాయిలో 10954 గ్రామ పరిపాలన అధికారులు జిపిఓగా నియమించడం నిజంగా ఇది గొప్ప విషయంగా మేము అభివర్ణిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 2020 లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీఆర్వోలను ఐదువేల మందిని రద్దుచేసి ఇతర డిపార్ట్మెంట్లో బదలాయింపు చేసిందన్నారు. 2023లో వీఆర్ఏల పోరాటాల ఫలితంగా, నాటి రాష్ట్ర ప్రభుత్వం 20వేల వీఆర్ఏలను ప్రమోషన్ల పేరిట, జూనియర్ అసిస్టెంట్లు రికార్డర్ సెంట్లు క్లాస్ ఫోర్ ఎంప్లాయిలుగా కొద్దిమంది రెవెన్యూ శాఖలో సర్దుబాటు చేస్తే, (సుమారు 7000 మందిని) మిగిలిన 12 వేల మందిని మున్సిపల్ శాఖలో, మిషన్ భగీరథ, ఇరిగేషన్ శాఖలో సర్దుబాటు చేశారని, గ్రామ రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం కుప్పకూల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.చెట్టు కోగరుగా పుట్టకోగరుగా ఉద్యోగస్తుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వం వ్యవహరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ రెవెన్యూ వ్యవస్థను తిరిగి ఏర్పాటు చేస్తామని నాటి ప్రతిపక్ష నాయకులుగా ఉన్న నేటి ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చర్యలు తీసుకోవడం రైతులకు, గతంలో పనిచేసిన ఉద్యోగస్తుల ఆత్మగౌరవంతో గుర్తించడం గొప్ప శుభ పరిణామన్నారు. ప్రభుత్వం తిరిగి జిపిఓలుగా తీసుకునే క్రమంలో, ఎలాంటి షరతులు లేకుండా తీసుకోవాలన్నారు. ఒకవైపు ఎగ్జామ్ పెడతామని మరోవైపు సర్వీసు ఇవ్వలేమని చెప్పడం నిజంగా ఇది చాలా ఇబ్బందికరమైన పరిణామమన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రమోషన్లు రాక..

గ్రామస్థాయిలో వీఆర్ఏగా మేము 12 నుంచి 15 సంవత్సరాలు సర్వీస్ చేసి, నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వివక్షకు గురై ప్రమోషన్లు రాక అనేక రకాల ఇబ్బందులు పడ్డామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం కూడ వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వకుండా తసారం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జీవో నెంబర్ 39 ప్రకారం ఐదేళ్ల సర్వీసు నిండిన వీఆర్ఏలకు పదోన్నతులను కల్పించాలని మార్గదర్శకాలు ఉన్న వాటిని ఇంప్లిమెంట్ చేయలేదన్నారు.ప్రమోషన్లు లేక అతి తక్కువ వేతనాలతో అనేక రకాలుగా కుటుంబాలు ఇబ్బంది పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.వీఆర్ఏల పోరాట ఫలితంగా 80 రోజులకు పైగా సమ్మె చేశామని,నాడు 2022లో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టి మిలియన్ మార్చి తరహాలో పదిహేను వేల మందితో భాగ్యనగరంలో తమ హక్కుల సాధన కోసం హుస్సేన్ సాగర్ పై మానవహారాన్ని నిర్వహించామని, అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వం నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం, ఉన్న వీఆర్ఏలను 20వేల మందిని రెవెన్యూ డిపార్ట్మెంట్లో ప్రమోషన్లు ఇవ్వకుండా అక్కడ 7000 మందికి మాత్రమే ప్రమోషన్ ఇచ్చి మిగిలిన 12 వేల మందిని ఇతర డిపార్ట్మెంట్లోకి పదోన్నతుల పేరిట ఇతర శాఖలోకి పంపించి మమ్మల్ని ఇబ్బందికి గురి చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వం ఇలాంటి షరతులు లేకుండా సర్వీసును పూర్తిస్థాయిలో పునరుద్ధరణ చేయాలని,జిపిఓల కూడ గ్రేడింగ్ పెట్టాలని చూస్తుందని, ఇలాంటి గ్రేడింగ్ లేకుండా జిపిఓలను అందరినీ ఒకటే పోస్టులు నియమించాలని కోరారు.అదేవిధంగా ఎలాంటి ఎగ్జామ్ లేకుండా నేరుగా తీసుకోవాలన్నారు.

డాక్టర్ మల్లారం అర్జున్ పూర్వ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర నాయకులు

ఇప్పటికే చాలామంది ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 2012 2014 బ్యాచ్ల ద్వారా రిక్రూట్ అయ్యామని అలాంటి వారికి మళ్లీ ఎగ్జామ్ పెట్టి తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. మా డిపార్ట్మెంట్లో మమ్మల్ని తీసుకోవడంలో మళ్ళీ ఎగ్జామ్ పెట్టి తీసుకోవడం ఇది మమ్మల్ని కొంత ఇబ్బంది గురి చేసే అంశం అన్నారు.ఇప్పటికే 12 ఏళ్ల సర్వీస్ లలో మేము టీఎస్పీఎస్సీ నిర్వహించే డిపార్ట్మెంట్లు ఎగ్జాములు కూడా, ఉత్తీర్ణత పొందామని, కావున ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎగ్జామ్లు పెట్టి జిపిఓలుగా తిరిగి తీసుకోవాలని అనుకోవడం ఒకరకంగా గత ప్రభుత్వ వైఖరిని ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని, ఇది ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే అంశమన్నారు. సీఎం ఈ విషయంలో చొరవ తీసుకొని,సర్వీసును కొనసాగించి, ఎగ్జామ్ లేకుండా అర్హులైన వారిని తక్షణం తీసుకోవాలన్నారు.

గంజాయి కేసుల్లో మూలాల్లోకి వెళ్లి నేరస్తులను అరెస్ట్ చేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (జనంసాక్షి)

: గంజాయి కేసుల్లో రవాణాకు పాల్పడే వ్యక్తులను మాత్రమే కాకుండా గంజాయిని అందించేవాడితో పాటు దానిని స్వీకరించే వ్యక్తులను అరెస్టు చేయాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం ఫిబ్రవరి నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను సమీక్ష

జరిపడంతో పాటు పెండిరగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ పిలిపించడం కాకుండా, అధికారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతం కలుసుకోవడం లేదా పరిసరాల్లో వుందే వారి నుండి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితిగతులను అరా తీయాలని, ఆస్తి నేరాలకు సంబంధించి అధికారులు జైలు నుండి విడుదలయ్యే నిందితుల సమాచారాన్నిసేకరించాలని, ఈ ఆస్తి నేరాల్లో పోలీస్ హట్ స్పాట్‌లుగా గుర్తించి, అధికంగా నేరాలు జరిగే ప్రాంతాల్లో ముమ్మర పెట్రోలింగ్ నిర్వ హించాలని, ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యా దులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుం దని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, ఏ.ఎస్పీ మనాన్‌భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

గ్రామీణ నేపథ్యంలో ఎల్లమ్మ సినిమా

బలగం ఫేం, దర్శకుడు వేణు

పాలకుర్తిలో లోకేషన్ల పరిశీలన

పాలకుర్తి, ఏప్రిల్ 4(జనంసాక్షి)

తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో ఎల్లమ్మ చిత్రం ఉంటుందని ఇది అన్ని వర్గాలను అలరింప చేస్తుందని బలగం పేం, చిత్ర దర్శకుడు వేణు ఎల్లండి తెలిపారు. వేణు దర్శకత్వంలో నితిన్ హీరోగా, సాయిపల్లవి హీరోయిన్ గా తెరకెక్కుతున్న ఎల్లమ్మ చిత్రం షూటింగ్ కోసం శుక్రవారం జనగాం జిల్లా పాలకుర్తి మండలం కేంద్రానికి చిత్ర బృందం వచ్చారు. షూటింగ్ నిమిత్తం పాలకుర్తి పరిసర ప్రాంతాల్లోని లోకేషన్లను దర్శకుడు వేణు, చిత్ర బృందం పరిశీలించింది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో ఆసక్తికర కథాంశంతో రూపొందు తున్న ఈ చిత్రం షూటింగ్ చారిత్రక ప్రాముఖ్యత కలిగిన పాలకుర్తి పరిసర ప్రాంతాల్లో పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించేందుకు దర్శకులు వేణు నిర్ణయించుకున్నారు. చిందు యక్షగాన కళాకారుడు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య ఆయన నివాసంలో సత్కరించారు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ని దర్శకుడు వేణు బృందం మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి దర్శకుడు వేణును శాలువాతో సత్కరించారు. అనంతరం పాలకుర్తి మండలంలోని చౌరస్తాలో దర్శకులు వేణు, చిత్ర బృందాన్ని చూసిన స్థానికులు వారితో మాట్లాడారు. సినిమా విశేషాలను వారితో దర్శకుడు పంచుకున్నాడు. దసరాకి ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు దర్శకుడు వేణు తెలిపారు. బలగం సినిమాను ఏ విధంగా ఆదరించారో ఎల్లమ్మ చిత్రాన్ని సైతం ఆదరించాలని కోరారు.

అకాల వర్షంతో కుదేలైన రైతన్నలు

మంగపేట ఏప్రిల్ 04 (జనంసాక్షి) :

మండల వ్యాప్తంగా సాయంత్రం వేళలో కురిసిన అకాల భారీ వర్షానికి పంట నష్టం జరిగి రైతన్నలు కుదేలయ్యారు. గురువారం సాయంత్రం నుండి రాత్రి వరకు కురిసిన భారీ వర్షానికి రైతన్నలు పండించిన వరిధాన్యం, మొక్కజొన్న, మిరపకాయలు తడిసి ముద్దవ్వడంతో రైతన్నలు కన్నీరు మున్నీరయ్యారు. అలాగే నర్సాపూర్ బోరు నుండి చెరుపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో ఓ రైతు 6 ఎకరాల వరి ధాన్యాన్ని పంట కల్లాల్లో అరబోయగా వానదాటికి పూర్తిగా కలిసి ముద్ద అయ్యాయని రైతు తెలిపారు. మండల వ్యాప్తంగా ఒక్కసారిగా గాలితో కూడిన వర్షం కురవడంతో వివిధ గ్రామాలలో వరి పంట, మొక్కజొన్న,మిరప పంటలు సైతం నేల కోరిగాయి అని రైతులు తెలిపారు.

బాసర వేద పాఠశాల విద్యార్థి మృతి

ముధోల్, ఏప్రిల్ 04 (జనం సాక్షి)

పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి కొలువైనటువంటి బాసర లోని వేద పాఠశాల చిన్నారుల పై ఘటనలు కలకలం రేపుతున్నాయి. గత మార్చి నెలలో వేద పాఠశాల విద్యార్థి పై దాడి ఘటన మరువక ముందే మరొక విద్యార్థి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా కేంద్రానికి చెందిన మణికంఠ (16) అనే వేద పాఠశాల విద్యార్థి వేద పాఠశాలలో మూడవ సంవత్సరం చదువుతున్నాడు. కాగా ఉదయం పాఠశాల నుంచి అదృశ్యమై అతడు బాసర గోదావరి నదిలోని గంగా హారతి ఘాట్ – 2 లో శవమైతేలాడు. నది ఒడ్డున గల విద్యుత్ మోటారు వైరు కనెక్షన్ ఇవ్వడానికి ప్రయత్నించగా విద్యుత్తు షాక్కు తగిలి విద్యార్థి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఏదేమైనాప్పటికీ వేద పాఠశాల నిర్వాహకులు విద్యార్థుల ద్వారా ఇలాంటి పనులు చేయించడంతో అమాయకమైన విద్యార్థుల ప్రాణాలు గాల్లో కలిసిపోవడం హృదయ విధారకమాన ఘటనని వాపోతున్నారు. గత మార్చ్ 21న వేద పాఠశాల విద్యార్థిపై దాడి ఘటన మరువకముందే తాజాగా అదే పాఠశాలలోనీ విద్యార్థి చనిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆ వేద పాఠశాలలో నిఘా నేత్రాలు (సిసి ఫుటేజ్) మాయమైనట్లు సమాచారం.ఈ ఘటన సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ విషయమై బాసర ఎస్సై గణేష్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

దాడి ఘటన మరువక ముందే మరొక ఘటన

అనుమానాలకు తావిస్తున్న చిన్నారుల వరస సంఘటనలు

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

చిగురుమామిడి, ఏప్రిల్ 04(జనం సాక్షి)

దేశవ్యాప్తంగా ప్రజలలో భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించడానికి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అంబేద్కర్ ఫోటో ,రాజ్యాంగం పుస్తకం చేతబూని గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలందరూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కంకణ బద్ధులై పనిచేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కుట్రలను చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం గాంధీజీ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తూ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతున్నామని, ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, మాజీ జడ్పిటిసి గీకురు రవీందర్, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, యువజన నాయకులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
05 ఏప్రిల్ 2025

పెద్ద శబ్దం కలిగించే సైలెన్సర్లు ఇక సీజ్

- స్పందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- జనంసాక్షి కథనానికి స్పందన

ఆదిలాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : "దడ పుట్టిస్తున్న సైలెన్సర్లు" అని ఇటీవల ఆదిలాబాద్ జిల్లా ప్రతినిది లింగంపల్లి కృష్ణ జనంసాక్షి దినపత్రికలో రాసిన ఈ కథనంపై జిల్లా పోలీసు యంత్రాంగంలో ఓ చర్చ కొనసాగింది. ఇటీవల జిల్లాకు కొత్తగా ఎస్పీ గా వచ్చిన అఖిల్ మహాజన్ దీనిపై స్పందించారు. జిల్లాలో ఇక నుంచి ఎక్కువ శబ్దాలు కలిగించే వాహనాలపై తగు చర్యలు చేపట్టి కేసులు నమోదు చేయబడతాయని జిల్లా ఎస్పీ ఆదేశాలు జారి చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలో పెద్ద శబ్దాలు కలిగించే సైలెన్సర్లను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.. వాహనాలకు కంపెనీ నుండి వచ్చిన సైలెన్సర్లు కాకుండా వాటిని తొలగించి అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను అమర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దడ పుట్టిస్తున్న టూ వీలర్ల డబుల్ సౌండ్ "సైలెన్సర్లు"

ముఖ్యంగా యువత కొందరు విద్యార్థులు శబ్దం వచ్చేలా సైలెన్సర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించడం జరుగుతుంది, ఇకనుండి వాటిపై పూర్తి కట్టడి చేయనున్నట్లు తెలిపారు. అలాంటి వాహనాలను సీజ్ చేయడంతో పాటు పబ్లిక్ న్యూసెన్స్ కేసు మరియు ఎంవియాక్ట్ కేసులు నమోదు చేయబడతాయని వాహనాన్ని సీస్ చేసి కంపెనీ నుండి ఉన్నటువంటి సైలెన్సర్ని అమర్చిన తర్వాతనే వాహనాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, వాహనదారులు,

తల్లిదండ్రులు, యువత వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సౌండ్ పొల్యూషన్ అరికట్టాలని తెలిపారు. ఇతర సైలెన్సర్లను ఏర్పాటు చేసి రోడ్లపై తిరగడానికి అనుమతి లేదు అని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లను అమర్చిన 50 వాహనాలను సీజ్ చేసి వాటి సైలెన్సర్లను స్వాధీనపరచుకోవడం జరిగింది అని తెలిపారు. కంపెనీ నుండి వచ్చే సైలెన్సర్లను ఏర్పాటు చేసుకున్న తర్వాత వాహనాలకు జరిమానాలు విధించి విడిచిపెట్టడం జరుగుతుందని తెలిపారు.

ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- టిఎంయూ రాష్ట్ర అధ్యక్షులు ఏఆర్ రెడ్డి

నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పర్చాలని తెలంగాణ మాజ్దుర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏఆర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన నిర్మాల్లో మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల జీవితాలతో ప్రభుత్వాలు అటాలాడుకుంటున్నాయని,గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారని, ఈచ్చిన హామీని గాలికి వదిలేసి ఆర్టీసీ కార్మికులను నిట్టనిలువునా ముంచారని ఎద్దేవాచేశారు. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల్లో హమీ ఇచ్చి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన తర్వాత పదిహేను నెలలు గడుస్తున్నా ఏఒక్క హామీని నెరవేర్చలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ఇప్పటి వరకు ఉసేలేదని ఇప్పటి కయినా ముఖ్యమంత్రి చొరవ చూపాలని పాత డి. ఏ.ఏరియర్స్ ఇవ్వాలి,2017 పేస్కేల్ కు సంబందించిన ఏరియర్స్ ఇవ్వాలని, 2021 కొత్త పీ.ఆర్.సి.ఇవ్వాలి.రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసే ఆపాయింట్ డేట్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

చెరువులు-కుంట కట్టలను తొలగిస్తున్న ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

- తలకొండపల్లి ఎఫ్‌సిఎస్ చైర్మన్ బోల్ల యాదగిరి ముదిరాజ్

తలకొండపల్లి, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : మండలంలోని చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి

కాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తలకొండపల్లి ఎఫ్ సి ఎస్ చైర్మన్ బొల్లా యాదగిరి కోరారు.శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ..మండల పరిధిలోని చెన్నారం గ్రామ సమీపంలోని గుండప్ప కుంట కట్టను గత రెండు రోజులుగా జెసిబి హిటాచిలతో కొంతమంది ఆక్రమణదారులు తొలగించినట్లు పేర్కొన్నారు.ముదిరాజులు మత్స్యకారులు,చేపల పెంపకం అమ్మకాలపై జీవనం సాగిస్తున్నామని అలాంటి చెరువులు కుంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకొని గ్రామీణ కుంటలను కాపాడాలని కోరారు.మండలంలో ఇప్పటికే పదుల సంఖ్యలో చెరువుల కుంటలో కనుమరుగైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల నిర్లక్ష్యంతో పలు చెరువులు,కుంటలు ఆక్రమణకు గురవుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులు కుంటలు తొలగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తలకొండపల్లి మండలంలో ఉన్న చెరువులను,కుంటలను గుర్తించి వాటికి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు.

నివేదిక పంపి చర్యలు చేపడుతాం

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : అకాల వర్షానికి దెబ్బతిన్న పంటల నివేదికలను, ప్రభుత్వానికి పంపించి చర్యలు చేపడతామని రైతులకు, కలెక్టర్ హనుమంతరావు భరోసా ఇచ్చారు. గురువారం కురిసిన అకాల వర్షం ,ఈదురు గాలులు, వడగళ్ల వానతో జిల్లాలో వరి పంటలు, కూరగాయలతో పాటు ఇతర తోటలు, చాలావరకు దెబ్బతిన్నాయి. శుక్రవారం కలెక్టర్ తుర్కపల్లి మండలంలోని పంట పొలాలు పొలాలు ,తోటలను నష్టపోయిన రైతులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పంటలను, తోటలను పరిశీలించ నున్నట్లు తెలిపారు. నష్టపోయిన ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని కలెక్టర్ రైతులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో తహసిల్దార్ దేశ్యనాయక్ , హార్టికల్చర్ అధికారి సుభాషిణి, యం పి డి ఓ, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను కాపాడుకుందాం

- పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : జాతి సంపద అయిన మహనీయుల ఆశయాలను, లక్ష్యాలను కాపాడటంతోపాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి దేశ వ్యాప్తంగా 'జై బాపు-జై భీమ్-జై సంవిధాన్' అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ కంటి మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం మదీనాగూడ కిన్నెర గ్రాండ్ హెూటల్లో శుక్రవారం ఏర్పాటుచేసిన శేరిలింగంపల్లి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జై బాపు-జైభీమ్-జై సంవిధాన్ అభియాన్ సన్నాహక కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని, గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న భారతీయ జనతాపార్టీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని, రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీస్కొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కలరాస్తుందని అన్నారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ

రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పిలుపు మేరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్, ఏఐసిసి కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, చేవెళ్ల శేరిలింగంపల్లి నియోజకవర్గం జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ అభియాన్ కోఆర్డినేటర్ గుత్తా అమిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి భీమ్ భరత్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పూజిత గౌడ్, డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా అధ్యక్షులు, మహిళా నాయకులు, టెంపుల్ కమిటీ మెంబర్స్, యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్.సి, బిసి, ఓసి, ఎస్టీ, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి

మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మైక్రో యాక్షన్ ప్లాన్ అవగాహన సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి సూపర్వైజర్స్, స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలు అందించాలని, సూపర్వైజర్స్ ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు టీకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా పుట్టిన దగ్గర నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ అంగన్వాడి సెంటర్లో ఉన్న పిల్లలకి ఈనెల ఏడవ తేదీ నుండి కంటి పరీక్షలు చేయబడునని దీనిని ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ మురారి టీకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్,సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్స్ శారదా, గీత సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

బంగారం ఇంకెప్పుడు ఇస్తారు..?

కొల్చారం, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : కొల్చారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్ లబ్ధిదారులకు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో సుమారు 100 చెక్కులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, కరెంటు ఉమాదేవి రాజా గౌడ్, కొల్చారం గ్రామ ఉపసర్పంచ్ చెన్నయ్య వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా మేఘమాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష 116 ఇచ్చిన మాట వాస్తవమని కాంగ్రెస్ పార్టీ అధికారంకి రాగానే తులం బంగారం ఇస్తామన్న మాట ఎక్కడికి వెళ్లిందని ఎద్దేవ చేశారు. మోసాలకు పుట్టినిల్లు కాంగ్రెస్ పార్టీని టిఆర్ఎస్ ప్రభుత్వం చేసేది చెబుతుందని చెప్పింది చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యమత్యంగా సాగితేనే గుర్తింపు..

- ముదిరాజ్‌ల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : కలిసికట్టుగా ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే గుర్తింపు సాధ్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్‌లో ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజకీయ చైతన్యం అలవర్చుకోవాలన్నారు. రాజకీయ చైతన్యంతోనే జాతి మనుగడ సాధ్యమని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని స్పష్టం చేశారు. ముదిరాజుల సుదీర్ఘ డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే విషయంతో పాటు మత్స్యకార సంఘాలకు వడ్డీ లేని ఋణాలు, చేపల మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు

మరికొన్ని అంశాలను ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్, రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జగన్మోహన్, మాజీ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్, డీఎల్ పాండు, చేన్నవేని రాములు, సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొక్కాల రాములు, చొప్పరి రామచంద్రం, రెడ్డబోయిన గోపి, హనుమండ్లు, వెంకటస్వామి, ముత్యాల శ్రీనివాస్, దేవరాజు, పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవంలో స్వార్థ రాజకీయాలు

కొల్చారం, ఏప్రిల్ 4 (జనం సాక్షి) : కొల్చారం మండలంలోని చిన్నగన్పూర్ గ్రామంలో శుక్రవారం జరగాల్సిన పిఎం శ్రీ మండల పరిషత్ హై స్కూల్ అన్యూల్ డే సెలబ్రేషన్ ప్రోగ్రాం రాజకీయ వేదికగా మారిందని మండల బి జె పి అధ్యక్షులు పంతులు హరీష్ విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా జరగాల్సిన ప్రోగ్రాం చిన్నగన్పూర్ గ్రామానికి చెందిన రాజకీయ నాయకులు వారి వ్యక్తిగత స్వార్థాల కోసం సాయంత్రం 6 గంటలకు జరగాల్సి ఉండగా, ప్రోగ్రాం 8:30 వరకు స్టార్ట్ చేయకుండా దానివల్ల ఆ స్కూలుకు సంబంధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఇబ్బంది పడ్డారని అన్నారు. అలాగే ఈ పాఠశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి గాని, ఎమ్మెల్యే నుంచి గాని ఎటువంటి నిధులు మంజూరు చేయకుండా ఆ సభని రాజకీయ స్వార్థం కోసం వాడడం జరిగిందని విమర్శించారు. చిన్న ఘనపూర్ సంబంధించిన పాఠశాలకు ప్రధానమంత్రి శ్రీ నుంచి నిధులు వచ్చాయి, కానీ దాన్ని నాయకులు, అధికారులు గుర్తించకపోవడం బాధాకరమని ఇటువంటి పాఠశాలకు సంబంధించిన కార్యక్రమాలని రాజకీయాలకు వాడకుండా ఉండాల్సిందని అన్నారు.

లక్ష్యాన్ని చేధించిన కల్లూరి చందన రావు

- ఎంబీబీఎస్ డాక్టర్‌గా పట్టా స్వీకరణ

శివ్వంపేట, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : మధ్యతరగతి కుటుంబంలో జన్మించినప్పటికీ ఇంతింతై వటూడింతై అన్నచందన చిన్నతనంలోనే నువ్వు పెద్దయ్యాక ఏమి అవుతావని స్నేహితులు, బంధువులు చందన రావును అడిగినప్పుడు తాను డాక్టర్ ను నవ్వుతానంటూ వారికి సమాధానం ఇచ్చేది. చిన్నప్పుడే తన మనసులో దృఢమైన సంకల్పంతో తాను అనుకున్న లక్ష్యాన్ని చేరిన డాక్టర్ కల్లూరి చందన రావుపై ప్రత్యేక కథనం...

శివ్వంపేట మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు కీర్తన దంపతులకు 16-5-2002 రోజున తన అమ్మమ్మ గారి ఊరైన యాదాద్రి- భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో చందన రావు (స్వీటీ) జన్మించారు. నగరంలోని సుచిత్ర ప్రాంతంలో నివాసం అంటూ అక్కడే ఉన్న సెయింట్ ఆంథోనీ స్కూల్ లో ఒకటవ తరగతి నుంచి ఐదో తరగతి వరకు 2007 నుంచి 2011 వరకు చదువుకున్నారు. 2011 నుంచి 2017 వరకు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు గుండ్లపోచంపల్లి గ్రామ శివారులో ఉన్న డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో చందనరావు తన విద్యను కొనసాగించారు. పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన చందన ఏ గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించారు. 2017 నుంచి 2019 వరకు కూకట్ పల్లిలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో స్వీటీ ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేశారు. అయితే

ఇంటర్‌లో కూడా అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించడంతో 2019 నుంచి 2024 వరకు మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో మెడిసిన్ చదివారు. ఈ సమయంలో ఆమె చాలా కష్టపడి ఏదేమైనా సరే తన అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే అంకుటిత దీక్షతో బంధువుల ఇళ్లల్లో జరిగే వివాహాది శుభకార్యాలకు కానీ, ఇతర ప్రోగ్రాంలో కానీ వెళ్లకుండా, కార్య క్షేత్రంలో నిమగ్నమై, క్లిష్టతరమైన అంశాలను తనదైన శైలిలో పరిష్కరించుకుంటూ, తన ప్రతిభ పాటవాలతో మెడిసిన్ పూర్తి చేశారు. 2024 నుంచి ఏప్రిల్ 3, 2025 వరకు హౌస్ సర్జన్ ఇంటెన్షన్ షిప్ పూర్తిచేశారు. ఏప్రిల్ 4 శుక్రవారం మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ డాక్టర్ పట్టా సర్టిఫికెట్ డాక్టర్ చందన రావు అందుకోనున్నారు. అయితే చందన రావు శివంపేట మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామం నుంచి

డాక్టర్ పట్టా సర్టిఫికెట్ అందుకోబోతుందన్న విషయం తెలుసుకున్న ఎదుల్లాపూర్ గ్రామస్తులు సైతం, చందన రావు ను అభినందిస్తూ, హృదయపూర్వక కృతజ్ఞత తెలియజేశారు. స్వీటీ చిన్నప్పటి నుంచి చదువుతోపాటు క్రీడారంగంలో సైతం రాణించేది, సమయం దొరికినప్పుడల్లా షటిల్ ఆడటం, పుస్తకాలు చదవడం, జిమ్‌కు వెళ్లడం చేసేది. మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్లారెడ్డి విద్యా సంస్థల ఛాన్స్ లర్ డాక్టర్ కెవి సుధారమణ, వైస్ ఛాన్స్ లర్, పి. బాలకృష్ణ శెట్టి, మల్లారెడ్డి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ సిహెచ్ భద్రారెడ్డి, వైస్ చైర్మన్ ప్రీతిరెడ్డిలతోపాటు మరికొందరు ప్రముఖులు హాజరయ్యారు. ప్రముఖుల చేత చందన రావు ఎంబిబిఎస్ డాక్టర్ పట్టా సర్టిఫికెట్ అందుకున్నారు.

యాపిల్ ఆగమాగం

- టారిఫ్‌ల దెబ్బతో ధరల పెంచే అవకాశం
- భారత్‌లో రూ.2 లక్షలకు చేరనున్న ప్రీమియం మోడళ్ల ధరలు

జనంసాక్షి: విదేశాలతోపాటు చైనా దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలు ప్రపంచ టెక్ పరిశ్రమలో ప్రకంపనలు సృష్టించాయి. ఈ పరిణామాల కారణంగా యాపిల్ ఐఫోన్ ధరలు 40 శాతం వరకు పెరగవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ వంటి ప్రీమియం మోడళ్ల ధరలు భారతదేశంలో రూ.2 లక్షలకు చేరే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. చైనాలో మౌలికసదుపాయాలు, ఉద్యోగులు అధికంగా ఉండడంతో అమెరికా కంపెనీలు తయారీ యూనిట్లను ప్రారంభించాయి. అందులో భాగంగా యాపిల్ సంస్థ కూడా చైనాలో తయారీని మొదలు పెట్టింది. ట్రంప్ మరోసారి అమెరికా అధ్యక్ష పగ్గాలు చేతపట్టిన తర్వాత చైనా వంటి దేశాల్లో తయారీని ప్రారంభించిన యూఎస్ కంపెనీలు స్వదేశంలో ప్లాంట్లు పెట్టేలా తాజా సుంకాలు విధిస్తున్నట్లు చెప్పారు. ఈ సుంకాలు యాపిల్‌ను ఇరకాటంలో పడేశాయి. కంపెనీ ఇప్పటికీ ఐఫోన్లను చైనాలో అసెంబుల్ చేస్తోంది. అమెరికా సుంకాలతో సంస్థ 54 శాతం క్యుములేటివ్ టారిఫ్ రేటును ఎదుర్కోనుంది. యాపిల్ ఈ ఖర్చులను వినియోగదారులకు బదిలీ చేయాలని నిర్ణయించుకుంటే ప్రస్తుతం 799 (సుమారు రూ.68,000) ధర ఉన్న ఎంట్రీ-లెవల్ ఐఫోన్ 16, 1,142 డాలర్లకు (సుమారు రూ.97,000) పెరుగుతుంది. ఇది 43 శాతం పెరిగే అవకాశం ఉంది. అధునాతన ఏఐ సామర్థ్యాలు, 1 టీబీ స్టోరేజ్ కలిగిన ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ వంటి ప్రీమియం మోడళ్లు 2,300 డాలర్లు (సుమారు రూ.1.95 లక్షలు) చేరుకోవచ్చు. యాపిల్ ఇంటెలిజెన్స్ వంటి కొత్త ఫీచర్లకు ఆదరణ అంతంతమాత్రంగా ఉండటంతో ఇప్పటికే ప్రధాన మార్కెట్లలో ఐఫోన్ అమ్మకాలు ఒత్తిడికి లోనవుతున్నాయి. అధిక ధరలు డిమాండ్‌ను మరింత తగ్గిస్తాయి. ఇది చైనా వెలుపల ఎక్కువ ఫోన్లను తయారు చేసే, టారిఫ్‌ల వల్ల తక్కువ ప్రభావితమయ్యే శామ్‌సంగ్ వంటి ప్రత్యామ్నాయ కంపెనీ ఉత్పత్తుల వైపు వినియోగదారులను ఆకర్షించే అవకాశం ఉంది. అమెరికా ప్రభుత్వం నుంచి యాపిల్ గతంలో టారిఫ్‌ల నుంచి మినహాయింపులను పొందగ లిగినప్పటికీ, ఈసారి అటువంటి సౌలభ్యం లేదని ఇప్పటికే అధికార వర్గాలు స్పష్టతనిచ్చాయి. వియత్నాం, ఇండియాలోనూ యాపిల్ ఉత్పత్తులను తయా రు చేస్తోంది. అయితే వియత్నాంపై 46 శాతం సుం కాన్ని, భారత దేశంపై 26 శాతం సుంకాన్ని విధిం చారు. ఇవి చైనా సుంకాల కంటే తక్కువగానే ఉన్నాయి. అయితే కంపెనీ ఇండియా వంటి దేశాల్లో ఉత్పత్తిని పెంచుతుందా లేదా అనే విషయంపై ప్రకటన రావాల్సి ఉంది.



కొత్త రీచార్జ్ ప్లాన్ అదుర్స్..

- 251జీబీతో 2 నెలల వ్యాలిడిటీ..

ప్రైవేట్ టెలికాం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచడంతో చాలా మంది వినియోగదారులు ప్రభుత్వ రంగ టెలికాం ప్రొవైడర్ బీఎస్ఎన్ఎల్ వైపు దృష్టి సారిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనింత మంది యూజర్లను ఆకర్షించడానికి బీఎస్ఎన్ఎల్ కొత్త ప్లాన్లను ప్రవేశపెడుతోంది. దాని తాజా ఆఫర్లలో ఒకటైన రూ.251 ప్రీపెయిడ్ డేటా ప్లాన్ మార్కెట్‌లో పోటీని రేకెత్తిస్తోంది. బీఎస్ఎన్ఎల్ కొత్తగా ప్రవేశపెట్టిన రూ.251 ప్లాన్ 60 రోజుల వ్యాలిడిటీతో 251 జీబీ హైస్పీడ్ డేటాను అందిస్తుంది. పెద్ద మొత్తంలో కంటెంట్‌ను స్ట్రీమ్ చేసేవారికి, ముఖ్యంగా ఐపీఎల్ 2025 మ్యాచ్‌లను బఫరింగ్ లేకుండా ఆస్వాదించాలనుకునే క్రికెట్ అభిమానులకు ఇది అద్భుతమైన ఎంపిక. అయితే, ఇది పరిమిత కాల ఆఫర్, కాబట్టి దీనిని సద్వినియోగం చేసుకోవాలనుకునే వినియోగదారులు వెంటనే బీఎస్ఎన్ఎల్ యాప్ లేదా వెట్‌సైట్ ద్వారా రీఛార్జ్ చేసుకోవాలి. రీచార్జ్ చేసుకునేవారు ముందుగా గమనించాల్సిన విషయం ఏమిటంటే ఇది డేటా-ఓన్లీ ప్లాన్. అంటే ఇందులో అపరిమిత కాలింగ్ లేదా ఎస్ఎంఎస్ ప్రయోజనాలు ఉండవు. మీకు ఆ సేవలు అవసరమైతే అదనపు రీఛార్జ్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. ప్రైవేట్ టెలికాం ప్రొవైడర్ల నుండి పెరుగుతున్న డేటా ఖర్చుల నేపథ్యంలో బీఎస్ఎన్ఎల్ కొత్త ప్లాన్ బడ్జెట్ ఫ్రెండ్లీ డేటా ఎంపిక కోసం చూస్తున్నవారికి ఇది అనువైన ప్లాన్.

మరో కొత్త ట్రెండ్!..

క్రికెట్ ప్లేయర్ అవతారమెత్తిన శామ్ ఆల్ట్‌మాన్

జిబ్లీ స్టైల్ ఫోటోలు సోషల్ మీడియాలో దుమారం రేపుతున్న సమయంలో.. ఓపెన్ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మాన్ మరో ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. యానిమే స్టైల్ ఫోటోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసారు. ఇది ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అయింది. దీనిపై నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. శామ్ ఆల్ట్‌మాన్ యానిమే స్టైల్ ఫోటో గమనించినట్లయితే.. ఆల్ట్‌మా న్ టీమిండియా జెర్సీ వేసుకుని, చేతిలో బ్యాట్ పట్టుకుని.. కళ్ళు బంతిని చూస్తున్నట్లు ఉండటం చూడవచ్చు. మొత్తానికి శామ్ ఆల్ట్‌మాన్ క్రికెటర్ అవతారమెత్తాడు. ఫోటో షేర్ చేస్తూ.. "ప్రాంప్ట్: యానిమే స్టైల్‌లో క్రికెట్ ఆటగాడిగా శామ్ ఆల్ట్‌మాన్" అని పేర్కొన్నాడు. శామ్ ఆల్ట్‌మాన్ టీమిండియా జెర్సీ వేసుకోవడం చాలామందిని ఆకర్శించింది. మీరు ఇండియా తరపున ఆడుతున్నావా?, అని ఒకరు కామెంట్ చేస్తే.. మరొకరు భారతీయ వినియోగదారులను ఆకర్శించడానికి శామ్ ప్రయత్నిస్తున్నాడని అన్నారు. భారతదేశం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఆధిపత్యాన్ని చెలాయిస్తూ.. ప్రపంచాన్ని అధిగమిస్తోందని చెప్పిన కొన్ని గంటల తరువాత ఆల్ట్‌మాన్ ఈ పోస్ట్ చేశారు. ఫిబ్రవరిలో భారతదేశ పర్యటన సందర్భంగా కూడా ఏఐ రంగంలో ఇండియా ప్రాముఖ్యతను శామ్ హైలెట్ చేశారు.

అర్థాంగి సలహా

జీవితాన్నే మార్చేసింది..

సుందర్ పిచాయ్ గూగుల్ సీఈఓ కావడంలో 'అంజలి పిచాయ్'ది కీలకపాత్ర

జనంసాక్షి: ఎక్కువ జీతం తీసుకుంటున్న సీఈఓల జాబితాలో 'సుందర్ పిచాయ్' ఒకరు. ఈయన నేడు ఈ స్థాయిలో ఉండటానికి కారణం ఒక సలహా అని, ఆ సలహా ఇచ్చిన వ్యక్తి తన భార్య 'అంజలి పిచాయ్' అని బహుశా చాలామందికి తెలుసుండకపోవచ్చు. ఈ కథనంలో అంజలి పిచాయ్ గురించి వివరంగా తెలుసుకుందాం. రాజస్థాన్‌లో జన్మించిన అంజలి, ఖరగ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఆ సమయంలో సుందర్ పిచాయ్‌తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారింది. చదువు పూర్తయిన తరువాత పిచాయ్ ఉద్యోగం కోసం అమెరికా వెళ్ళిపోయాడు, అంజలి మాత్రం ఇండియా లోనే ఉద్యోగంలో చేరింది. ఆ తరువాత సుందర్ పిచాయ్, అంజలి పెళ్లి చేసుకున్నారు. మొదట అంజలి తన కెరీర్‌ను యాక్సెంచర్‌లో బిజినెస్ అనలిస్ట్‌గా ప్రారంభించింది. ఈ ఉద్యోగంలో మూడేళ్లు ఉన్న తరువాత.. ప్రముఖ ఆర్థిక సాఫ్ట్‌వేర్ కంపెనీ అయిన ఇంట్యూట్‌కు మారింది, ప్రస్తుతం ఆమె అక్కడ కీలక నిర్వహణ పాత్రను పోషిస్తోంది. అంజలి పిచాయ్.. ఇంట్యూట్‌లో కెమికల్ ఇంజనీర్ అండ్ బిజినెస్ ఆపరేషన్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. చాలామందికి సుందర్ పిచాయ్ గూగుల్ సీఈఓగా మాత్రమే తెలుసు, కానీ ఒకానొక సందర్భంలో ఆయన గూగుల్ కంపెనీ వదిలేయాలనుకున్నారు. గూగుల్ సంస్థలో ఉన్నత ఉద్యోగిగా ఉన్నప్పుడు మైక్రోసాఫ్ట్ సీఈఓ పోస్ట్ ఆఫర్ చేసింది, ట్విటర్ కంపెనీ కూడా మంచి జాబ్ ఆఫర్ ఇచ్చింది. మైక్రోసాఫ్ట్, ట్విటర్ కంపెనీలలో జాబ్ ఆఫర్ రావడంతో.. సుందర్ పిచాయ్ గూగుల్ జాబ్ వదిలేయాలకున్నాడు. ఆ విషయాన్ని తన భార్య అంజలికి చెప్పినప్పుడు.. ఆమె వద్దని వారిస్తూ.. గూగుల్ సంస్థలోనే మంచి ఫ్యూచర్ ఉందని సలహా ఇచ్చింది. ఆ సలహా తీసుకున్న పిచాయ్.. ఆ తరువాత కంపెనీ సీఈఓగా ఎంపిక య్యాడు. సుందర్ పిచాయ్ ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన టెక్ లీడర్లలో ఒకరిగా ఎదగడానికి అంజలి మద్దతుగా నిలిచారు. సుందర్ తదుపరి చదువుల కోసం అమెరికాకు వెళ్లినప్పుడు చాలా కాలం విడిపోయిన తర్వాత కూడా.. అంజలికి అతనిపై ఉన్న దృఢమైన నమ్మకం అతని విజయంలో కీలక పాత్ర పోషించింది. సుందర్ పిచాయ్, అంజలి.. ఇప్పుడు కాలిఫోర్నియాలోని లాస్ ఆల్టోస్ హిల్స్‌లో వారి ఇద్దరు పిల్లలు కావ్య, కిరణ్‌లతో నివసిస్తున్నారు. 2023లో ఆమె వృత్తిపరమైన విజయాలు.. సహకారాలకు గాను ఐఐటీ ఖరగ్‌పూర్ ఆమెను విశిష్ట పూర్వ విద్యార్థి అవార్డుతో సత్కరించింది. అంజలి మొత్తం సంపద రూ.830 కోట్ల కంటే ఎక్కువ ఉంటుందని సమాచారం.

ఇకపై రైల్లోనూ

లగేజీపై చార్జీల మోతే..

భారతీయ రైల్వే వివిధ తరగతుల్లోని ప్రయాణీకులకు లగేజీ నిబంధనలను సవరించింది. ఇవి ఏప్రిల్ 1, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి. ప్రయాణీకులను నియంత్రించడం, భద్రతను మెరుగుపరచడం, రైలులో స్థలాన్ని సమర్థవంతంగా ఉపయోగించేలా చూడటం దీని లక్ష్యమని అధికారులు తెలిపారు. మారిన నిబంధనల ప్రకారం ప్రయాణికులు ఎంత లగేజీని తీసుకెళ్లాలి..ఎలాంటి వస్తువులను తీసుకెళ్లాలో కింద తెలుసుకుందాం. కొత్త మార్గదర్శకాల ప్రకారం ఫస్ట్ క్లాస్ ఏసీలో ప్రయాణించే ప్రయాణికులు అదనపు ఛార్జీలు లేకుండా 70 కిలోల లగేజీని తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. సెకండ్ క్లాస్ ఏసీలో ప్రయాణించే వారు 50 కిలోల వరకు తీసుకెళ్లవచ్చు. స్లీపర్ క్లాస్ ప్రయాణికులకు ఉచిత అలవెన్స్‌లో భాగంగా 40 కిలోలను అనుమతిస్తారు. సెకండ్ క్లాస్ నాన్ ఏసీకి ఉచిత లగేజీ పరిమితిని 35 కిలోలుగా నిర్ణయించారు. ప్రయాణికులు రైల్వే అనుమతించిన బరువు కంటే అధికంగా లగేజీ తీసుకెళ్తే అదనపు ఛార్జీలు చెల్లించాల్సిందే. లగేజీ బరువుగా లేదా భారీగా ఉంటే దానిని కంపార్ట్‌మెంట్‌లోకి అనుమతించరు. బదులుగా ప్రత్యేక లగేజీ వ్యాన్‌లో తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ పరిమాణానికి సంబంధించి కూడా రైల్వే స్పష్టమైన వివరాలు వెల్లడించింది. లగేజీకి గరిష్టంగా అనుమతించిన కొలత (పొడవు ం వెడల్పు ంఎత్తు) 160 సెం.మీ (62 అంగుళాలు) మించకూడదు. కెమెరాలు, గొడుగులు లేదా బ్రీఫ్‌కేస్ వంటి వ్యక్తిగత వస్తువులకు 185 సెం.మీ (72 అంగుళాలు) వరకు పరిమితి విధించారు. అలా ఉంటేనే లగేజీని సీట్ల కింద లేదా ఓవర్ హెడ్ ర్యాక్‌ల్లో సరిగ్గా స్టోర్ చేయవచ్చని రైల్వే తెలిపింది. రైలు దిగిన తర్వాత కూడా నిర్దిష్ట పరిమాణంలో లగేజీ ఉంటే నడక మార్గాల్లో ఇబ్బంది ఉండదని స్పష్టం చేసింది.

నిషేధిత వస్తువులు

రైలు బోగీల్లో తీసుకెళ్లలేని నిషేధిత వస్తువులపై కూడా ప్రయాణికులు అవగాహన కలిగి ఉండాలి. పేలుడు, మండే స్వభావం ఉన్న పదార్థాలు, తుపాకులు, లీకైన ద్రవాలు, ప్రమాదకరమైన లేదా అభ్యంతరకరమైన వస్తువులను తీసుకెళ్లడం నిషేధించారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానా లేదా రైలు నుంచి వెంటనే తొలగించవచ్చు. లగేజీ ప్యాకింగ్ చేయడానికి ముందు ప్రయాణికులందరూ అధికారిక వెబ్‌సైట్‌ను తనిఖీ చేయాలని లేదా స్టేషన్ అధికారులను సంప్రదించాలని భారతీయ రైల్వే సూచించింది.

ఆ టికెట్‌తో ట్రైన్ జర్నీ కుదరదు!

భారతదేశంలో సుదూర ప్రాంతాలకు వెళ్లాలనుకునే వారిలో చాలామంది రైలు ప్రయాణాన్నే ఎంచుకుంటారు. తమ ప్రయాణాలకు అనుగుణంగా దాదాపు అందరూ ముందుగానే టికెట్స్ రిజర్వేషన్ చేసుకుంటారు. కొన్నిసార్లు అవి కన్ఫర్మ్ అవ్వొచ్చు, కొన్ని సార్లు వెయిటింగ్ లిస్టులో ఉండొచ్చు. ప్రయాణికుల సౌకర్యార్థం.. ఇండియన్ రైల్వే వెయిటింగ్ లిస్ట్ టికెట్‌ల విషయంలో కొన్ని నియమాలను ప్రవేశపెట్టింది. వీటిని అతిక్రమిస్తే.. జరిమానా కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఇండియన్ రైల్వే కొత్త నియమాల ప్రకారం.. రిజర్వేషన్ చేసుకుని టికెట్ కన్ఫర్మ్ కానీ ప్రయాణికులు, రిజర్వ్డ్ కంపార్ట్‌మెంట్లలో ఎక్కకూడదు. ఈ రూల్ ఆన్‌లైన్లో బుక్ చేసుకున్న టికెట్లకు మాత్రమే కాకుండా.. కౌంటర్లో కొనుగోలు చేసిన టికెట్‌లకు వర్తిస్తుంది. ఈ నియమం మార్చి 1 నుంచి అమలులోకి వచ్చింది. వెయిటింగ్ లిస్ట్ టిక్కెట్స్ లేదా కన్ఫర్మ్ కానీ టికెట్ కలిగిన ప్రయాణికుడు స్లీపర్ కోచ్ ఎక్కితే రూ. 250 జరిమానా, ఏసీ కోచ్ ఎక్కితే రూ. 400 జరిమానా (బోర్డింగ్ స్టేషన్ నుంచి తరువాత స్టేషన్‌కు) చెల్లించాల్సి ఉంటుంది. రిజర్వ్డ్ కంపార్ట్‌మెంట్లలో రద్దీని తగ్గించడానికి ఇండియన్ రైల్వే కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. రైల్వే స్టేషన్ కౌంటర్ నుంచి కొనుగోలు చేసిన వెయిటింగ్ లిస్ట్ టికెట్‌తో జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణించవచ్చు. ఇండియన్ రైల్వే ఇప్పుడు టికెట్ బుకింగ్స్ కోసం 'ఏఐ'ను ఉపయోగిస్తోంది. దీని సాయంతోనే ప్రయాణికులకు టికెట్స్ కూడా కేటాయిస్తోంది.

జాతీయం అంతర్జాతీయం

రూ.44 కోట్ల విలువైన గోల్డ్ కార్డు

ప్రదర్శించిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఐదు మిలియన్ డాలర్ల(సుమారు రూ.44 కోట్లు) విలువైన కొత్త గోల్డ్ కార్డును ప్రదర్శించారు. ఇది మరో రెండు వారాల్లో అందుబాటులోకి వస్తుందని చెప్పారు. దాని మొదటి కొనుగోలుదారు ఎవరని విలేకరుల సమావేశంలో రిపోర్టర్ అడిగిన సమాధానానికి బదులిస్తూ ట్రంప్ తానేనన్నారు. ఐదు మిలియన్ డాలర్లు వెచ్చిస్తే గోల్డెన్ కార్డు మీది కూడా అవ్వొచ్చని చెప్పారు. సంపన్న విదేశీయులకు గోల్డ్ కార్డులను అందించడానికి ట్రంప్ ఈ కొత్త ప్రణాళికను ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రవేశపెట్టారు. ఇది వారికి యూఎస్ రెసిడెన్సీ, పౌరసత్వానికి అవకాశం కల్పిస్తుంది. దాంతోపాటు అమెరికా ఖజానాకు ట్రిలియన్ల ఆదాయాన్ని సృష్టించగలదని, ఇది దేశ రుణాన్ని తగ్గించడానికి దోహదం చేస్తుందని గతంలో తెలిపారు. కొత్త గోల్డెన్ కార్డు కొంత వరకు గ్రీన్ కార్డు మాదిరి వెసులుబాటు అందిస్తున్నా ప్రధానంగా సంపన్నులపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తుంది. అమెరికాలో పెట్టుబడిదారుల కోసం 35 ఏళ్ల క్రితం ప్రవేశపెట్టిన వీసా(ఈబీ-5 వీసా) పాలసీని ట్రంప్ మార్చాలని యోచించారు. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారులకు 'గోల్డ్ కార్డ్' వీసాను మంజూరు చేశారు. ఈ వీసాను ఐదు మిలియన్ డాలర్లను వెచ్చించి పొందాల్సి ఉంటుంది. ఈ వీసాను పొందే వ్యక్తులు అమెరికాలో ధనవంతులై ప్రభుత్వానికి పన్నులు చెల్లించే అవకాశం ఉందని వ్యాఖ్యలు చేశారు. ఇది గ్రీన్ కార్డు తరహా సౌలభ్యాలను ఇస్తుందని, ఇది అమెరికన్ పౌరసత్వానికి ఒక మార్గం కాబోతుందన్నారు. ఈ కార్డును కొనుగోలు చేయడం ద్వారా సంపన్నులు తన దేశంలోకి వస్తారని ఆయన అన్నారు.

బిమ్‌స్టెక్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటుచేయాలి

ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటుచేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఆరవ బిమ్‌స్టెక్ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో స్థానిక కరెన్సీలో వ్యాపారాన్ని ప్రోత్సహించే మార్గాలను అన్వేషించాలని సూచించారు. విపత్తు సంసిద్ధత, పునరావాసంపై ఒకరికొకరు సహకరించుకునేందుకు భారత్‌లో బిమ్‌స్టెక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు గురించి ప్రస్తావించారు. ఇటీవల మయన్మార్, థాయ్‌లాండ్‌లో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. థాయ్‌లాండ్‌లో ఈ విపత్తు తీవ్రత స్వల్పంగానే ఉన్నప్పటికీ.. మయన్మార్ తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో మోదీ నుంచి ఈ ప్రతిపాదన వచ్చింది. ఈ సదస్సులో బ్యాంకాక్ విజన్ 2030కి ఆమోదం లభించింది. బంగాళాఖాతం ప్రాంతంలో ఉమ్మడి శ్రేయస్సు, భద్రతకు పరస్పరం కట్టుబడి ఉంటామని సభ్యదేశాలు అందులో పేర్కొన్నాయి.
ఈ సదస్సులో భాగంగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా బ్యాంకాక్‌లో వీరి సమావేశం జరిగింది. గత ఆగస్టులో బంగ్లాదేశ్ ప్రభుత్వంలో యూనస్ కీలక బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భారత ప్రధానితో జరిగిన తొలి సమావేశం ఇదే. ఇక మోదీ థాయ్‌లాండ్ నుంచి శ్రీలంకకు వెళ్లనున్నారు. అక్కడ మూడు రోజుల పాటు పర్యటించనున్నారు.

దోస రైతులపై సుంకాల పిడుగు

భారత ఎగుమతులపై ఇటీవల అమెరికా విధించిన 26 శాతం సుంకాలు రైతుల పాలిట శాపంగా మారనున్నాయి. ఊరగాయ దోసకాయలు(జెర్కిన్స్) భారత్ నుంచి అమెరికాకు పెద్దమొత్తంలో ఎగుమతి అవుతున్నాయి. భారత్ దిగుమతులపై యూఎస్ విధించిన టారిఫ్‌లతో ఈ పంట రైతులకు నష్టం వాటిల్లనుందని నిపుణులు చెబుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ 256.58 మిలియన్ డాలర్ల(రూ.2,124 కోట్లు) విలువైన 2.44 లక్షల టన్నుల జెర్కిన్స్‌ను అమెరికాకు ఎగుమతి చేసింది. 2019-2020 ఏడాదిలో ఇది 1.89 లక్షల టన్నులతో రూ.173 మిలియన్ డాలర్లు(రూ.1,400 కోట్లు)గా ఉండేది. ఇప్పటికే అమెరికాలో 9 శాతం సుంకాన్ని ఎదుర్కొంటున్న భారత పారిశ్రామిక రంగానికి ఈ సుంకాల పెంపు పెద్ద దెబ్బే. పెరిగిన టారిఫ్‌ల వల్ల మెక్సికో, కెనడా, టర్కీ వంటి దేశాలతో పోలిస్తే భారత జెర్కిన్స్‌కు పోటీ తక్కువగా ఉంటుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. జెర్కిన్స్‌కు సంబంధించి యునైటెడ్ స్టేట్స్-మెక్సికో-కెనడా ఒప్పందం (యూఎస్ఎంసీఏ) కింద మెక్సికో, కెనడా సుంకం మినహాయింపుల నుంచి ప్రయోజనం పొందుతాయని ఇండియన్ జెర్కిన్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్ పూవయ్య తెలిపారు. టర్కీపై భారత్ కంటే సుమారు 10 శాతం తక్కువ సుంకాన్ని విధించినట్లు చెప్పారు. భారతదేశంలో జెర్కిన్ ఉత్పత్తి దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో అధికంగా ఉంది. వీటిపై అమెరి కా లెవీ ప్రభావం తీవ్రంగా ఉంటుందని భావిస్తున్నారు. కాంట్రాక్ట్ ఫార్మింగ్ విధానాలపై ఆధారపడిన వేలాది మంది చిన్న, సన్నకారు రైతులు దీనివల్ల ప్రభావితం చెందే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నా రు. భారతదేశంలో ఉత్పత్తి అయ్యే జెర్కిన్స్‌లో 99% పైగా ఎగుమతి అవుతు న్నవే కావడం గమనార్హం. అమెరికా మార్కెట్‌లో ఇండియా ఉత్పత్తు లు పో టీతత్వాన్ని కోల్పోవడంపై పూవయ్య ఆందోళన వ్యక్తం చేశారు. సుంకాలను మునుపటి స్థాయికి పునరుద్ధరించడానికి ద్వైపాక్షిక చర్చలు జరపాలన్నారు. ఇరు దేశాలకు అనువైన విధానాలు అమలయ్యేలా పరిష్కారాలు ఆలోచించాలన్నారు.

ప్రతీకార సుంకాలపై ఎగుమతిదారులు, భాగస్వాములతో సంప్రదింపులు

కేంద్ర వాణిజ్య, ఆర్థిక శాఖ నిర్ణయం

అమెరికా ప్రతీకార సుంకాలతో భారత్‌పై ప్రదే ప్రభావాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్టు కేంద్ర వాణిజ్య శాఖతోపాటు, ఆర్థిక శాఖ ప్రకటించాయి. దేశీ పరిశ్రమ, ఎగుమతిదారులు సహా భాగస్వాములు అందరితో సంప్రదింపులు నిర్వహిస్తున్నట్టు, వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నట్టు వాణిజ్య శాఖ తెలిపింది. అమెరికా కొత్త వాణిజ్య విధానం ఫలితంగా ఏర్పడే కొత్త అవకాశాలపైనా అధ్యయనం చేస్తున్నట్టు ప్రకటించింది. పరస్పర ప్రయోజనకరమైన, బీటీఏ త్వరగా అంగీకారానికి వచ్చేందుకు భారత్-అమెరి కా వాణిజ్య బృందాలు చర్చిస్తున్నట్టు తెలిపింది. అమెరికాతో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని భారత్ గౌరవిస్తుందని.. రెండు దేశాల ప్రయోజనాల విషయంలో అమెరికాతో కలసి పనిచేసేందుకు కట్టుబడి ఉన్నట్టు వాణిజ్య శాఖ పేర్కొంది. ఢిల్లీలో ఒక కార్యక్రమానికి హాజరైన సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడుతూ.. 'ట్రంప్‌నకు అమెరికాయే ప్రథమం. మోదీకి భారతే ప్రథమం. అమెరికా మోపిన ప్రతీకార సుంకాల ప్రభావాన్ని అంచనా వేస్తున్నాం' అని చెప్పారు. భారత్ నుంచి వచ్చే ఫార్మా, సెమీకండక్టర్, ఇంధన ఉత్పత్తుల దిగుమతులను టారిఫ్‌ల నుంచి అమెరికా మినహాయించగా, మిగిలిన దిగుమతులపై 10 శాతం బేసిక్ డ్యూటీకి అదనంగా 26 శాతం సుంకాలు మోపింది.

పల్లా.. నీకు కడియం శ్రీహరిపై మాట్లాడే నైతిక హక్కులేదు

జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 4(జనంసాక్షి) :

పల్లా రాజేశ్వర్‌రెడ్డికి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాట్లాడే నైతిక హక్కు లేదని జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధి పట్ల మాజీ ఉపముఖ్యమంత్రి ,ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఏ పార్టీలో ఉన్న నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడే వ్యక్తి కడియం అని, తెలంగాణ వ్యతిరేక శక్తిగా ఎదిగిన పల్లా ఈ రోజు తెలంగాణ పట్ల నక్క జిత్తుల మాటలు చెప్పడం సబబు కాదని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యా,వైద్యం,వ్యవసాయం తదితర రంగాల్లో అభివృద్ధి కి కృషి చేసిన నేత కడియం అని, మోసపూరిత భావజాలంతో కెసిఆర్ తో కలిసి పల్లా సొంత లాభాలు గడించాడని ఎద్దేవా చేశారు. కెసిఆర్ తొత్తుగా మారి మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా బినామీ అయిన ఆయన తమ్ముడు పల్లా కృష్ణారెడ్డి పేరుతో న్యుట్రియేషన్ కిట్ లను 300 కోట్లలో 150 కోట్ల సంపాదించలేదా? అని ప్రశ్నించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కోసం ముఖ్యమంత్రి గారిని ఒప్పించి మెప్పించి 800 కోట్లతో అభివృద్ధి పనులకు జీఓ లు తెచ్చి పనులకు శంకుస్థాపనలు చేస్తే ఒక్క పైసా కూడా తేలేదు అనడంలో ని ఉద్దేశం కనపడుతుందని, స్టేషన్ ఘనపూర్ సెంటర్ లో బహిరంగ చర్చకు సిద్ధమా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు జగదీష్ చంద్రకర్, మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, లింగాల ఘన్పూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివ పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

ఆర్ఓఎఫ్ఆర్ భూ సమస్యలను 10 రోజుల్లో పరిష్కరించాలి

ఎస్సీ, ఎస్టీ ప్లాన్ నిధులు పక్కదారి పట్టడానికి వీలు లేదు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (జనంసాక్షి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.శుక్రవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గితే, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ,కుర్రము నీలాదేవి,రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్,సభ్యులు ఉదయము మేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్నారు.ఐడిఓసి వద్ద కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. పోలీసు వారి చే గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు.రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో 4 వేల 313 ఎకరాలకు సంబంధించి 6029 మంది రైతులు పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోగా 1614 మంది రైతులకు 2860 ఎకరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.పెండింగ్ ఆర్ఓఎఫ్ఆర్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అర్హులైన ఎస్టీ రైతులందరికీ పట్టాలు అందాలని 10 రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే సంబంధిత అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తామన్నారు.జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించి చేపట్టిన పనులకు రూ 1 కోటి 8 లక్షల నిధులను మంజూరు కోసం సింగరేణికి రాసామని అధికారులు తెలుపగా, సంబంధిత వివరాలు అందిస్తే సింగరేణి సిఎండి తో మాట్లాడి ఆ నిధులు వెంటనే మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎస్సీ ఎస్టీ చైర్మన్ హామీ ఇచ్చారు.ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టడానికి వీలు లేదని ఆయన స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్, రోడ్డు భవనాలు, ముఖ్య ప్రణాళిక అధికారి పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో నిధులు పక్క దారి పట్ట వద్దని,

ఎక్కడైనా నిధులు దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.సబ్సిడీ కింద ప్రభుత్వం మంజూరు చేసే మొత్తం సద్వినియోగం జరిగి యూనిట్లకు గ్రౌండ్ అయ్యే విధంగా ప్రత్యేక చోరువ చూపాలన్నారు. సీఎంఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు బాగా పనిచేస్తున్నారని మంచి పేరు ఉందని, ఆ పేరు కాపాడుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని,ఎటువంటి మరణాలు లేకుండా మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న వైద్య బృందాని అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లలో విద్యార్థిని విద్యార్థుల రక్షణకై, కుక్కలు, కోతుల సమస్య పరిష్కారం కోసం సోలార్ ప్యానల్ ఫెన్సింగ్ ఏర్పాటు ప్రతిపాదనలు 7 రోజుల్లో సిద్ధం చేయాలని, అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి విడుదల అయ్యేలా కృషి చేస్తామన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీపై 233 ఫిర్యాదులు రాగా 233 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశామని, 136 చార్జి షిట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలన్నారు.ఎస్సీ,ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో ఎఫ్ఐఆర్ నమోదైన కేసులో 116 మందికి, చార్జి షిట్ దశలో 57 మందికి మొత్తం కోటి 28 లక్షల 87 వేల 500 రూపాయల పరిహారం చెల్లించడం జరిగిందని, మిగిలిన 194 బాధితులకు చెల్లించాల్సిన కోటి 45 లక్షల 30 వేల రూపాయలు త్వరగా మంజూరు చేసేలా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పోలీస్ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకు తహసిల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎస్సీ ఎస్టీలకు 100 శాతం పని దినాలు కల్పించాలని,

వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో చల్లని త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ఎస్సీ,ఎస్టీ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ప్రభుత్వం రూపొందించిన డైట్ మెన్యూను తూచ తప్పకుండా పాటించాలన్నారు. స్టడీ సర్కిల్లో విద్యార్థులకు అవసరమైన వస్తువులు కల్పించాలన్నారు.

స్వయం ఉపాధి కల్పన పథకం కింద రాజీవ్ వికాసం ద్వారా ఎస్సీ ఎస్టీ యువతకు అర్హత మేరకు రుణాలు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ శాఖలలో ఎస్సీ,ఎస్టీ అధికారులకు రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు సజావుగా పారదర్శకంగా వచ్చేలా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నియామకాలలో సైతం 15 శాతం ఎస్సీలకు రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ కోసం అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల సూచనలు, ఆదేశాలను అధికారులు తూచా తప్పకుండా పాటించాలన్నారు. సభ్యులు వివిధ అంశాలపై కోరిన సమాచారాన్ని, ప్రతిపాదనలను నిర్దిష్ట సమయంలో అందించాలన్నారు.ఎస్సీ,స్టడీ సర్కిల్ కోసం భూమి కేటాయింపు చేయడం జరిగిందని, అక్కడ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కొరారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ప్రజల నుండి వారి సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారీ రాధా భాయి, డిఎస్పీ. చంద్ర శేఖర్ రెడ్డి,జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు,వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణపై ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఓబీఎంఎంఎస్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు ఉచితంగా ఇవ్వాలని, దరఖాస్తు ఫారాలు పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని సూచించారు. ఎవరైనా దరఖాస్తులకు డబ్బులు తీసుకుంటే పోలీసు కేసు నమోదుతో పాటు శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తు దారులు దళారులను నమ్మొద్దని ఏదేని సలహాలు, సూచనలు కొరకు ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాలను సంప్రదించాలని ఆయన తెలిపారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు, ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించడానికి ఈ నెల 14వ తేదీ వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ పథకం సమాచారం వివరాలు లబ్ధిదారులకు తెలిసేలా అన్ని ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్క్ ల ద్వారా దరఖాస్తు చేయుటపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దరఖాస్తు చేసేందుకు వచ్చే ప్రజల పట్ల సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని ఏదైనా ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి 4,479 దరఖాస్తులు వచ్చాయని, ప్రజలకు తెలిసేలా గ్రామ, గ్రామాన విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. దరఖాస్తుకు జతపరచాల్సిన ధృవీకరణ పత్రాల సమాచారంపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ పథకానికి ఎలాంటి ఆధార పత్రాలు అవసరమో వివరంగా తెలియ చేయాలని సూచించారు. పథకానికి అవసరమైన పత్రాలు జాప్యం చేయకుండా ఆయా శాఖల అధికారులు తక్షణమే జారీ చేయాలని, జాప్యం చేయొద్దని సూచించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ నరేష్, ఎస్సి, బిసి మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు సునీత, శైలజ, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

యువత సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

మంథని, (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్రంలోని యువ పౌరులకు ఉద్యోగ అవకాశాలను దూరం చేసిన గత ప్రభుత్వానికి భిన్నంగా, మన రాష్ట్రానికి ఉపాధి, వృద్ధిని తీసుకురావడానికి మేము అవిశ్రాంతంగా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. పరకాలలో రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మన యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అందించే లక్ష్యంలో భాగంగా హన్మకొండ జిల్లా పరకాలలో జాబ్ మేళాను ప్రారంభించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తును సృష్టించడానికి అంకితం చేయబడిందని ప్రతి యువ పౌరుడికి వారు అర్హులైన అవకాశాలు లభించే వరకు విశ్రమించమని స్పష్టం చేశారు.

వైద్య సేవలపై రోగులకు నమ్మకం కల్పించాలి

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 04(జనంసాక్షి)

: పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి జిల్లా లో రోగులకు అందిస్తున్న వైద్యంపై పి హెచ్ సి ల వారిగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ డాక్టర్ ప్రేమ్ సింగ్ గైనకాలజిస్టులు ఆర్థోపెడిక్స్ జనరల్ మెడిసిన్ ఛాతి వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు చర్మ వైద్య నిపుణులు మరియు డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పూర్ణ సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

కళను ప్రోత్సహించే ఇండియా ఆర్ట్ ఫెస్టివల్

హైదరాబాద్ రెండవ ఎడిషన్ విజయవంతంగా ప్రారంభం

హైదరాబాద్, 04 ఏప్రిల్ (జనంసాక్షి)

పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, రేధి బౌలి, అట్టాపూర్ వద్ద ఉన్న కింగ్స్ క్రౌన్ కన్వెన్షన్‌లో ఘనంగా ప్రారంభమైన ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ హైదరాబాద్ రెండవ ఎడిషన్, కళాభిమానులు, కలెక్టర్లు, కళాకారులను పెద్ద సంఖ్యలో ఆకర్షిస్తూ విజయవంతంగా ప్రారంభమైంది. ఈ ఫెస్టివల్ హైదరాబాద్ సాంస్కృతిక క్యాలెండర్ లో ముఖ్యమైన స్థానం సంపాదించుకుంటుంది.ఈ ప్రారంభోత్సవానికి పర్యాటక శాఖ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి, ప్రముఖ కళాకారులు లక్ష్మణ్ ఆలే, జగదీష్ చింతల, దేవేందర్ రెడ్డి (జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ క్లబ్ మాజీ అధ్యక్షుడు), ప్రసిద్ధ రచయిత మరియు క్యూబేటర్ ప్రయాగ్ శుక్లా, ప్రముఖ కళా సేకరణకర్త అంజు పొదార్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ ఏడాది ఫెస్టివల్‌లో దేశవ్యాప్తంగా ఉన్న 25 ప్రముఖ ఆర్ట్ గ్యాలరీలు, 250 మంది కళాకారులు కలిపి 3000 కి పైగా కళాఖండాలను ప్రదర్శించారు. ఆధునిక నుంచి సాంప్రదాయ కళ వరకు విస్తరించి ఉన్న ఈ ప్రదర్శనలు భారతీయ కళా వైవిధ్యాన్ని ప్రతిబింబించాయి.ఈ సందర్భంలో చైర్మన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, "ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్‌లో కళను ప్రోత్సహించే ముఖ్య వేదికగా నిలుస్తోంది. ఇది ముఖ్యంగా యువ, అభివృద్ధి ఉన్న కళాకారులకు మంచి అవకాశాలను కల్పిస్తోంది" అన్నారు. జూబ్లీ హిల్స్ ఇంటర్నేషనల్ క్లబ్ మాజీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. 15 సంవత్సరాలుగా ముంబై, ఢిల్లీ, బెంగళూరులో విజయవంతంగా

జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక ఫెస్టివల్‌ను మన నగరానికి తీసుకురాగలిగిన రాజేంద్ర పాటిల్ గారికి అభినందనలు అన్నారు. ప్రముఖ కళాసేకరణదారురాలు అంజు పొదార్ మాట్లాడుతూ.. మొదటి సారి కళను కొనుగోలు చేసే వారి నుండి నిపుణుల వరకు అందరికీ అనుకూలంగా ఉండే కళ ప్రదర్శనలతో పాటు ఎన్నో ఎంపికలతో నిండి ఉంది. ఇది కొత్త ప్రతిభను కనుగొనడానికి అత్యంత ఉత్తమ వేదిక అని పేర్కొన్నారు. ఏప్రిల్ 4 నుండి 6 వరకు జరుగుతున్న ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ %-% హైదరాబాద్ రెండవ ఎడిషన్, నగరాన్ని భారతదేశ కళా ప్రదర్శనలో మరింత ప్రాముఖ్యతను సంతరించుకునేలా చేస్తుంది.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (జనం సాక్షి)

యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పౌర సరఫరాలు, సహకార శాఖాధికారులు, వ్యవసాయం, మార్కెటింగ్, గ్రామీణాభి వృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు జిల్లా వ్యాప్తంగా 446 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని, ఇప్పటి వరకు 33 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించడం జరిగిందని, ఇప్పటి వరకు 686 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. మిగతా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, అవసరమైన టార్పాలిన్, తూకం మిషన్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, క్యాలీ పర్స్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యంను ఆయా మిల్లులకు తరలించాలని తెలిపారు. అకాల వర్షాల వలన రైతులకు ఇబ్బందులు తేలెత్తకుండా టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో 15 జొన్నలు కోనుగోళ్లకు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ప్రభుత్వ అనుమతులు రాగానే జొన్న పంట కొనుగోళు ప్రారంభించాలని తెలిపారు. మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్, తేమ కొలిచే యంత్రాలు, క్యాలీ పర్స్, తూకం యంత్రాలను సరఫరా చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, పౌరసరఫరాల సమస్త సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్, పాల్గొన్నారు.

అధికారులు అంకితభావంతో పని చేయాలి

విద్య, వైద్యం అంతర్గత రోడ్ల అభివృద్ధి వేగంగా చేపట్టాలి

జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్

మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 04(జనం సాక్షి):

జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారులు అంకితభావంతో పనిచేసి గిరిజన, పేద బడుగు, బలహీన వర్గాల వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు. ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తి సహకారం అందించాలని, గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలో అంతర్గత అభివృద్ధి పనులు, పెండింగ్ లను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మపేట గ్రామంలో (30) మంది గిరిజనుల భూసమస్య వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దంతాలపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యను అధికారులు పరిచింలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

నెల్లికుదురు మండలంలో వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కట్టలు తెగిపోయాయని వాటి మరమ్మత్తులు నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయని వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని వెంటనే పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఫారెస్ట్, భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు మారిన ప్రభుత్వ పరంగా శాఖల పరంగా జరిగే పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అందుకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి వరకు పూర్తి స్థాయిలో విధులు నిర్వహించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో

జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు, తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.

ఐపీఎల్ నుంచి వైదొలిగిన
కగిసో రబాడా

గుజరాత్ టైటాన్స్ జట్టుకు చెందిన బౌలర్ కగిసో రబాడా ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సౌతాఫ్రికా పేసర్ స్వదేశం వెళ్లిపోయాడు. ఈ మేరకు గుజరాత్ టైటాన్స్ ఓ ప్రకటన విడుదుల చేసింది. అయితే రబాడ స్వదేశం నుంచి ఎప్పుడు తిరిగి వస్తాడో, జట్టుతో ఎప్పుడు చేరుతాడో మాత్రం వెల్లడించలేదు. ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఆడాడు రబాడా. ఈ రెండు మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్‌పై 1/41, ముంబయి ఇండియన్స్‌పై 1/42 బౌలింగ్ గణాంకాల్ని నమోదు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో రబాడకు అవకాశం రాలేదు. అతని స్థానంలో జట్టులోకొచ్చిన అర్షద్ ఖాన్ కీలకమైన విరాట్ కోహ్లీ వికెట్ తీశాడు. రబాడ గైర్హాజరీలో జెరాల్డ్ కొయెట్జీ (దక్షిణాఫ్రికా) లేదా ఆల్ రౌండర్ కరీమ్ జన్నత్ (అఫ్గానిస్తాన్)ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అలాగే కివీస్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్ ఇంకా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అతడిని జట్టులోకి తీసుకునే అవకాశాలు లేకపోలేదు. దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడాను గుజరాత్ టైటాన్స్ ఈ ఐపీఎల్ మెగా వేలంలో రూ.10.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ కెరీర్?లో రబాడాకు మంచి రికార్డు ఉంది. ఆడిన 82 మ్యాచ్‌ల్లో 22.29 యావరేజ్‌తో 119 వికెట్లు పడగొట్టాడు.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో గుజరాత్ టైటాన్స్ నాలుగో స్థానంలో ఉంది. మూడు మ్యాచ్‌ల్లో రెండింట్లో గెలిచింది. మొదటిస్థానంలో పంజాబ్, రెండో ప్లేస్‌లో దిల్లీ, ఆ తర్వాతి స్థానాల్లో ఆర్సీబీ, గుజరాత్, కేకేఆర్, ముంబయి ఇండియన్స్, లఖ్?నవూ, చెన్నై, రాజస్థాన్, సన్ రైజర్స్ ఉన్నాయి. కాగా, గుజరాత్ టైటాన్స్ తన తదుపరి మ్యాచ్?లో ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఏప్రిల్ 9న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనుంది.

ఐపీఎల్‌కు ధోని ఎంతో విలువ తీసుకోచ్చాడు

- మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర
- భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చిన క్రిస్ గేల్

వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లో చాలా కాలం పాటు ఆధిపత్యం చెలాయించాడు. ఐపీఎల్‌లోని చాలా రికార్డులు ఇప్పటికీ క్రిస్ గేల్ పేరు మీద నమోద చేయబడ్డాయి. 2013లో పుణె వారియర్స్ క్రిస్ గేల్ 175 పరుగులు చేశాడు. ఇది ఐపీఎల్ చరిత్రలోనే ఓ బ్యాటర్ చేసి అత్యధిక స్కోరు. క్రిస్ గేల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. భారత క్రికెట్ గురించి క్రిస్ గేల్ కు చాలా వరకు తెలుసు. ఈ క్రమంలో క్రిస్ గేల్ కొంత మంది భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని క్రేజ్ గురించి కూడా క్రిస్ గేల్ మాట్లాడాడు. ఐపీఎల్‌కు ఎంఎస్ ధోని ఎంతో విలువ తీసుకోచ్చాడని గేల్ చెప్పాడు. మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర అని అన్నాడు. వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇస్తూ ఆసక్తికరమైన విషయాలు చెప్పాడు. భారత క్రికెటర్ల రేటింగ్ ఇవ్వాల్సి వస్తే..” రుతు రాజ్ గైక్వాడ్‌కు 7, యశస్వి జైస్వాల్‌కు 9, శుభ్‌మన్ గిల్‌కు 9 రేటింగ్ ఇస్తాను. సన్ రైజర్స్ హైదరాబాద్ కు అద్భుత ఆరంభాలు ఇచ్చిన అభిషేక్ శర్మకు 8 మార్కులు కేటాయిస్తా. కేఎల్ రాహుల్‌కు 8, సూర్యకుమార్ యాదవ్‌కు 9, హార్దిక్ పాండ్యాకు 7 మార్కులు ఇస్తాను. శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ లకు చెరో 8 మార్కులు ఇస్తాను.”అని క్రిస్ గేల్ వెల్లడించాడు. ఇదిలా ఉండగా.. లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేయడంపై విమర్శలు ఎదుర్కొంటున్న ఎంఎస్ ధోనికి క్రిస్ గేల్ మద్దతు ఇచ్చాడు. ఐపీఎల్‌కు ధోని చాలా ముఖ్యమని క్రిస్ గేల్ అభిప్రాయపడ్డాడు.

జైస్వాల్.. విభేదాలు
నిజమేనా?

యంగ్ టాలెంటెడ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్ ముంబైని విడిచిపెట్టి తదుపరి డొమెస్టిక్ సీజన్ కోసం గోవాలో చేరడం సంచలనంగా మారింది. అతను గోవాకు ఎందుకు మారడని అభిమానులలో ఇప్పటికీ ఒక ప్రధాన చర్చనీయాంశంగా ఉంది. 25-26 సీజన్ నుండి ఎలైట్ గ్రూప్‌లో పోటీ పడే హక్కులను సంపాదించిన గోవా తరపున ఆడేందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి ఎన్‌ఓసీ కోసం జైస్వాల్ అభ్యర్థించాడు. గోవా తనకు కెప్టెన్సీ ఆఫర్ చేసినందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని జైస్వాల్ అన్నాడు. “గోవా నాకు కొత్త అవకాశాన్ని ఇచ్చింది, అయితే జైస్వాల్ ముంబై జట్టును వీడేందుకు మరో కారణం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలె రహానెతో జరిగిన గొడవే అందుకు కారణం అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. జమ్మూ కశ్మీర్‌తో రంజీ ట్రోఫీ మ్యాచ్ సందర్భంగా జైస్వాల్ కెప్టెన్ రహానే కిట్‌ను తన్నాడని సమాచారం. ముంబై కోచ్ ఓంకార్ సాల్వి, కెప్టెన్ రహానే.. జైస్వాల్ నిబద్ధతను ప్రశ్నించడంతో, యువ ఓపెనర్ కోపంగా ఉన్నాడని తెలుస్తోంది. దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్, వెస్ట్ జోన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో, ప్రత్యర్థి బ్యాట్స్‌మన్‌పై పదేపదే స్లెడ్జింగ్ చేసినందుకు జైస్వాల్‌ను కెప్టెన్ రహానే బయటికి పంపించాడు. జైస్వాల్ సౌత్ జోన్ బ్యాట్స్‌మన్ రవితేజను స్లెడ్జింగ్ చేస్తుండగా, అంపైర్ పదే పదే హెచ్చరించినప్పటికీ, జైస్వాల్ ఆగలేదు.అతను లైన్ దాటుతు న్నానని భావించిన రహానే.. జైస్వాల్‌ను గ్రౌండ్ వదిలి బయటికి వెళ్లాలని ఆదేశించాడు. ఈ విషయంలో రహానెపై జైస్వాల్ కోపం పెంచుకున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయంలో ఇద్దరి మధ్య గొడవ కూడా జరిగినట్లు సమాచారం. అలాగే రంజీల్లో ముంబై సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధించినప్పటికీ, విదర్భతో జరిగిన మ్యాచ్ ముం దు రోజు జైస్వాల్ జట్టును విడిచిపెట్టి ఇంటికి తిరిగి వెళ్లినట్లు సమాచారం. ముంబై ఓడిపోయిన తర్వాత, చీఫ్ సెలెక్టర్ సంజయ్ పాటిల్ ఈ విషయమై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ముంబై కెప్టెన్‌తో పాటు ముంబై క్రికెట్ అసోసియేషన్‌తో విభేదాల కారణం గానే జైస్వాల్ ముంబైని వీడి గోవాకు వెళ్తున్నట్లు తెలుస్తోంది.

గంజాయితో పట్టుబడిన నికోలస్ కిర్టన్

భారత్‌లో ఐపీఎల్ 2025 జోరుగా సాగుతున్న తరుణంలో బార్బడోస్‌లో ఓ స్టార్ క్రికెటర్ అరెస్ట్ అయినట్లు వార్తలు వచ్చాయి. ఇది అభిమానులను ఆశ్చర్యపరిచింది. కెనడా జట్టు స్టార్ క్రికెటర్, కెప్టెన్ అయిన నికోలస్ కిర్టన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బార్బడోస్ లోని గ్రాంట్లీ ఆడమ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నికోలస్‌ను అరెస్ట్ చేశారని.. అతని వద్ద 9 కిలోల గంజాయి దొరికిందని జమైకా గ్లీనర్ నివేదించింది. మీడియా నివేదిక ప్రకారం నికోలస్ కిర్టన్ 20 పౌండ్ల(సుమారు 9 కిలోలు) గంజాయిని మోసుకెళ్తున్నాడని తెలిసింది. సమాచారం ప్రకారం కెనడాలో 57 గ్రాముల వరకు గంజాయిని కలిగి ఉండడం నేరంగా పరిగణించబడదు. కానీ దానిని బహిరంగంగా తీసుకెళ్లడం అనుమతించబడదు. నికోలస్ కిర్టన్ అనుమతించ బడిన పరిమితి కంటే 160 రెట్లు ఎక్కువ గంజాయిని తీసుకెళ్తున్నట్లు తేలింది. దాని కారణంగా అతడిని అరెస్ట్ చేశారు. నికోలస్ కిర్టన్ అరెస్ట్ తర్వాత మళ్లీ కెనడియన్ జట్టులో భాగం కాగలడా అనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. కానీ అతను వెస్టిండీస్ తరపున అంతర్జాతీయ క్రికెట్ ఆడలేకపోయాడు. నికోలస్ కిర్టన్ తల్లి కెనడాకు చెందినది. కాబట్టి అతను కెనడియన్ అంతర్జాతీయ క్రికెట్ జట్టుకు ఆడటానికి అర్హత పొందాడు. నికోలస్ కిర్టన్ తన అంతర్జాతీయ కెరీర్‌లో ఇప్పటి వరకు 21 వన్డేలు ఆడి 514 పరుగులు చేశాడు. 28 టీ20 మ్యాచ్‌ల్లో 627 పరుగులు చేశాడు. వీటిలో అన్ని ఫార్మాట్లలో ఏడు అర్ధ సెంచరీలు ఉన్నాయి.

విజయాల కంటే..
వైఫల్యాలే ఎక్కువ

ఈ ఐపీఎల్ సీజన్ను రెండు వరుస ఓటములతో ప్రారంభించిన ముంబయి ఇండియన్స్. మూడో మ్యాచ్లో ఖాతా తెరిచింది. నేడు లఖ్ నవూతో నాలుగో పోరుకు సిద్ధమైంది. అయితే.. వరుసగా విఫలమవుతున్న ఆ జట్టు స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఆటతీరు పైనే ఆందోళన వ్యక్తమవుతోంది. రోహిత్ బ్యాటింగ్పై విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. జట్టు బ్యాటింగ్ కొచ్ పొలార్డ్ స్పందించాడు. హిట్మ్యాను మద్దతుగా నిలిచాడు. “అండర్ 19 క్రికెట్ నుంచి రోహిత్తో ఆడుతున్నాను. ఎన్నో గొప్ప రికార్డులు సృష్టించి.. చరిత్రలో తన పేరును లిఖించుకున్నాడు. అతడు మంచి క్రికెటర్. కొన్ని సార్లు తక్కువ స్కోర్లు నమోదవుతుంటాయి. అయితే.. అతడు ఒత్తిడికి గురికాడు. రెండు మ్యాచ్లో విఫలమైనంత మాత్రాన అతడిని జడ్జ్ చేయకూడదు. క్రికెట్లో విజయాలకంటే, వైఫల్యాలనే ఎక్కువ చూస్తాం. అయితే.. అతడి నుంచి పెద్ద స్కోర్ వచ్చినప్పుడు.. ప్రశంసిస్తూనే ఉంటాం. ఆ తర్వాత మరిచిపోయి ఇతర అంశాల్లోకి వెళ్తాం” అని పేర్కొన్నాడు. ఇక ముంబయి ఇండియన్స్ ఇప్పటికీ తమ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నిస్తోందని.. అయితే, ఎదురయ్యే సవాళ్లకు అనుగుణంగా ఆటతీరు ఉండటం కీలకమని పొలార్డ్ పేర్కొన్నాడు. ఈ సీజన్లో తొలి మూడు మ్యాచ్లో రోహిత్ (0, 8, 13) పరుగులు చేసి విఫలమయ్యాడు. ఇక ముంబయి.. నేడు లఖ్ నవూతో పోరుకు సిద్ధమైంది. లఖ్నవూ గత మ్యాచ్లో ఓడిపోగా.. ముంబయి తొలి విజయంతో ఆత్మవిశ్వాసంతో ఉంది. అటు వైపు లఖ్నవూ సారథి పంత్ ఫామ్ కూడా ఆందోళనకరంగా కనిపిస్తోంది. మరి నేటి మ్యాచ్లో ఎవరిది పై చేయి అవుతుందో చూడాలి.

రేర్ టాలెంట్ బౌలర్ కమిందు మెండిస్

ఐపీఎల్లో గురువారం మ్యాచ్ లో అద్భుతం చోటు చేసుకుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ అరంగేట్ర ఆటగాడు, కమిందు మెండిస్ జాదూ చేశాడు. శ్రీలంకకు చెందిన ఈ ఆల్ రౌండర్ కు విశేష ప్రతిభ ఉంది. రెండుచేతులతోనూ స్పిన్ వేయగల నైపుణ్యం అతని సొంతం. తాజాగా కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో తన మాయజాలాన్ని ప్రదర్శించాడు. అలాగే ఒక్క ఓవర్ వేసి అంగ్ క్రిష్ రఘువంశీ వికెట్ ను కూడా సాధించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్లో ఎప్పటి నుంచో ఇలా రెండు చేతులతో వేస్తున్న కమిందు.. ఐపీఎల్లో మాత్రం తొలిసారి తన ఘనతను ప్రదర్శించాడు. ఇక ఇన్నింగ్స్ 13వ ఓవర్ వేసిన కమిందు.. లెఫ్ట్ హేండ్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ కు కుడి చేతితోనూ, రఘువంశీకి ఎడమ చేతితోనూ బౌలింగ్ చేసి సానుకూల ఫలితాన్ని పొందాడు. ఇలా రెండు చేతులతోనూ బౌలింగ్ చేయడాన్ని అంబిడక్ట్రస్ బౌలింగ్ అని అంటారు. అయితే ఈమ్యాచ్ లో సన్ కెప్టెన్ పాట్ కమిన్స్ కేవలం ఒక్క ఓవర్ మాత్రమే కమిందుకు ఇవ్వడం విశేషం. ఇక కమిందు రెండు చేతులతోనూ బౌలింగ్ చేస్తున్న వీడియో తాజాగా వైరలైంది. ఇదేప్పుడు తాము చూడలేదని, కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు విపరీతంగా నెటిజన్లు చేస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో తన బ్యాటింగ్ ప్రతిభను కూడా కమిందు చాటుకున్నాడు. మూడు వికెట్లు పడటంతోనే ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే తను బ్యాటింగ్ కు వచ్చాడు. ఆ తర్వాత తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (19)తో 35 పరుగుల మంచి భాగస్వామ్యం ఏర్పాటు చేశాడు. ఇక కుదురుకున్నాక రెండు భారీ సిక్సర్లు కూడా బాదాడు. మొత్తానికి 20 బంతుల్లో 27 పరుగులు చేసిన కమిందు.. ఒక ఫోర్, రెండు సిక్సర్లును తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో తను ఔటయ్యాడు. ఆల్ రౌండర్ గా తనకు మంచి భవిష్యత్తు ఉందని అభిమానులు పేర్కొంటున్నారు. తనకు తరచూ తుదిజట్టులో చోటు కల్పించాలని సూచిస్తున్నారు. గత సీజన్ లో సంచనల బ్యాటింగ్ తో అల్లాడించిన సన్.. ఈ సీజన్ లో చతికిల పడుతోంది.

మాజీ కేంద్ర మంత్రికి ఉప్పల విషెస్

హైదరాబాద్ (జనంసాక్షి) మహేంద్ర హిల్స్ వెస్ట్ సికింద్రాబాద్ లో మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భగా సుఖ సంతోషాలతో జీవితం సాగాలని ప్రజా సేవలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మీరు ఇలాగే ప్రజా జీవితంలో ప్రజాసేవా చేస్తూ ప్రజల ఆశీర్వాదాలను పొందుతూ మరెన్నో ఆనందభరిత సంవత్సరాలు గడపాలని కోరుకుంటున్నామన్నారు.

రహదారులపై అడ్డుగోడలను
తొలగించిన హైడ్రా

ఫైనాన్స్ కార్పొరేషన్ భూమికి మార్గం సుగమం

హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సూరారం గ్రామంలో రహదారులకు ఆటంకంగా నిర్మించిన ప్రహరీలను శుక్రవారం హైడ్రా తొలగించింది. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ తెలంగాణ డివిజన్ యిచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఈ మేరకు హైడ్రా చర్యలు తీసుకుంది. ఓ పారిశ్రామిక యూనిట్ పెట్టడానికి ఏపీఎస్ఎఫ్సీ వద్ద తనకున్న 1.26 ఎకరాల భూమిని చూపించి వర్ల రాజేశ్వర రావు అనే వ్యక్తి 2010 లోన్ తీసుకున్నారు. ఆ లోన్ చెల్లించకపోవడంతో భూమి స్వాధీనానికి వెళ్లిన ఫైనాన్స్ కార్పొరేషన్ కి ఆటంకాలు ఎదురయ్యాయి. గతంలో ఆ భూమికి చూపించిన మార్గాలను మోసేయడంతో ఆ సంస్థ హైడ్రాను ఆశ్రయించింది. దారులకు అడ్డగా నిర్మించిన ప్రహరీని హైడ్రా కూల్చివేయడంతో మార్గం లభించింది. దీంతో ఆ పరిసర నివాసితులు, పరిశ్రమల యూనిట్లవారికి దారి దొరికింది.

వరద నివారణకు సమగ్ర చర్యలు తీసుకోండి
జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి

హైదరాబాద్, (జనంసాక్షి) : నగరంలో కురిసిన వర్షాలకు హాకీంపేట్ వరద ప్రవాహం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా శాశ్వత పరిష్కారం చేసేందుకు పూర్తి ప్రణాళికను సిద్ధం చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, ఎస్ ఈ రత్నాకర్, ఇతర అధికారులతో కలిసి వరద ముంపుకు గురైన ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీ, లోటస్ ఫాండ్ నుండి వర్షపు వరద ప్రవాహం హకీంపేట్ నుండి బల్కం చెరువులోకి వెళుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు కమిష నర్‌కు వివరించారు. గతంలో వరద రాలేదని హెచ్ ఎండిఏ లే ఔట్ చేయడం మూలంగా వర్షం కురిసినప్పుడు వరద వస్తున్నట్లు స్థానికులు తెలిపారు. గతంలో లేఔట్ చేయక ముందు చెట్లు ఉండటం మూలంగా ఎక్కువ వరద రాలేదని, ఇటీవల కురిసిన వర్షాలకు హకీంపేట్‌కు లేఅవుట్ మట్టితో వరద వస్తుందని తెలిపారు. వరదలో వచ్చిన మట్టిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి డిపిఆర్ తయారు చేసి పంపాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయం తి, ఎస్ఈ రత్నాకర్, కార్వాన్,జూబ్లిహిల్స్ ఈఈలు వెంకటశేషాచలం, విజయ్‌కుమార్ ఉన్నారు.

తూనిక యంత్రం...
తూతూ మంత్రం

నిద్రపోతున్న తూనికలు, కొలతల శాఖ!

- స్టాంపింగ్ తోనే సరి.. తనిఖీలు లేవు మరి
- అధికారులు ఉండరు.. తలుపులు తెరువరు
- భూపాలపల్లిలో యథేచ్ఛగా అక్రమ వ్యాపారాలు
- తూకాల్లో మోసాలు.. సర్టిపై చేయని యంత్రాలు
- మోసపోతున్న వినియోగదారులు
- ‘మామూలు’గా తీసుకుంటున్న అధికారులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తూనికలు, కొలతల శాఖ నిద్రపోతుంది.. ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు స్టాంపింగ్ ల తోనే సరి పెట్టుకుని, తనిఖీలు నిర్వహించడం లేదు.. జిల్లాకేంద్రంలో ఆ శాఖ కార్యాలయం ఉన్నా, లేనట్టే అవుతుంది.. ఇక్కడి ఆఫీసులో అధికారులు ఉండరు.. తలుపులు తెరువరు.. ఇదే అధికారుల అసమర్థతకు అద్దం పడుతుంది.. అధికారుల అలసత్వంతో కాసుల దాహంతో వ్యాపారులు దగా చేస్తున్నారు.. వ్యాపారుల మోసాలు, అధికారుల నిద్రమత్తు వెరసి వినియోగదారుల జేబులకు చిల్లులు పడుతున్నాయి.. జిల్లా వ్యాప్తంగా నిత్యావసరాల వస్తువుల తూకాల్లో పట్టు తప్పుతున్నా.. వ్యాపారుల మోసాలను నియంత్రించేందుకు చట్టాలున్నా.. ప్రజల్లో అవగాహన కొరవడడం అవరోధంగా మారింది..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

ఎవరికి వారే తమకెందుకు అనే ధోరణిలో ఉండటం వల్ల వ్యాపారులు విచ్చల విడిగా దోచుకుంటున్నారు.. తనిఖీలు చేయాల్సిన అధికారులు ‘మామూలు’గా తీసుకుంటుండడంతో వ్యాపారుల మోసాలకు అంతే లేకుండా పోయిందనే ఆరోపణలు వినవస్తున్నాయి.. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి వ్యాపారులు అడుగ డునా వినియోగదారులను ఏమార్చి దోచుకుంటున్నారు.. కొంతమంది కొలతలుగా రాళ్ళు వేసి నిలువునా ముంచుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

అడుగడుగునా మోసాలే..

ఉప్పు నుంచి పప్పు వరకు ఏది కొనుగోలు చేయాలన్నా తూనికలు కొలతలే ప్రామాణికం. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అడుగడునా వినియోగదారులను ఏమార్చి దోచుకోవడానికి అక్రమ వ్యాపారులు సిద్ధంగా ఉంటారు. ఈ మోసాలకు పాల్పడే అక్రమ వ్యాపారులను నియంత్రించాల్సిన అధికారులు ఎక్కడ కానరావడం లేదు. మార్కెట్లో వివిధ రకాలుగా వినియోగ దారులు మోసపోతున్నా పట్టించుకోవడం లేదు. కేవలం కొలతలకు ముద్రలు వేసి వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. జిల్లాలో పలు చోట్ల క్యాంపులు ఏర్పాటు చేసి వ్యాపారులందరినీ అక్కడికి పిలిపించి అధికారులు ముద్రలు వేసి చేతులు దులుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఇదే తంతుగా అధికారులు తూతూ మంత్రంగా ముద్రలు వేస్తూ వెళ్ళిపోతున్నారు. కానీ కొలతల్లో అక్రమాలకు పాల్పడే వ్యాపారులపై తనిఖీలు చేసి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప పట్టించుకున్న పాపాన పోవడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. కొంతమంది ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

స్టాంపింగ్‌తోనే సరి...

తూనికల, కొలతల అధికారులు స్టాంపింగ్ రెన్యువల్ తదితర విధులు నిర్వహిస్తూ రెవెన్యూ వసూలు చేయడానికి పరిమితమవుతున్నారు. తనిఖీలు నిర్వహించి అవకతవకలకు నియంత్రించి కేసులు నమోదు చేయడం లేదు. స్టాంపింగ్ ప్రక్రియకే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూ తనిఖీలు పట్టించుకోవడం లేదు. ఎలక్ట్రానిక్ లేయింగ్ పరికరాలను సైతం సర్టి ఫై చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది వినియోగదారులు అక్రమాలపై ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా, పట్టించుకోవడం లేదని, ఇంచార్జి పేరుతో విధులు సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి.

బంగారం తూకంలో మోసాలు...

బంగారం తూకంలో వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. వినియోగదారుల అమాయకత్వాన్ని వ్యాపారులు ఆసరా చేసుకొని తూకంలో అవకతవకలకు పాటుపడుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. వన్ ఎంజీ యంత్రంపై తూకం వేసేలా వినియోగదారులు చూసుకోవాలి. తూకం వద్ద ఉండి తూనికలు కొలతల శాఖ ఆమోదించిన బులియన్ టెస్ట్ మేట్స్‌ను కాంటాపై పెట్టి తూకం చూపుతుందో లేదో చెక్ చేసుకొని బంగారం కొనుగోలు చేయాలి. ఏ చిన్న తేడావచ్చినా ధర వేలల్లో నష్టపోవాల్సి ఉంటుంది.

పెట్రోల్ బంకుల వద్ద...

హడావిడిగా పెట్రోల్ పోయించుకునే వారు వాహనాల్లో నింపే ముందు మీటర్ సున్నా చూపుతుందో లేదో గమనించాలి. ఒకరికి పెట్రోల్ కొట్టిన తర్వాత పంపు నాజిల్ను పెట్టకుండా మరొకరికి పెట్రోల్ కొట్టడం, వేగంగా కొట్టడం ద్వారా మోసాలకు పాల్పడే అవకాశం ఉందని తెలుస్తుంది. మీటర్లో నమోదు చేసి పంపు గన్ హ్యాండిల్ను నొక్కి కొట్టడం మొదలు పెట్టాక దానిలోని పెట్రోలు అయిపోయే వరకు హ్యాండిల్ను వదలకుండా చూడాలి. కొన్ని పెట్రోల్ బంకుల యజమానులు మీటర్లలో కొలతలను సెట్ చేసి పెట్రోల్ తక్కువ వచ్చే విధంగా మోసాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేందుకు అధికారులు నిద్ర మత్తు వదిలి తరుచూ తనిఖీలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తనిఖీలు కనుమరుగు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పన్నెండు మండలాల్లో వివిధ రకాల దుకాణాలు సుమారు పది వేలకు పైగానే ఉంటాయి. జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న తూనికలు కొలతల శాఖ అధికారులు వివిధ రకాల దుకాణాల్లో తనిఖీలు చేసి అక్రమాల ను అరికట్టాల్సి ఉంది. మోసాలకు పాల్పడుతున్న వారి పై కేసులు పెట్టి జరిమానా విధించి వినియోగదారులకు భరోసా కల్పించాలి. అందుకు ఈ ప్రాంతంలో భిన్నంగా ఉంది. తనిఖీలు చేసిన దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదు.

గృహ నిర్మాణ సామాగ్రి కొనుగోలులో...

స్టీల్ కొనుగోలు చేసే సమయంలో కొంతమంది వ్యాపారులు టన్నుకు 20 నుంచి 30 కిలోలు తగ్గేలా కాంటాలు మార్పులు చేసుకుంటున్నట్లు తెలిసింది. ఎక్కువ సరుకు కొనుగోలు చేసినప్పుడు మరో యంత్రంపై తూకం వేయించుకొని చెక్ చేసుకోవాలి. దుకాణాల్లో ఉండే తూకం బాట్లను తూకం వేసుకోవాలి. కొన్ని వే బ్రిడ్జి కాంటాల్లో సైతం తూకంలో మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది.

కాంటాల వ్యాపారులు రైస్ మిల్లులతో కుమ్మక్కై ధాన్యం తీసుకొస్తున్న ట్రాక్టర్లలో తూకంలో హెచ్చుతగ్గులు చేస్తూ రైస్ మిల్లు వ్యాపారులకు సహకరిస్తు న్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో కొందరు రైతులు ఒక వే బ్రిడ్జిలో వేసిన తూకానికి మరో వే బ్రిడ్జిలో వేసిన తూకానికి తేడా వచ్చిన సంఘటనలు కోకోల్లలుగా ఉన్నాయి.

నిత్యావసరాల సంగతి అంతే...

నిత్యావసరాలు, ఇతర ఆహార పదార్థాలు, పండ్ల తూకాల్లో మోసాల సంగతి చెప్పనక్కర్లేదు. కిలో దగ్గర 200 గ్రాముల వరకూ తగ్గించి అమ్ముతున్నారు. కొన్ని వస్తువులను ప్రామాణిక ముద్రతో విక్రయించాల్సి ఉన్నా ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు. ప్రధానంగా వారపు సంతలు, మార్కెట్లు, రైతు బజారుల్లో సైతం రాళ్లనే తూనికలకు వినియోగిస్తున్నారు. ఇక సాధారణ తూనిక రాళ్లపై ఎటువంటి ముద్రలు ఉండవు. గ్రామీణ ప్రాంతాల్లోనైతే వ్యాపారుల

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
05 ఏప్రిల్ 2025

నకిలీ విత్తనాల కట్టడికి ఫోకస్ పెంచండి

- ప్రభుత్వానికి రైతు కమిషన్ సూచన
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి లేఖ
- విత్తనం, వ్యవసాయ మార్కెట్ చట్టాల్లో వెంటనే సవరణలు చేయాలని ప్రతిపాదన
- ములుగు ఘటన రిపీట్ కాకుండా చూడాలన్న కమిషన్

హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : నకిలీ విత్తనాల కట్టడికి ఫోకస్ పెంచాలని ప్రభుత్వానికి రైతు కమిషన్ సూచించింది. ఇటీవల ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తనాల తో తీవ్రంగా నష్టపోయిన గిరిజన రైతుల సంఘటన నేపథ్యంలో తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ నివేదిక ఇచ్చింది. రాష్ట్ర సచివాలయంలో సీఎస్‌ను కలిసిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు భవానీ రెడ్డి, భూమి సునీల్, వ్యవసాయ శాస్త్రవేత్త రామాంజనేయులు ప్రతిపాదన లేఖను అందించారు. ఏటూరు నాగారం ఏజెన్సీ ప్రాంతంలో మొక్కజొన్న విత్తన సాగుచేస్తున్న రైతులు తీవ్ర కష్టనష్టాలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఈ సంఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే రైతు కమిషన్ నిజనిర్ధారణ కమిటీ వేసి క్షేత్ర స్థాయిలో పర్యటించి, జరిగిన నష్టాన్ని అంచనా వేసి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే నష్టపోయిన రైతులకు తగు నష్టపరిహారం చెల్లించే చర్యలను జిల్లా యాంత్రాంగం చేపట్టింది. ములుగులో జరిగిన సంఘటన విత్తన, మార్కెట్ చట్టాల లోపాలను ఎత్తిచూపుతున్నాయని కమిషన్ తన లేఖ ద్వారా స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. గత ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ల చట్టాలకు చేసిన కొన్ని సవరణలు.. రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యవసాయ మార్కెట్ల చట్టం మరియు విత్తన చట్టం లో తేవాల్సిన మార్పులపై వ్యవసాయ కమిషన్ పలు సూచనలు చేస్తూ.. చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారికి నివేదిక అందించింది.

లేఖలో పేర్కొన్న అంశాలివీ..

వ్యవసాయ మార్కెట్ల చట్టంలోని కాంట్రక్టు వ్యవసాయానికి సంబంధించిన సెక్షన్ 11ఏ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మార్పు చేసి, కంపెనీలకు ఎలాంటి బాధ్యత లేకుండా ఆర్గనైజర్ల వ్యవస్థను తీసుకొచ్చింది. ఇప్పుడు ఈ సెక్షన్ ను సవరించి 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నిబంధనను కొనసాగించాలని సూచించింది. కేంద్రం చేసిన విత్తన చట్టంలో నకిలీ విత్తనాల తయారీ, అమ్మకాలు చేసే కంపెనీ లపై చర్యలు తీసుకోడానికి కఠిన తరమైన నిబంధనలు లేవు. మహారాష్ట్ర చేసినట్లుగా విత్తన చట్టం సవరించి నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న వ్యవసాయ శాఖ పేరును వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ గా మార్చాలని కమిషన్ సూచన చేసింది.

ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం

- జిల్లా కేంద్రాల్లో నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి
- పెట్టుబడులు, పరిశ్రమల రాకతో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

పరకాల, ఏప్రిల్ 4 (జనం సాక్షి): రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశలవారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాల కల్పనకు మెగా జాబ్ మేళా నిర్వహించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి,గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకుముందు వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే లు,కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.పదో తరగతి,ఇంటర్మీడియట్ ,ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని,మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావనతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినట్లయితే తద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కానున్న. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ని పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. గ్రూప్ 1 పరీక్షలను తమ ప్రభుత్వం త్వరలోనే గ్రూప్ 1 అధికారులు బాధ్యతలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మెగా జాబ్ మేళా కు పెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల ను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తు లోను ఉద్యోగ, ఉపాధి అవకాశాల ను కల్పిస్తామన్నారు.శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేవిధంగా కృషి చేస్తామన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ భూపాలపల్లి లోను ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళా ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా లో పాల్గొన్న వివిధ కంపెనీలు అర్హతలను బట్టి ఇంటర్వ్యూలలో ఆఫర్ లెటర్లను అభ్యర్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఐనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 244 దరఖాస్తులు

- దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య

హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 244 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 53, విద్యుత్ శాఖకు సంబంధించి 30, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 47, హోం శాఖకు 21, ప్రవాసి ప్రజావాణికి 1, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 199 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 47 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నా రెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దరఖాస్థులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబందిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను వెంటనే పరిష్కరించారు.

శాంతిభద్రత పరిరక్షణలో విఫలం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్,ఏప్రిల్4(జనంసాక్షి) : శాంతి భద్రతలు కాపాడటంలో రేవంత్ సర్కార్ ఘోర వైఫల్యం చెందిందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత వారం రోజుల్లోనే నలుగురు మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. మేడ్చల్ ఎంఎంటీఎస్ మహిళా బోగిలో ఉన్నప్పటికీ మహిళపై అత్యాచారం జరిగింది. సంగారెడ్డి కందిలో భర్తను కట్టేసి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గుడి దగ్గర మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. మార్చి 31న జర్మనీ మహిళపై పహాడీ షరీఫ్‌లో అత్యాచారం జరిగింది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నా ఇన్ని అత్యాచారాలు జరగడం ఏందీ? ఘోరమైన ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి వాటిపై కనీసం సమీక్షలు ఎందుకు పెట్టలేదు? రాష్ట్రంలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతుంటే, క్రైమ్ రేట్ పెరుగుతుంటే పోలీసులు మాత్రం తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం) చుట్టూ తిరుగుతున్నరు. బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా సైనికులపై అక్రమ కేసులు పెట్టే పనిలో బిజీగా ఉన్నారు. నిన్న ఒక్కరోజే బీఆర్ఎస్ సోషల్ మీడియాపైన తెలంగాణ పోలీసులు 16 కేసులు నమోదు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

సీతమ్మకు సిరిసిల్ల బంగారు చీర

సిరిసిల్ల, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : శ్రీరామ నవమి సందర్భంగా సిరిసిల్లకు చెందిన నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ ప్రత్యేకంగా పట్టు వస్త్రాలను సిద్ధం చేశారు. వీటిని భద్రాద్రి రామయ్యకు సమర్పించనున్నారు. శ్రీరామనవమి కోసం ఏటా ఇలా చీరను నేస్తున్నట్లు వెల్లడించారు. పది రోజుల పాటు శ్రమించి నేసిన ఈ పట్టు చీర కొంగుపై భద్రాద్రి ఆలయ మూల విరాట్‌ను నేశారు. శంఖు, చక్ర నామాలు, హనుమంతుడు, గరుత్మంతుడును చీర బోర్డర్‌పై చూడొచ్చు. 'శ్రీరామ రామ రామేతి'.. శ్లోకం చీరపై 51 సార్లు కనిపిస్తుంది. వన్ గ్రామ్ గోల్డ్ జరీ పట్టు-తో రూపొందించిన ఈ ఏడు గజాల చీర బరువు దాదాపు 800 గ్రాములు. ఏటా సీతారాముల కల్యాణానికి పట్టు-వస్త్రాలు నేసే అవకాశం సిరిసిల్ల నేతన్నలకు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నాని హరిప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.

సన్నబియ్యం పథకానికి అనూహ్య స్పందన:ఉత్తమ్

హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పేదలను ఆదుకునేలా దీనిని ప్రవేశ పెట్టామని అన్నారు. ఏరాష్ట్రం కూడా ఇలాంటి నినర్ణయం తీసుకోలేదన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు లబ్ధి పొందనున్నట్లు-తెలిపారు. కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సన్నబియ్యం పంపిణీపై సమీక్షించారు. లబ్ధిదారుల ఇళ్లల్లో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలన్నారు. శ్రీరామనవమి రోజున భద్రాచలంలో ఓ లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భోజనం చేయనున్నట్లు-తెలిపారు. పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండొద్దని, తేడా జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులంతా రేషన్ దుకాణాలను సందర్శించాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి

- బిసి మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మణి మంజరి సాగర్

హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేసిన తీర్మానం మేరకు కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసి బిల్లును ఆమోదించాలని బిసి మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మణి మంజరి సాగర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో శుక్రవారం విలేకరులతో బర్ల మణి మంజరి సాగర్ మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిసి బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమనీ, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేశారు. దేశంలో బిసిల జనాభా 60 శాతం ఉంటుందని, అయితే అధికారికంగా ఆ లెక్కలను తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టినట్లుగా దేశవ్యాప్తంగా కుల గణన చేసి జనాభా ప్రాతిపదికన బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. దేశంలో వీలైనంత త్వరగా జనాభా గణనను చేపట్టాలని, జనాభా గణన ఏళ్ల తరబడిగా జరగకపోవడంతో దేశంలోని దాదాపు 14 కోట్ల మంది ప్రజలు జాతీయ ఆహార భద్రత చట్టం ప్రయోజనాలను కోల్పోతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగే జనాభా గణనలో బిసి కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. బిసిల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి రూ. 50 వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో బిసి బిల్లును ప్రవేశపెట్టి చట్ట సభల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని బిసి మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మణి మంజరి సాగర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మక్తాల శైలజా గౌడ్, శృతి గౌడ్, మహిళ సంక్షేమ సంఘం నాయకురాళ్ళు తారకేశ్వరీ, దీపాదేవి గౌడ్, శ్రీదేవి, గంగం జలజ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

- ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నగర పోలీసులు
- సమన్వయ సమావేశంలో సిపి వెల్లడి



హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా పోలీసులు ప్రత్యేక చర్యలతో పాటు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నగరంలో నిర్వహించే శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందలు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు- చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను పరిశీలించారు. ఈసమన్వయ సమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్‌టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఫార్మాసిస్ట్ ఆత్మహత్య బాధాకరం

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

అమరావతి, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యకు కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని.. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్‌గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారన్నారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో పాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారని తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోంశాఖ మంత్రి అనిత, డీజీపీకి తెలియజేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం దీపక్ వేధింపులతో అధిక మోతాదులో మత్తుమందు తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ నాగాంజలి చికిత్స పొందుతూ మృతిచెందింది. 12 రోజుల పాటు వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడిన ఆమె.. చివరకు ఓడిపోయింది. దీంతో నాగాంజలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం ఆమె స్వగ్రామం ఏలూరు జిల్లా జీలుగుమిల్లీ మండలం రౌతుగూడెం స్వగృహానికి నాగాంజలి పార్థివదేహం చేరుకుంది. అంబులెన్స్ లో మృతదేహాన్ని స్వగృహానికి చేర్చారు అధికారులు. అంజలి నివాస వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జీలుగుమిల్లీ పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు.

ఆనాటి స్నేహం

ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) : ఈ చిత్రంలోని ఫొటో చూస్తుంటే ఆనాటి మధుర స్నేహం గుర్తు కొస్తుంది కదూ. ఈరోజుల్లో ఇలాంటి స్నేహం ఎంత వెతికినా దొరకదేమో! పట్టణాల్లో పొద్దున లేచిన్నుంచి రాత్రి వరకు తిండీ నిద్రాహారాలు మాని సెల్ ఫోనే లోకంగా గేములు ఆడుతూ కనిపించే ఇప్పటి ఫ్రెండ్స్ అయితే ఎటువంటి చీకూ చింతా లేకుండా ప్రకృతి పచ్చని పల్లెలో దోస్తులతో కలిసి సహజమైన ఆటలు ఆడుతూ కనిపించే ఆ తీపి జ్ఞాపకం ఒక వైపు. ఆదిలాబాద్ జిల్లాలో ఓ ఆదివాసీ గిరిజన గూడెంలో చిన్న పిల్లలు సైకిల్ టైరు రొప్పుతూ ఆనందంగా పరుగులు పెడుతున్న అద్భుతమైనదృశ్యం శుక్రవారం జనంసాక్షి కెమెరాకు చిక్కింది.

– (లింగంపల్లి కృష్ణ ఆదిలాబాద్)

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370